అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 1-03-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 59 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

జీవనోపాధిపై కేంద్రం దాడి

బీజేపీ బడ్జెట్ ప్రజావ్యతిరేకం

- ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు : ఏచూరి



న్యూఢిల్లీ : దేశంలో మోడీ సర్కార్ ప్రజల జీవనోపాధిపై నిరంతరం దాడులు చేస్తున్నదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కమిటీ ...5లో

ఉల్లిరైతుకు కన్నీరు..

నాసిక్‌లో రైతుకు దక్కేది కిలో ఉల్లికి రూ.1 మాత్రమే...

- 512 కిలోలు అమ్ముకుంటే..రూ.2 చెక్ అందుకున్న రైతు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు కనిష్టస్థాయికి పడిపోయాయి. మార్కెట్‌లో పంటను అమ్ముకోలేక.. దిక్కుతోచని స్థితిలో ఉల్లి రైతు చిక్కుకున్నాడు. ఎంతోకొంత రాకపోతుందా? అని మార్కెట్‌కు తీసుకెళ్తే.. ఉల్లి ధర రైతుకు కన్నీరు తెప్పిస్తోంది. కిలో ఒక్క రూపాయి కాదు..రెండు రూపాయలకు అమ్ముకున్నా..రైతుకు దక్కేది సున్నా. మార్కెట్ ఛార్జీలు, కమిషన్ చూసుకున్నాక..ఉత్తచేతులతో రైతు ఇంటికి పోతున్నాడు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి కొనుగోలు మార్కెట్ మహారాష్ట్ర నాసిక్ జిల్లా..'లాసాల్‌గావ్'లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఇది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఉల్లి రైతులకు మంగళవారం మార్కెట్‌లో లభించిన ధర కేవలం 'ఒక్క రూపాయి'. ఈ లెక్కన అమ్ముకుంటే, పంటను మార్కెట్‌కు తరలించిన వాహనం 'డీజిల్' ఖర్చు కూడా రాదని మహారాష్ట్రలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పంటను రోడ్డుపైనే పారబోసి నిరసన వ్యక్తంచేస్తున్నారు.

గతకొన్ని రోజులుగా మార్కెట్‌లో ఇవే ధరలు కొనసాగుతున్నాయనీ, దీనిపై అధికారులుగానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగానీ పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు. మనదేశంలో పండిన పంట ఉత్పత్తులను అమెరికా, ఆస్ట్రేలియాకు పంపుతున్న రోజులివి. పక్కనున్న పాకిస్థాన్‌లో ఉల్లిగడ్డకు తీవ్ర కొరత ఉంది. అక్కడి ప్రజలు కిలో రూ.250 చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. మరోవైపు మనదగ్గర చూస్తే ఉల్లి ధర 'రూపాయి'కి పడిపోయింది. నాసిక్ మార్కెట్‌లో రైతులు నిరసనకు దిగుతున్నారు. ఈ ఒక్క రూపాయి కూడా ఎందుకు? అంటూ రోడ్డుమీద ఉల్లిని పారబోసి..ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక రైతు 512 కిలోల ఉల్లి మార్కెట్‌కు తీసుకురాగా, కిలో 'ఒక్క రూపాయి' ధర దక్కింది. రూ.2 కోసం పోస్ట్ డేటెడ్ చెక్ రైతు చేతిలో పెట్టారు. ఇది కూడా రైతు బ్యాంక్ ఖాతాలో 15రోజుల తర్వాత జమవుతుంది.

దీనికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రైతుకు న్యాయం చేసేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని సోషల్ మీడియాలో అనేక మంది ప్రశ్నిస్తున్నారు. ఉల్లి ధర విషయంలో కేంద్రం వెంటనే కలుగజేసుకోవాలని, రైతుల్ని ఆదుకోవాలని మహారాష్ట్రలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, స్థానిక నాయకులు పలుమార్లు కోరారు. రైతుల నుంచి కొనుగోలు చేసినది..ఉల్లి దిగుబడి తక్కువగా ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేసుకునేలా ట్రేడర్స్‌కు అనుమతులు ఇవ్వాలని, తద్వారా పరిస్థితిని చక్కదిద్దవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



ఆకలి మంటల పోరాటం

కాళ్లు కడిగినట్టు ఫొటోలు దిగితే సరిపోదు

- పారిశుధ్య కార్మికుల పొట్టలు నింపే చర్యలు తీసుకోండి
- జీపీ కార్మికులపై ఎందుకింత వివక్ష
- అరకొర జీతాలతో ఎట్లా బతకాలో కేంద్ర, రాష్ట్ర పాలకులే చెప్పాలి : ఎం.సాయిబాబు
- జీపీ కార్మికులు జీతాలు పంచుకోవాలనటం దుర్మార్గం : చుక్కరాములు
- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి : పాలడుగు భాస్కర్
- వేలాది మంది పంచాయతీ కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ



రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్నది ఆకలి పోరాటం అని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. ఇది అంతం కాదు..ఆరంభం మాత్రమే అని కేంద్ర, రాష్ట్ర పాలకులకు హెచ్చరికలు పంపారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్కు వరకు ప్రదర్శన చేపట్టారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇందిరాపార్కు వద్ద వేలాది మందిగ్రామ పంచాయతీ కార్మికులతో బహిరంగసభ నిర్వహించారు. సభలో ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ అంటూ మోడీ పారకబట్టి ఊడ్చినట్టు, పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగినట్టు ఫొటోలకు ఫోజులిచ్చాడేగాని వారి జీవితాల బాగు కోసం ఒక్క నిర్ణయమైనా తీసుకున్నాడా? అని ప్రశ్నించారు. ప్రతి మనిషి రూ.100 పన్ను కడితే అందంతా కేంద్రానికి పోయి తిరిగి వెనక్కి రూ.3 మాత్రమే వస్తున్నదనీ, మిగతా డబ్బులన్నింటినీ కార్పొరేట్లకు మోడీ సర్కారు కట్టబెడుతున్నదని విమర్శించారు. సాటి మనుషులను గౌరవించలేనీ, మూడుపూటలా బువ్వ తినేలా జీతాలివ్వలేని పాలకులు ఎన్ని గుడులు కడితే ఏందీ? ఎన్ని పూజలు చేస్తే ఏందీ అని ...5లో



రాజీనామా

క్యాబినెట్‌ను వీడిన సిసోడియా, సత్యేందర్ జైన్

న్యూఢిల్లీ : ఢిల్లీ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. అరెస్టయిన ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లు మంగళవారం కేజ్రీవాల్ క్యాబినెట్‌కు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన మనీష్ సిసోడియా డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేశారు. మంత్రి సత్యేందర్ జైన్ సైతం రాజీనామా సమర్పించారు. ఇరువురి రాజీనామాలను ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆమోదించినట్టు సమాచారం. గతంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సత్యేందర్ జైన్ ఇప్పటికీ జైలులోనే ఉన్నారు.

హైకోర్టుకు వెళ్లండి.. : సిసోడియా పిటిషన్‌పై సుప్రీంకోర్టు

మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసిన విషయంలో జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. సీబీఐ అరెస్టు వ్యవహారాన్ని సవాల్ చేయాలనుకుంటే హైకోర్టుకు వెళ్లవచ్చునని సిసోడియాకు సూచించింది. సీబీఐ ఛార్జీషీటులో సిసోడియా పేరు లేకున్నా ఆయన్ను అరెస్టు చేయడం అక్రమమని ఆయన తరఫున న్యాయవాది ...5లో

బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకుందాం...



2024లో మళ్లీ గెలిస్తే సీఏఏ అమలు

- రాజ్యాంగంపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి
- హిందూత్వ రాష్ట్రమే వాటి లక్ష్యం
- మనువాదాన్ని ఐక్యంగా ప్రతిఘటించాలి
- ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజాన్ని కాపాడుదాం : సెమినార్‌లో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడీ సర్కార్ బుల్డోజర్‌ను ఆపే శక్తి ప్రజలకే ఉందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. 2024లో మళ్లీ బీజేపీ గెలిస్తే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమల్లోకి వస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగ హక్కులపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వంతోపాటు బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయని విమర్శించారు. దేశాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైనా ఉందని ఆమె చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, ఫెడరలిజాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని హుస్నేనిఆలంలో 'రాజ్యాంగ హక్కులు-సవాళ్లు'అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బృందాకరత్ మాట్లాడుతూ బ్రిటీష్ రాజ్యం పోయిందనీ, దేశానికి స్వాతంత్ర్యం ...6లో

ప్రగతి తిరోగమనం

క్యూ3లో వృద్ధి 4.4 శాతమే

- జీడీపీకి అధిక ధరల పోటు



న్యూఢిల్లీ : భారత దేశ ప్రగతి క్రమంగా కుంటు పడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 4.4 శాతానికి పడిపోయిందని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ మంగళవారం అధికారికంగా వెల్లడించింది. 2022 జూన్ నుంచి ఆగస్టుతో ముగిసిన రెండో త్రైమాసికంలో జీడీపీ 6.3 శాతంకాగా, ఇంతక్రితం ఏప్రిల్ నుంచి ...6లో

ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్-2

- పరీక్షకు వారం ముందు నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ : టీఎస్‌పీఎస్సీ

వివరాలు 5లో

నేడు కామారెడ్డిజిల్లాలో సీఎం పర్యటన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన ...5లో

ముస్తాబైన మిర్యాలగూడ

నేటి నుంచి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ

- నేడు మహాప్రదర్శన, బహిరంగ సభ, హాజరు కానున్న బృందాకరత్



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వేదికైంది. బుధవారం ప్రారంభం కానున్న ఈ మహాసభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉద్యమాల గడ్డగా పేరొందిన మిర్యాలగూడలో తొలిసారిగా గిరిజన సంఘం మహాసభ జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉండటం మిర్యాలగూడ కేంద్రంగా మహాసభ జరగడం అత్యంత ప్రాధాన్యత నెలకొంది. మార్చి 1, 2, 3 తేదీల్లో ఈ మహాసభ జరగనుంది. మొదటి రోజు బుధవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి ఎన్నెస్పీ క్యాంపు మైదానం వరకు మహా ప్రదర్శన నిర్వహించనున్నారు. సుమారు 2000 మంది గిరిజన సంస్కృతి సంప్రదాయ దుస్తులతో కవాతులో పాల్గొంటారు.

మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు బృందాకరత్, మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ చైర్మెన్ మీడియం బాబురావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు హాజరుకానున్నారు. సాయంత్రం స్థానిక ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో ప్రతినిధుల మహాసభ ప్రారంభమవుతుంది. రెండు, మూడు తేదీల్లో ప్రతినిధుల సభ కొనసాగుతుంది. ఇందులో సుమారు ...5లో

విశాఖ పోర్టులో అదానీకి నో ఎంట్రీ!

- పిపిపి టెండర్లలో అనర్హత వేటు



విశాఖ :కార్పొరేట్ అక్రమాల ఘనాపాటి అదానీ పట్ల విశాఖ పోర్టు అప్రమత్త మైంది. గతంలో ఒక బెర్తును అదానీ గ్రూపునకు వైజాగ్ పోర్టు ఇవ్వగా, వ్యాపారం చేయకుండా రూ.వందల కోట్ల భారాన్ని పోర్టుపై మోపడం, కేంద్రంలోని బిజెపి సాయంతో బయటపడే వ్యూహం పన్నగా పోర్టు అధికారులు ఆ కుట్రలు పారకుండా అడ్డుకోవడం తెలిసిందే. ఈ నేపథ్యం లో పిపిపి టెండర్లలో అదానీ ఎంట్రీని వైజాగ్ పోర్టు యాజమాన్యం నిషేధిం చింది. వైజాగ్ పోర్టుతో ఎలాంటి లావాదేవీలూ జరపడానికి వీల్లేదంటూ అదానీ గ్రూప్‌పై అనర్హత వేటు వేసింది. ప్రస్తుతం పిపిపి టెండర్లకు వైజాగ్ పోర్టు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నా అదానీ రాకుండా జాగ్రత్తపడడం కనిపిస్తోంది. దేశంలోని 13 మేజర్ పోర్టుల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (విపిటి)కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సరుకు రవాణాలో దేశంలో ఒకటి, రెండు స్థానాల్లోనే తరచూ ఉండడం ఈ పోర్టు ప్రత్యేకత. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా గడిచిన ఐదేళ్లలో ఈ పోర్టులోని బెర్తులు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి ఒక్కొక్కటీ వెళ్లిపోతున్నాయి. పోర్టు లోని 23 బెర్తులకుగానూ ఇప్ప టికే తొమ్మిది బెర్తులు పిపిపి కిందకు వెళ్లగా, మరో రెండు బెర్తులు ఇందుకు సిద్ధంగా ఉన్నాయి.

అదానీ కథేమిటి..

విపిటిలో ఇక్యు-1 బెర్తును వ్యాపారం కోసం 2011లో అదానీ చేసుకున్నారు. 2014 చివర్లో వ్యాపారం ప్రారంభించారు. డబ్బులు చెల్లించకుండా పోర్టుకు మస్కా కొట్టి బయటకుపోవాలని 2016లో చూశారు. కేంద్రంలోని బిజెపి సర్కారు వత్తాసుతో ఈ బెర్తును తీసుకుని డిబిఎఫ్ఒటి (డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) కింద అదానీ వైజాగ్ పోర్టులో ఇక్యు-1 టర్మినల్‌ను అభివృద్ధి చేయడానికి అంగీకరించారు. ప్రాజెక్టు ఖర్చు రూ.310 కోట్లు కాగా, అందులో రూ.230 కోట్లు ఐసిఐసిఐ బ్యాంకు నుంచి రుణంగా పొందారు. టర్మినల్ నిర్మాణం జరిగి ఏడాది మాత్రమే ఈ బెర్తుపై వ్యాపారం చేశారు. ఒప్పందం ప్రకారం ఆదాయంలో 40 శాతం విశాఖ పోర్టుకు బెర్తు ఆపరేటర్ చెల్లించాలి. 1.3 మిలియన్ టన్నుల కార్గో రవాణా ఏటా జరగాలి. ఇలా 30 సంవత్సరాలు నడిపాక వైజాగ్ పోర్టుకు ఆ టర్మినల్‌ను అప్పగించాలి. వరసగా మూడేళ్లపాటు వ్యాపారం చేయకపోయినా బెర్తును వదిలేయాలి. అదానీతోపాటు బెర్తులు తీసుకున్న వేదాంత, వైజాగ్ సీ పోర్టులు వ్యాపార కార్యకలాపాలు ఒప్పందం మేరకు నిర్వహించాయి. వ్యాపార నిర్వహించనందుకు అదానీకీ పోర్టు నోటీసు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తన సోదర సంస్థ అయిన అదానీ పోర్ట్స్ ఎస్ఇజెడ్ (ఎపిసెజ్) ద్వారా ఐసిఐసిఐ బ్యాంకుకు పాత రుణాన్ని అదానీ చెల్లింపజేసి ఆ బ్యాంకును నెమ్మదిగా తప్పించాడు. వైజాగ్ పోర్టు ఈ ఒప్పందంలో ప్రధాన భాగస్వామి కాగా, ఆ సమాచారాన్ని పోర్టుకు సైతం అదానీ ఇవ్వలేదు. గత అగ్రిమెంట్‌లో రూ.310 కోట్లు ఉన్న వ్యయాన్ని ఒక్కసారిగా రూ.500 కోట్లకు పెంచేసి పోర్టుతో తన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు 2019లో నోటీసులిచ్చారు. రూ.500 కోట్లలో 90 శాతం చెల్లించాలంటూ ఆర్బిట్రేషన్‌కు వెళ్లారు. పోర్టు ఈ వ్యవహారంపై చాకచక్యంతో వ్యవహరించింది. పాత ఒప్పందం ప్రకారం 90 శాతం అంటే రూ.280 కోట్లు చెల్లించాల్సి ఉండగా, పోర్టు అది సాధ్యం కాదని రూ.120 కోట్లు మాత్రమే చెల్లించి బెర్తును స్వాధీన పర్చుకుంటామని కేంద్రానికి అప్పట్లో లేఖ రాసింది. ఈ వ్యవహారంపై అధికార బిజెపి ప్రభుత్వం కొన్నాళ్ల పాటు కర్ర పెత్తనం చేసి అదానీకి అనుకూలంగా వ్యవహరించగా, పోర్టు అధికారులు మాత్రం పట్టువిడవకుండా పోరాడారు. ఇలా అదానీ బెర్తును 2021లో స్వాధీనం చేసుకోవడంతో అదానీ కథ కంచికి చేరింది.



తాజాగా ఇక్యు-1 అదానీ బెర్తుపై వ్యాపారం ఇలా...

అదానీ నుంచి స్వాధీనం చేసుకున్న ఇక్యు-1 బెర్తుపై నెలకు రూ.10 కోట్లుకు తగ్గకుండా తాజాగా వైజాగ్ పోర్టు వ్యాపారం చేయడం గమనార్హం. 2011 ఆగస్టులో పోర్టుతో ఈ బెర్తు కోసం అదానీ ఒప్పందం చేసుకున్నారు. 28 ఎకరాల్లో ఈ బెర్తును 2014 అక్టోబర్ 24 నాటికి పిపిపిలో అభివృద్ధి చేసి సిద్ధం చేశారు. 2015లో కార్గో హేండ్లింగ్ జరిగింది. 2016 ఫిబ్రవరి నుంచి కార్గో ఆగిపోయింది. అదానీని నుంచి స్వాధీనం చేసుకున్న ఈ బెర్తును పిపిపిపై మరో పది రోజుల్లో వేరే సంస్థకు ఇవ్వనుంది. పది రోజుల క్రితం డబ్ల్యుక్యు 7, 8 బెర్తులకు టెండర్లను పిలిచింది. త్వరలోనే అదానీ పాత బెర్తు సహా మరో రెండు బెర్తులను పిపిపికి ఇవ్వనుంది. మొత్తంగా ఈ టెండర్లలో అదానీకి ఎంట్రీ లేకుండా పోర్టు జాగ్రత్త వహిస్తోంది.

పీఆర్ ఇంజినీరింగ్ ఈఎన్సీగా సంజీవరావు కొనసాగింపు జీవో జారీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా ఎజీ సంజీవరావును కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం జీవో నెంబరు 79ని ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా జారీ చేశారు. సంజీవరావు 2021, ఫిబ్రవరి 28న రిటైరైన నేపథ్యంలో, ఆయన సర్వీసును 2021 మార్చి ఒకటి నుంచి మంగళవారం వరకు పొడిగించారు. ఇది రెండోసారి. ఇప్పుడు మరోసారి ఆయన సేవలను కొనసాగిస్తూ ఆదేశాలు ఇవ్వడం పట్ల పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఎన్సీ సంజీవరావు 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా తన బాధ్యతలను నిర్వహిస్తానని చెప్పారు. మరింత చురుగ్గా శాఖను ముందుకు తీసుకెళతానని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం పీఆర్ రోడ్ల నిర్మాణం, నిర్వహణ చేపడతామని వివరించారు.

8న విద్యాశాఖ కార్యాలయం ముట్టడి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలంటూ ఈనెల ఎనిమిదో తేదీన పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, కార్యవర్గ సభ్యులు నరేష్, హరీశ్, భాను, కోటేష్, ఇర్ఫాన్, చంద్రశేఖర్‌రెడ్డి, మౌనిక, కవిత, స్వప్న మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ ఖాళీలకు ఆర్థిక శాఖ వెంటనే అనుమతిచ్చి, టీఆర్టీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది జూన్ 12న టెట్ నిర్వహించి తొమ్మిది నెలలు గడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తెలిపారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులంటూ కాలయాపన చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. అది పూర్తయ్యేసరికి మరింత ఆలస్యమవుతుందని తెలిపారు. దీంతో ఉపాధ్యాయ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.

జి20 సమావేశానికి చైనా విదేశాంగ మంత్రి

బీజింగ్ : భారత్‌లో జరగనున్న జి 20 విదేశాంగ మంత్రుల సమావేశానికి తమ విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్ హాజరవుతారని చైనా మంగళవారం ప్రకటించింది. భారత అధ్యక్షతన జి20 విదేశాంగ మంత్రుల సమావేశం ఈ నెల 1, 2 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న సంగతి తెలిసిందే. చైనా నుంచి ఇంతటి ఉన్నత స్థాయి అధికారి భారత్‌కు రావడం ఒక ఏడాది తరువాత ఇదే మొదటిసారి అవుతుంది. ఇటీవలే భారత్‌కు చెందిన అధికారుల బృందం మూడేండ్ల తరువాత చైనా పర్యటనలో పాల్గొన్న సంగతి తెలిసిందే. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆహ్వానం మేరకు జీ 20 సమావేశంలో క్విన్ పాల్గొంటారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి దేశాలు ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తెలిపింది.

సమావేశానికి జపాన్ దూరం?

భారత్‌లో జరిగే జీ20 విదేశాంగ మంత్రులు సమా వేశంలో జపాన్ పాల్గొనడంపై అనుమానం నెలకొంది. ఈ సమావేశాలకు జపాన్ నుంచి ఎవరు ప్రాతినిథ్యం వహిం చాలో ఇంకా నిర్ణయించలేదని మంగళవారం టోక్యోలో మీడియా సమావేశంలో ఆ దేశ విదేశాంగ మంత్రి యోషి మాసా హయాషి వెల్లడించడమే ఇందుకు కారణం. ప్రస్తు తం జపాన్‌లో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి.

మహిళల స్నూకర్ ప్రపంచ విజేత భారత్



బ్యాంకాక్: మహిళల స్నూకర్ ప్రపంచకప్ టైటిల్‌ను భారత్-ఏ గెలుచుకుంది. సోమవారం రాత్రి జరిగిన ఫైనల్లో భారత్-ఏ మహిళలజట్టు 4-3 ఫ్రేముల తేడాతో 12సార్లు ఛాంపియన్ ఇంగ్లండ్-ఏపై సంచలన విజయం సాధించింది. భారత్-ఏ తరఫున అమీ కమానీ-అనుపమ రామచంద్రన్ జోడీ ప్రాతినిధ్యం వహించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 4-3 (56-26, 67(51)-27, 41-61, 27-52, 68(34)-11, 55-64, 78-39) ఫ్రేముల తేడాతో ఇంగ్లండ్-ఏకు చెందిన రిన్నే ఎవాన్స్-రెబెక్కా కెన్నాలను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. రెబెక్కా కెన్నా ప్రపంచ 4వ ర్యాంకర్. ఫైనల్లో విజయం తర్వాత కమానీ మాట్లాడుతూ.. 2011నుంచి తిరిగి స్నూకర్ ఆడడం ప్రారంభించానని, ఇది తన తొలి ప్రపంచకప్‌టైటిల్ అని, ఒక మ్యాజిక్‌లా అనిపిస్తోందని, కష్టానికి తగ్గ ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందని వెల్లడించింది. తొలి టోర్నమెంట్‌లోనే టైటిల్ విజేతగా నిలిచినందుకు సంతోషంగా ఉందని, వాతావరణం అలవాటు పడడానికి, టేబుల్‌పై సర్దుబాటు చేసుకొనేందుకు సమయం పట్టిందని అనుపమ తెలిపింది.

లైంగిక వేధింపుల వివరాలు లీక్..

- విచారణ కమిటీ సభ్యుడిదే పాత్ర : వినేష్ ఫోగట్

న్యూఢిల్లీ : డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడిపై లైంగిక వేధింపుల ఆరోపణలను పరిశీలిస్తున్న పర్యవేక్షణ కమిటీ సభ్యుడు మీడియాకు సున్నితమైన సమాచారాన్ని లీక్ చేస్తున్నారని రెజ్లర్ వినేష్ ఫోగట్ పేర్కొన్నారు. అయితే లైంగిక వేధిపుల ఫిర్యాదులోని విషయాలను మీడియాకు లీక్ చేస్తున్నాడని, సభ్యునిపై చర్యల తీసుకోవాలని ఫిబ్రవరి 26 ఫోగట్ ట్వీట్ చేశారు. ఈ చర్య దర్యాప్తు నిష్పాక్షికతను ప్రభావితం చేయడమే కాకుండా, సభ్యుని నిర్లక్ష్య వైఖరి కారణంగా మహిళల గౌరవం, భద్రతను దెబ్బతీస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను ట్యాగ్ చేస్తూ సుదీర్ఘ పోస్ట్ చేశారు. దర్యాప్తు కమిటీలో రాజీపడుతున్న వ్యక్తి 'స్పోర్ట్స్ పర్సన్' అని ఫోగట్ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈ క్రీడాకారుడు రెండు కమిటీలలోనూ సభ్యుడిగా ఉన్నాడనీ, ఇవన్నీ కమిటీ కార్యకలాపాలపై తీవ్ర అపనమ్మకాన్ని కలిగిస్తాయని అన్నారు. న్యాయమైన, న్యాయబద్ధమైన విచారణ కోసం తాను చేసిన యత్నాలను బలహీనం చేయడమే కాకుండా, నిరాశకు గురిచేస్తున్నాయని ఫోగట్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సభ్యుడిని కమిటీ నుంచి సత్వరమే తొలగించాలని కోరారు. ఈ సభ్యుడు మొదటి రోజు నుంచి మహిళల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడనీ, ఈ విషయంపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని ట్విటర్‌లో పేర్కొన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ రెజ్లర్‌లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ ఎదుట రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్‌లు జనవరి 18న ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనకు పలువురు రెజ్లర్లు మద్దతు ప్రకటించిన విషయం విదితమే.. దీంతో ఈ ఆరోపణలను విచారించేందుకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఓ కమిటీని నియమించిన సంగతి తెలిసిందే.

ఎన్‌పీఏ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా అమిత్ గార్గ్ నియామకం


నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలుగు రాష్ట్రాలకు చెందిన అమిత్‌గార్గ్ ను నియమించారు. ప్రస్తుతం ఎన్‌పీఏలోనే ఆయన అదనపు డైరెక్టర్‌గా ఉన్నారు. ఇప్పటి వరకు ఎన్‌పీఏ డైరెక్టర్‌గా ఉన్న తమిళనాడు కేడర్‌కు చెందిన ఎ స్.రాజన్ శనివారం పదవీ విరమణ చేశారు.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కంపెనీలపై ఐటీ మెరుపు దాడులు

కీలకమైన పత్రాలు, డాక్యుమెంట్లు స్వాధీనం

నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలపై ఇన్‌కమ్ టాక్సు అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. దిల్‌షుక్‌నగర్ లోని గుగి రియల్ ఎస్టేట్ కంపెనీతో పాటు మరో నాలుగు రియల్ ఎస్టేట్ కంపెనీలపై హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాం తాల్లోని సదరు కంపెనీలకు చెందిన కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులను నిర్వహించారు. దాదాపు 25 మందితో కూడిన ఐటీ అధికా రులు సోదాలను నిర్వహించారు. గత ఐదేండ్ల కాలంలో సదరు కంపె నీలు చెల్లించిన ఐటీ రిటర్న్‌ను పరిశీలించిన అధికారులు అందులో చాలా వరకు తారతమ్యాలు ఉన్నట్టు గుర్తించి వాటి ఆధారంగానే తాజా సోదాలేని నిర్వహించినట్టు తెలిసింది. ఈ సంధర్భంగా ఐదు రియల్ ఎస్టేట్ కంపెనీల నుంచి విలువైన డాక్యుమెంట్లు, ఇతర పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిసింది.



ముస్లింలపై బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

- కర్నాటక ఎన్నికల ముందు కవ్వింపు...

బెంగళూర్: కర్నాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తమ నోటికి పనిచెబుతున్నారు. రాజకీయ లబ్ధి కోసం భావోద్వేగాలను రెచ్చగొట్టే కుయుక్తులకు తెరలేపారు. తాజాగా ఓ బీజేపీ ఎమ్మెల్యే ముస్లింలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీజాపూర్ బిజెపి ఎమ్మెల్యే బసనగుడ పాటిల్ ముస్లీం లను టిప్పు సుల్తాన్‌తో పోల్చారు. ముస్లిం నేతలకు ప్రజలు ఓటు వేయరాదని కోరారు. మీ నియోజకవర్గంలో లక్ష మంది టిప్పు సుల్తాన్‌లు ఉండగా శివాజీ మహరాజ్ సంతతికి చెందిన మీరు బీజాపూర్ నుంచి ఎలా గెలుస్తారని ఎమ్మెల్యేలందరూ తనను అడుగుతున్నారని చెప్పారు. బీజాపూర్‌లో టిప్పు సుల్తాన్ అనుచరులెవరూ గెలవరనీ, శివాజీ సంతతికి చెందిన వారే విజయం సాధిస్తారని వ్యాఖ్యానించారు. మీరు పొరపాటున కూడా ముస్లింలకు ఓటు వేయవద్దని ఆయన కోరారు. ముస్లింలపై బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. రాష్ట్ర రాజకీయాల్లో ఈ తరహా చిత్రీకరణలు అసంబద్ధమని పేర్కొంది. కన్నడిగులుగా మనం ప్రగతిశీల రాజకీయాలను కోరుకోవాలని మీరు అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా ప్రజలను ఓట్లు అడగాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే కోరారు.

ఎయిర్‌పోర్టు మెట్రో సర్వే పూర్తి

- పెగ్ మార్కింగ్ పనులు షురూ
- రాత్రుల్లో స్పష్టంగా కనిపించేలా ..
- రెట్రో రిఫ్లెక్టివ్ షీట్‌తో అల్యూమినియం బోర్డులు
- హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మైండ్‌స్పేస్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో చేపడుతున్న 31 కిలోమీటర్ల మెట్రో నిర్మాణానికి సంబంధించి సర్వే పూర్తయింది. ఇందుకు సంబంధించిన పనులను హెచ్ఏఎంఎల్ అధికారులు ఒక్కొక్కటిగా వేగవంతం చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ నెలలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన అనంతరం జనరల్ కన్సల్టెన్సీల నియామకం, స్థల సేకరణతో వీలైనన్ని ప్రయివేటు ఆస్తుల సేకరణ తగ్గించుకునేలా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సీనియర్ ఇంజినీర్ల బృందంతో కలిసి ప్రత్యక్షంగా తనిఖీలు, రూట్ మ్యాప్‌పై కసరత్తు.. అలైన్‌మెంట్ ఖరారు కోసం కొద్దిరోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. తాజాగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ కారిడార్ కోసం సర్వే పూర్తి చేశారు. గ్రౌండ్ అలైన్‌మెంట్‌లో పెగ్ మార్కింగ్ కూడా మొదలైందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. రోడ్డుపై సంప్రదాయ ఇంజినీరింగ్ పెగ్ మార్కులే కాకుండా.. రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించడానికి రెట్రో రిఫ్లెక్టివ్ షీట్‌తో కూడిన అల్యూమినియం బోర్డులు పెట్టనున్నారు. ఇది మెట్రో చైనేజీని సూచిస్తుందని.. అంటే ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రారంభ స్థానం నుంచి నిర్దిష్ట దూరాన్ని సూచిస్తుందని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

వంద మీటర్లకు.. అర కిలోమీటర్‌కు బోర్డులు

ప్రతి 100 మీటర్లకు 0.1 కి.మీ., 0.2 కి.మీ..ఇలా చిన్న సైజు బోర్డులు వేస్తుండగా, ప్రతి అర కిలోమీటర్‌కు పెద్ద బోర్డులు పెడుతున్నారు. ఈ బోర్డులు రాయదుర్గం నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు, ఖాజాగూడ రోడ్డులోని ఐటీ టవర్స్ నుంచి నానక్‌రామ్‌గూడ జంక్షన్ వరకు సెంట్రల్ మీడియన్‌లో పెడుతున్నారు. నానక్‌రామ్‌గూడ నుంచి టీఎస్‌పీఏ(అప్పా) జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణలో ఉండటంతో వాటిని ఫుట్‌పాత్ వైపు ఫిక్స్ చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ స్ట్రెచ్‌లో సెంట్రల్ మీడియన్ లేదు. అయితే, ఎయిర్‌పోర్ట్ మెట్రో పిల్లర్లు ఓఆర్ఆర్ వెంట నానక్‌రామ్‌గూడ జంక్షన్, టీఎస్‌పీఏ జంక్షన్ మధ్య విస్తరించిన సర్వీస్ రోడ్డు సెంట్రల్ మీడియన్‌లో ఉంటాయని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

ప్లానెట్ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్

- సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి వారి ఆధ్వర్యంలో సైన్స్ డే



నవతెలంగాణ-మియాపూర్

విద్యార్థులు శాస్త్రీయ కృక్పథం కలిగి ఉండాలని ప్లానెట్ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్ సూచించారు. సైన్స్ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రసిద్ధి చెందిన సంస్థ అన్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఉప గ్రహ తయారీ విధానం, భూమి నుంచి చంద్రుని పైకి వెళ్లే పద్ధతి, మార్చి 2న గురు-శుక్ర గ్రహాలు ఒకే లైన్‌లోకి రావడం లాంటి మరెన్నో విషయాలను విద్యార్థులకు తేలికగా అర్థమయ్యేలా వివరించారు. ఈసారి శాటిలైట్ లాంచింగ్ జరిగే సమ యంలో వచ్చి సెలెక్ట్ చేసిన కొంత మంది విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరిస్తామని చెప్పారు. భారతదేశ శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త నోబెల్ గ్రహీత సివి రామన్ అని, ఆయన 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటా మని తెలిపారు. వివిధ పాఠశాల విద్యార్థులు వారు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవార్చుకోవాలని బి.స్టూడియో సారథ్యంలో 'అడ్వెంచర్ ఆఫ్ చిన్నారి' నాటికను ప్రదర్శించారు. రఘునందన్‌కుమార్ విద్యార్థులతో కలిసి లైబ్రరీని సందర్శించారు. భవిష్యత్‌లో లైబ్రరీని ఉపయోగించుకుంటామని తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి 250మంది విద్యార్థులు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే ట్రస్ట్ సభ్యులు ఆర్.సాంబశివరావు, ఎస్.శ్రీనివాస రావు, సి.విజయ్‌కుమార్, పి.రవీందర్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

6 నుంచి ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ



- నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి మంగళవారం విడుదల చేశారు. ఈనెల ఆరో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే ఆరో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,వికలాంగులు రూ.550, ఇతరులు రూ.750 దరఖాస్తు ఫీజు చెల్లించాలని సూచించారు. ఆలస్య రుసుం రూ.250తో మే 12 వరకు, రూ.500తో 18 వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశముందని తెలిపారు. అదేనెల 22 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. మే 26,27 తేదీల్లో రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ ఐదో తేదీన ప్రాథమిక కీని అదేనెల 20న ఫలితాలు ప్రకటిస్తామని వివరించారు. ఇతర వివరాలకు https://icet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేయూ వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టి శ్రీనివాసరావు, ఐసెట్ కన్వీనర్ పి వరలక్ష్మి పాల్గొన్నారు.

మార్చి 10న తెలంగాణ బచావో సదస్సు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మిలియన్ మార్చ్ స్ఫూర్తిగా తెలంగాణ బచావో సదస్సును మార్చి 10న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి వీఎస్టీ హాలులో నిర్వహించనున్నట్టు తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో ఉద్యమకారులు పాల్గొంటారనీ, వచ్చే సలహాలు, సూచనలతో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటామని తెలిపారు. తెలంగాణ జన సమితి పార్టీ ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్,నిజ్జన రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022) పేరు పొందినది, కంపెనీల చట్టం, 2013 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు ఆర్‌బిఐతో కూడా రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జనరల్4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 25 ఫిబ్రవరి, 2023 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) తెంసారం ప్రవీణ్ కుమార్,తండ్రి:యాదయ్య, వయస్సు:39ఏండ్లు, వృత్తి:సెల్ఫ్ ఎంప్లాయి,నివాసం:ఇంటి నెం.9-1-314/2/బి/18,హరిదాస్ పుర,ప్రశాంత్ నగర్, ప్రశాంత్ నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర, లంగర్‌హౌస్,హైదరాబాద్-500008, "డైమండ్ ఫాస్ట్‌ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్"యొక్క యజమాని, 13-6-822/3,మెయిన్ రోడ్డు,లంగర్‌హౌస్, బాపు నగర్, ఎన్‌టిఆర్ విగ్రహం ఎదురుగా, మెహిదీపట్నం,హైదరాబాద్, సెల్:9949593359. 2) తెంసారం దిలీప్ కుమార్, తండ్రి:యాదయ్య, వయస్సు:35 ఏండ్లు, వృత్తి:సెల్ఫ్ ఎంప్లాయి,నివాసం:ఇంటి నెం.9-1-314/2/బి/18,హరిదాస్ పుర,ప్రశాంత్ నగర్, ప్రశాంత్ నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర, లంగర్‌హౌస్,హైదరాబాద్-500008, "డైమండ్ ఫాస్ట్‌ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్"యొక్క యజమాని, 13-6-822/3,మెయిన్ రోడ్డు,లంగర్‌హౌస్, బాపు నగర్, ఎన్‌టిఆర్ విగ్రహం ఎదురుగా, మెహిదీపట్నం,హైదరాబాద్, సెల్:9052252627. 3) తెంసారం యాదమ్మ, భర్త: యాదయ్య, వయస్సు: 63ఏండ్లు, వృత్తి:గృహిణి, నివాసం:ఇంటి నెం.9-1-314/2/బి/18,హరిదాస్ పుర,ప్రశాంత్ నగర్, ప్రశాంత్ నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర, లంగర్‌హౌస్,హైదరాబాద్-500008, "డైమండ్ ఫాస్ట్‌ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్"యొక్క యజమాని, 13-6-822/3,మెయిన్ రోడ్డు,లంగర్‌హౌస్, బాపు నగర్, ఎన్‌టిఆర్ విగ్రహం ఎదురుగా, మెహిదీపట్నం,హైదరాబాద్, సెల్:9949850044. 4) తెంసారం యాదయ్య, తండ్రి: యాదయ్య, వయస్సు:69 ఏండ్లు,నివాసం: ఇంటి నెం.9-1-314/2/బి/18,హరిదాస్ పుర,ప్రశాంత్ నగర్, ప్రశాంత్ నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర, లంగర్‌హౌస్,హైదరాబాద్-500008,సెల్: 7674854333. 5) వెంకటేశం నర్ల, తండ్రి: మల్లేష్, వయస్సు:50ఏండ్లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.16-1-553/3(లేదా) 16-1-55/31, ఎరుకల బస్తీ, సైదాబాద్, హైదరాబాద్-500059, కార్యాలయం: గవర్నమెంట్ ఆఫ్ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్-డిఆర్‌డిఓ, వృత్తి: సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, "700008", డిఆర్‌డిఓ,చెస్(ఆర్‌సిఐ),ఆర్‌సిఐ డాంబర్,రాచర్‌ఘాట్, హైదరాబాద్, సెల్:9948043617. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధమైన వారసులు	రూ.21,24,099/- (రూపాయలు ఇరవై ఒకటి లక్షల ఇరవై నాలుగు వేల తొంభై తొమ్మిది మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: విఏఎస్ఏఎస్‌టిఏఫ్1709290024

స్థిరాస్తి వివరణ (ఆస్తి యజమాని పేరు తెంసారం యాదమ్మ, తాకట్టు డీడ్ తేది: 04.10.2017, రిజిస్టర్డు పత్రం నం.6642/2017, సబ్-రిజిస్ట్రార్, గండిపేట్ వారి కార్యాలయం యొక్క ఫైల్‌పై): ఐటెం నం.1: ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ నెం.96, సర్వే నెం.68, విస్తీర్ణం 250చ.గ. లేదా 209 చ.మీ. చంద్రికా నగర్, బండ్లగూడ జాగీర్ గ్రామం, గండిపేట మండలం (ఇంతకుముందు రాజేంద్రనగర్ రెవెన్యూ మండలం),రంగారెడ్డి జిల్లా మరియు దీని యొక్క హద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.80, ఉత్తరం: ప్లాట్ నెం.97, దక్షిణం: ప్లాట్ నెం.95.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయరాదని గమనించగలరు.

తేది: 25.02.2023
ప్రదేశం: బండ్లగూడ జాగీర్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

KOBO BIOTECH LIMITED

CIN: L24110TG1993PLC016112
Regd. Off: Plot No. 121A/1, Western Hills, Addagutta Society, Opp. JNTU, Kukatpally, Hyderabad - 500072
Tel. No.:- 022-42871012; E-mail: info@kobobiotech.com

వాటా దారులకు ప్రకటన

ఇందుమూలంగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 మరియు వర్తించు నియమాలననుసరించి, దిగువ వారితో పోస్టల్ బ్యాలెట్ (ఇ-ఓటింగ్‌తోసహా) రూపేనా ప్రత్యేక తీర్మానాలను ఆమోదించు కొరకు సభ్యుల ఆమోదం కోరుతూ కంపెనీ కోబో బయోటెక్ లిమిటెడ్ (కంపెనీ) యొక్క ఈక్విటీ వాటాదారులు/సభ్యులకు ప్రకటన ఇవ్వడమేమనగా, 1. ఐదు వరుస సం॥ల రెండవ విడత కొరకు కంపెనీ యొక్క ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ అభిషేక్ బుద్ధదేవ్, (డిఐఎన్:07673161)ను తిరిగి నియమించుటలో ఆమోదంకు మరియు 2. తేది: 13 ఫిబ్రవరి, 2023నాటి పోస్టల్ బ్యాలెట్ ప్రకటనలో ఇవ్వినట్టుగా కంపెనీ యొక్క ఇండిపెండెంట్‌గా, డా॥ సునీల్ పిత్రోడ, ను మూడు వరుస సం॥ల రెండవ విడత కొరకు కంపెనీ యొక్క ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ అభిషేక్ బుద్ధదేవ్, (డిఐఎన్:07673161)ను తిరిగి నియమించుటలో ఆమోదంకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలతోపాటు పోస్టల్ బ్యాలెట్ ప్రకటన యొక్క భౌతిక కాపీలు మరియు ప్రీపేయిడ్ వ్యాపారంను రిప్లై ఎన్వలప్స్‌తో ఎంసిఏ సర్క్యులర్స్‌లో ఇవ్వబడిన ఎక్సెప్షన్‌తో లైన్‌లో ఈ పోస్టల్ బ్యాలెట్ కొరకు సభ్యులకు పంపబడదు. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు 24వ ఫిబ్రవరి, 2023నాటికి డిపాజిటరీస్ ద్వారా నిర్వహిస్తున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో ఎవరి పేర్లైతే రికార్డుచేయబడినవో అట్టి సభ్యులకు పొందుటకు అవకాశం కలిగియుంటారు.

ఎవరైతే నోటీసులు అందని, వాటాదారులు, దానిని కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.kobobiotech.com ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును లేదా దాని కాపీ కొరకు కంపెనీ యొక్క పై పేర్కొన్న ఇమెయిల్ ఐడి వద్ద కంపెనీ సెక్రటరీకి వ్రాతపూర్వకంగా అభ్యర్థన చేసుకోవచ్చును లేదా కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మరియు రిజిస్ట్రార్‌ను కోరవచ్చును. పై సదరు నోటీసు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద మరియు ఎక్కడైతే కంపెనీ యొక్క సెక్యూరిటీస్ జాబితాగా ఉంటాయో అట్టి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి యొక్క వెబ్‌సైట్లు http://www.bseindia.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

ఎంసిఏ సర్క్యులర్స్ దృష్ట్యా, భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులు ఎవరి ఇమెయిల్ అడ్రస్సైతే కంపెనీతో అప్‌డేట్ చేయని సభ్యులు, కంపెనీ, మెసర్స్ యుఎస్ఎల్ సాఫ్‌టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్‌కు సంతకంచేసిన అభ్యర్థన ఫోలియో నంబరు మరియు వాటాదారుల పేరు పెడుతూ పంపుట ద్వారా వారి ఇమెయిలు అడ్రస్సులు అప్‌డేట్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది. డీమెటీరియలైజ్ విధానంలో వాటాలు కలిగియున్న వాటాదారులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రెస్‌సను అప్‌డేట్/రిజిస్టర్ చేయుటకు కోరవచ్చును.

నోటీసులో ఇవ్వబడినట్లు తీర్మానాలన్నింటి కొరకు వారి ఓటును ఎలక్ట్రానిక్‌గా వేయుటకు వీలుగా కంపెనీ దాని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం (ఇ-ఓటింగ్) సంతోషంగా సమకూర్చుతుంది. ఇ-ఓటింగ్ కొరకు సూచనల వివరాలు ప్రకటనలో ఇవ్వబడినవి. ఇ-ఓటింగ్ కాలవ్యవధి అనునది బుధవారం, 1 మార్చి, 2023న ఉ॥ 09:00 గం.లకు ప్రారంభమై మరియు గురువారం, 30 మార్చి, 2023న సా॥ 5:00గం.లకు ముగుస్తుంది. ఈ కాలవ్యవధిలో కటాఫ్ తేదీ నాటికి ఈక్విటీ వాటాలు కలిగియున్న కంపెనీ యొక్క వాటాదారులు వారి ఓటును ఎలక్ట్రానిక్‌గా వేయవచ్చును మరియు సదరు తేదీ& సమయం దాటిన తరువాత ఇ-ఓటింగ్ అనుమతించబడదు.

సాదాసీదాగా మరియు పారదర్శక విధానంలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియకు స్క్రూటినైజ్ చేయుటకు స్క్రూటినైజర్‌గా కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లుచేత మెసర్స్ ఎంఎస్ పిత్రోడ & కం యొక్క శ్రీ మెహుల్ పిత్రోడను ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ నియమించారు.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు కంపెనీ యొక్క కార్పొరేట్ ఆఫీసు వద్ద శుక్రవారం, 31 మార్చి, 2023న ప్రకటించబడుతాయి మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kobobiotech.com వద్ద మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద కూడా ఉంచబడుతాయి మరియు ఎక్కడైతే కంపెనీ యొక్క వాటాలు జాబితాగా ఉంటాయో అట్టి స్టాక్ ఎక్స్ఛేంజికు సమాచారం ఇవ్వబడుతుంది.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానం నుండి ఇ-ఓటింగ్ కు సంబంధించిన ఏవేని సందేహాలు లేదా సమస్యలను మీరు కలిగియున్న విషయంలో, మీరు హెల్ప్ డెస్క్ కు ఇమెయిల్ helpdesk.evoting@cdslindia.com వ్రాయవచ్చును లేదా టోల్ ఫ్రీ నం.1800 22 5533 వద్ద సంప్రదించవచ్చును.

కోబో బయోటెక్ లిమిటెడ్ తరపున
జగ్నేష్ పటేల్
కంపెనీ సెక్రటరీ

28 ఫిబ్రవరి, 2023
ముంబయి

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్-2
మెసర్స్ కిర్లంపూడి షుగర్ మిల్స్ లిమిటెడ్ & ఇతరుల యొక్క విషయంలో
(సిఐఎన్: యు99999టిజి1944పిఎల్‌సి000214)
కంపెనీ పిటిషన్ నెం.38 ఆఫ్ 2022 లో

ఇరువురి మధ్య:
చక్కిలం ఐశ్వర్య ....పిటిషనర్
మరియు
మెసర్స్ కిర్లంపూడి షుగర్ మిల్స్ లిమిటెడ్ మరియు ఇతరులు. ....రెస్పాండెంట్స్
టు,
శ్రీ కొటికలపూడి అజయ్ కుమార్, ఫ్లాట్ నెం.203, 7-1-636/34, వందనాస్ రఘునాథ నిలయం, మోడల్ కాలనీ, బికె గూడ, హైదరాబాద్-500 038, తెలంగాణ. ....రెస్పాండెంట్ నెం.8

నోటీసు ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 241, 242, 59, 213 మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 ఎదుట కంపెనీ పిటిషన్ నెం.38 ఆఫ్ 2022 దాఖలు చేయబడినది, సదరు పిటిషన్‌పై గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ 20-02-2023 తేదీన విచారణ చేపట్టింది మరియు పిటిషన్‌పై తదుపరి విచారణ తేదీని ఆంగ్ల మరియు స్థానిక భాషలో వార్తాపత్రికల్లో ప్రచురించి ప్రతివాదులకు తెలియజేయాల్సిందిగా పిటిషనర్‌ను ఆదేశించింది, దీనికి అనుగుణంగా తమరికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న మేటర్‌పై విచారణ 29-03-2023 తేదీకి వాయిదా వేయబడినది. ఇందుమూలంగా తమరికి నిర్దేశించునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 ఎదుట తమరు 29-03-2023 తేదీన వ్యక్తిగతంగా లేదా మీ యొక్క కౌన్సిల్ ద్వారా విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది, ఒకవేళ గైర్హాజరయినట్లయితే మీ యొక్క పరోక్షంలో కూడా చట్టప్రకారం పిటిషన్‌పై విచారణ నిర్వహించబడునని తెలియజేయనైనది.

సం/- జి.భూపేష్
పిటిషనర్ తరపు కౌన్సిల్
ఫ్లాట్ నెం.102, ఇంద్రా హైట్స్,
డిడి కాలనీ, హైదరాబాద్-500 013.

తేది:01, మార్చి,2023
ప్రదేశం: హైదరాబాద్

ఫామ్ నెం. ఐఎన్‌సి-25ఎ

పబ్లిక్ కంపెనీ నుండి ప్రయివేట్ కంపెనీగా మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన

రీజనల్ డైరెక్టర్ ఎదుట, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ రీజియన్
కంపెనీల చట్టం,2013 విషయంలోని సెక్షన్ 14ప్రకారం మరియు దీనితో పాటుగా మరియు కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని నిబంధన 41 ప్రకారం

మరియు

మెసర్స్ హెమిమోటర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క విషయంలో, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: 63, సింధి కాలనీ, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్-500 003, తెలంగాణ,
("అప్లికంట్ కంపెనీ")

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 ప్రకారం మరియు దీనితో పాటుగా కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్ 41కు అనుగుణంగా పైన పేర్కొన్న రూల్స్ ప్రకారం ప్రస్తుతమున్న పబ్లిక్ కంపెనీని ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ యోచిస్తున్నది. పబ్లిక్ కంపెనీ నుండి ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశం నిమిత్తం 18-02-2023 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

కంపెనీ ప్రతిపాదించిన మార్పు/ కంపెనీ స్టేటస్ పట్ల ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లయితే తమ అభ్యంతరాలను వ్యక్తపరుస్తూ, ఆక్షేపణలను, వ్యతిరేకతను, అభ్యంతరాలకు గల కారణాలను తగిన నిరూపణతో స్పష్టంగా తెలియజేస్తూ అఫిడవిట్‌ను జతచేస్తూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత రీజనల్ డైరెక్టర్, 3వ ఫ్లోర్, కార్పొరేట్ భవన్, బండ్లగూడ,నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్ నగర్ మండలం,రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068 చిరునామాకు నోటీసు ప్రచురణ తేదీ నుంచి పద్నాలుగు(14) రోజుల్లోపు పంపవలెను మరియు దరఖాస్తు యొక్క కాపీని దిగువ పేర్కొన్న కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా వద్ద అందజేయాలి.

దరఖాస్తుదారుని కొరకు మరియు తరపున
మోర్దవార్ శ్రీకాంత్
63, సింధి కాలనీ, ఎస్‌పి రోడ్డు,
సికింద్రాబాద్-500 003.

ప్రదేశం:హైదరాబాద్
తేది:28-02-2023

ఇండియన్ బ్యాంక్ / Indian Bank

ALLAHABAD — BANKING THAT'S # TWICE AS GOOD

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001. ఫోన్: 040-24651169

అనుబంధం-4- ఏ (రూల్ 8(6) నియమంను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్ చేయబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం వారి యొక్క సెక్యూర్డు క్రెడిటర్ వారు హామీదారుడుగా/గైన మెసర్స్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (ప్రై) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) వారు బకాయి ఉన్నారు. (1) శ్రీ.పరుచూరి రాజారావు (డైరెక్టర్ &హామీదారు), తండ్రి శివరామయ్య, కేరాఫ్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (ప్రై) లిమిటెడ్, డి-1, తిరువిక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, (2) శ్రీ.పరిచూరి వెంకయ్య ప్రభాకర రావు (డైరెక్టర్ & హామీదారు), తండ్రి పి.వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపికాలనీ, విశాఖపట్నం- 530017, (3) శ్రీ.పి.వి.భాస్కరరావు (హామీదారు), తండ్రి పి.వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపికాలనీ, విశాఖపట్నం-530017, (4) శ్రీ గంట శ్రీనివాసరావు (హామీదారు), తండ్రి చిన్నలోకయ్య, హెచ్ఐజి- 231, సెక్టార్-4, ఎంవిపికాలనీ, విశాఖపట్నం-530017, (5) శ్రీ. కొండయ్య బాల సుబ్రమణ్యం (హామీదారు), తండ్రి కొండయ్య, ఫ్లాట్‌నెం.26, ఎంఐజి, సెక్టార్-5, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, (6) శ్రీమతి నార్ని అమూల్య (హామీదారు), తండ్రి (స్వర్గీయ) ఎన్.సాంబశివరావు, ఫ్లాట్ నెం.2, త్రివేణిటవర్స్, బాలయ్యశాస్త్రీ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-500013, (7) మెసర్స్ ప్రత్యూష ఎస్టేట్స్(ప్రై) లిమిటెడ్ (హామీదారు), డోర్ నెం.25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530001, (8) మెసర్స్ ప్రత్యూష గ్లోబల్ ట్రేడ్(ప్రై) లిమిటెడ్ (హామీదారు), డోర్ నెం.25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530001 నుండి ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, సెక్యూర్డు క్రెడిటర్‌కు బకాయిలు (31.01.2023 నాటికి) రూ.343,78,58,509.02(రూపాయలు మూడు వందల నలభై మూడు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల తొమ్మిది మరియు రెండు పైసలు మాత్రమే)ల రికవరీ కొరకు 18.03.2023న "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే మరియు ఉన్నది ఉన్నట్లు" ప్రతిపాదికన విక్రయించబడును.

ఇ-వేలం విధానం ద్వారా విక్రయించుటకు తీసుకురాబడుటకు ఉద్దేశించిన ఆస్తి యొక్క వివరాలు దిగువ విధంగా కలవు:

ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ	1) మెసర్స్ ప్రత్యూష అసోసియేట్స్ వారిపేరునగల గంగులవారి వీధి, బ్లాక్ నెం.1, ఎస్.నెం.13, డోర్ నెం.25-40-12, విశాఖపట్నం వద్దగల కమర్షియల్ బిల్డింగ్ ఆస్తి యొక్క ఐఎం. (పత్రం నెం: 2705/1998 ప్రకారం). తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పడమర: కె.తిరుపతి రావు ఆస్తి, ఉత్తరం: ఎకనామిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ బిల్డింగ్, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్. నిల్
ముందస్తు రుణభారాలు	లేదు
రిజర్వ్ ధర	Rs. 330 Lakhs
ఇఎండి మొత్తం	Rs. 33 Lakhs
బిడ్ పెంపుదల మొత్తం	Rs.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	18.03.2023; 12 noon to 3 PM
ఆస్తి ఐడి నెంబర్	IDIBSAMH251120_1
ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ	2) మెసర్స్ ప్రత్యూష అసోసియేట్స్ వారిపేరునగల ద్వారకానగర్, విశాఖపట్నం వద్దగల ఫస్ట్ లైన్, అల్లిపురం వార్డు యొక్క టి.ఎస్.నెం.683, ప్లాట్ నెం.138సి, శ్రీ సంత కాంప్లెక్స్, ఫ్లాట్ నెం.1& 2 యొక్క ఐఎం. (పత్రం నెం: 999/1997 & 1007/1997 ప్రకారం). ఫ్లాట్ నెం.1 ఆస్తి కొరకు సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: ఫ్లాట్ నెం.3, ఉత్తరం: ఓపెన్, దక్షిణం: ఫ్లాట్ నెం.2. ఫ్లాట్ నెం.2 ఆస్తి కొరకు సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: ఫ్లాట్ నెం.3, ఉత్తరం: ఫ్లాట్ నెం.1, దక్షిణం: సంపత్ ఎన్క్లేవ్ అపార్ట్‌మెంట్స్.
ముందస్తు రుణభారాలు	లేదు
రిజర్వ్ ధర	Rs. 150 Lakhs
ఇఎండి మొత్తం	Rs. 15 Lakhs
బిడ్ పెంపుదల మొత్తం	Rs. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	18.03.2023; 12 noon to 3 PM
ఆస్తి ఐడి నెంబర్	IDIBSAMH251120_4
ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ	3) మెసర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ (ప్రై) లిమిటెడ్ వారిపేరునగల తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, సాంబమూర్తి నగర్ పేరిట ఉన్న ఐఎం 333.33చ.గ. స్థలం ఆస్తి యొక్క టిఎస్ నెం.19651ఫ్లాట్ నెం.39, బ్లాక్ న ఎం.16,వార్డునెం.2. దీని యొక్క హద్దులు: తూర్పు:60అడుగులు మాస్టర్ ప్లాన్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.38,ఉత్తరం:40అడుగులు మాస్టర్ ప్లాన్ రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.40.
ముందస్తు రుణభారాలు	లేదు
రిజర్వ్ ధర	Rs. 41Lakhs
ఇఎండి మొత్తం	Rs. 5 Lakhs
బిడ్ పెంపుదల మొత్తం	Rs. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	18.03.2023; 12 noon to 3 PM
ఆస్తి ఐడి నెంబర్	IDIBSAMH251120_7
ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ	4) మెసర్స్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (ప్ర.)లిమిటెడ్ ఐఎం యొక్క రెసిడెన్షియల్ ఫ్లాట్& నెం.103,మొదటి& రెండో అంతస్తు, టవర్5ఎల్‌హెచ్, లాంకో హిల్స్,హైదరాబాద్, సర్వే నెం.201, మణికొండ జాగీర్ గ్రామం,రాజేంద్రనగర్ మండలం,రంగారెడ్డి జిల్లా.సదరు ఆస్తి యొక్క అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 67.93చ.గ.(సేల్‌డీడ్ నెం.1273/2014) తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్‌నెం.101ఎదురు ఫ్లాట్, పడమర: ఓపెన్ టుస్కై, ఉత్తరం:అత్యవసర లిఫ్ట్& మెట్లు, దక్షిణం:ఓపెన్ టుస్కై
ముందస్తు రుణభారాలు	మెయింటెనెన్స్ బకాయిలు రూ.7లక్షలు (సుమారుగా) విద్యుత్ మరియు ఆస్తి పన్ను బకాయిలు
రిజర్వ్ ధర	Rs.258 Lakhs
ఇఎండి మొత్తం	Rs. 26Lakhs
బిడ్ పెంపుదల మొత్తం	Rs. 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	18.03.2023; 12 noon to 3 PM
ఆస్తి ఐడి నెంబర్	IDIBSAMH251120_9

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ ఎంఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.mstcecommerce.com)ను బిడ్డరుదారులు దర్శించగలరు. సాంకేతిక సహాయానికి దయచేసి కాల్ చేయండి ఎంఎస్‌టిసి హెల్ప్‌డెస్క్ నెం.033-22901004 మరియు సర్వీసు ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లపై సంప్రదించండి. ఎంఎస్‌టిసి లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్టేటస్‌కొరకు దయచేసి సంప్రదించండి ibapiop@mstcecommerce. com, మరియు ఇఎండి స్టేటస్‌కు దయచేసి సంప్రదించండి ibapifin@mstcecommerce.com.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనలకు కోసం దయచేసి దర్శించండి: https://ibapi.in మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణలకొరకు, దయచేసి సంప్రదించండి. హెల్ప్‌లైన్ నెంబరు '18001025026' మరియు '011-41106131'.

వెబ్‌సైట్: https://ibapi.in మరియు www.mstcecommerce.com లో ఆస్తిని శోధిస్తున్నపుడు పై పేర్కొన్న ఆస్తి ఐడి నెంబరును బిడ్డరుదారులు ఉపయోగించాలి.

తేది: 22-02-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

బహిరంగ ప్రకటన

ICICI Bank — బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి, హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీతలు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు)& చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేది/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	యాదారం అలేఖ్య/ యాదారం నాగరాజు/ ఇ.నం.5-5-22, వివేకానంద కాలనీ, కామారెడ్డి మున్సిపల్, నిజామాబాద్ -503111/ ఎల్‌బిహెచ్‌వైడి00005319932	షెడ్యూలు 'ఎ' ఆస్తి: ఖుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి పరిధిలో ఖుత్బుల్లాపూర్ గ్రామం యొక్క పద్మానగర్ కాలనీ-2 వద్దగల సర్వే నం.లు93,94,96,102,107&109 (కూల్చిన ఇంటి నం.08-312/19)లో 400చ.గ.లు లేదా 334.40చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.454 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.455, దక్షిణం: ప్లాట్ నం.453, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.433. షెడ్యూలు 'బి' ఆస్తి: పద్మానగర్ కాలనీ-2, ఖుత్బుల్లాపూర్ గ్రామం, జిహెచ్ఎంసి పరిధి, ఖుత్బుల్లాపూర్ సర్కిల్& మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల "బాగాల రెసిడెన్సి"గా పేరుగల భవనము, స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కారు పార్కింగ్ మరియు ఒక టు వీలర్ పార్కింగ్ మరియు 1475చ.అ. (ఉమ్మడి ఏరియాతోసహా) 400చ.గ.లకుగాను 40.00చ.గ.లు లేదా 33.44చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటు సర్వే నం.లు 93,94,96,102,107 & 109 (కూల్చిన ఇంటి నం.08-312/19) (పిటిన్ నం.1150801957)లో ప్లాట్ నం.454 పై నాల్గవ అంతస్తులోని అసంపూర్తి మూడు బెడ్ రూముల ఫ్లాట్ నం.401 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: లిఫ్ట్, కారిడార్, మెట్లు& ఫ్లాట్ నం.402, పడమర: ఓపెన్ టు స్కై, అనుబంధం1ఎ, రూఫ్ స్వభాగం: ఆర్.సి.సి. మొత్తం సైటు విస్తీర్ణం: 400చ.గ.లకుగానుగ విడదీయలేని 40చ.గ.లు లేదా 33.44చ.మీ.ల స్థలభాగం, నిర్మాణ ఏరియా: 1475చ.అ.లు (ఉమ్మడి ఏరియాతోసహా) మరియు ఒక కార్ పార్కింగ్& ఒక టూవీలర్ పార్కింగ్.	13/12/2022 Rs. 36,10,398.00/-	04/07/2022
2.	గబ్బుల రమ్య కృష్ణాసిద్ధేశ్వర్ గబ్బుల/అర్థం ప్రనిత/1-5-164, రోడ్డు నం.11ఎ, కొత్త మారుతి నగర్, కొత్తపేట విటిసి సరూర్‌నగర్, పి& టి కాలనీ, సరూర్ నగర్ జిల్లా, హైదరాబాద్-500060/ ఎల్‌బిహెచ్‌వైడి00005390380	ఆస్తి యొక్క షెడ్యూలు: ఎస్ఆర్ఓ. నారపల్లి పరిధిలోని పిటిన్ నం.1198013892, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి గ్రామం వద్దగల సర్వే నం.లు 44,45& 46లో ప్లాట్ నం.లు 192 తూర్పు భాగం మరియు పడమర భాగం పై నిర్మించిన పూర్తి విస్తీర్ణం 428.17చ.గ.లు లేదా 357.95చ.మీ.లకుగాను 26చ.గ.లు లేదా 21.73చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటు 945చ.అ.లు ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలతో కలిపి) మరియు ఒక కార్ పార్కింగ్ 60చ.అ.లు కలిగియున్న, "హ్యాపీ హోమ్స్" యొక్క మున్సిపల్ నం.12-192/బి3, గ్రౌండ్ ఫ్లోర్‌లో, పోర్షన్ నం.బి3 మొత్తం ఆస్తి భాగం మరియు సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.232, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.193, పడమర: పొరుగువారి స్థలము, ఫ్లాట్ నం.బి3కి సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు& కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	27/12/2022 Rs. 27,16,851.00	03/10/2022
3.	సక్సేన సంజన/టిపి సక్సేన/ 4-8-29/1, PL 29/1 సాయినగర్ హుడా కాలనీ, హైదరాబాద్-500013. ఎల్‌బిహెచ్‌వైడి00004699872	ఆస్తి యొక్క షెడ్యూలు: మున్సిపల్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్దగల 35.00చ.గ.ల విడదీయలేని స్థలభాగంతోపాటు 945.00చ.అ.ల విస్తీర్ణపు ప్లింత్ ఏరియా, మున్సిపల్ నం.16-10-27/18 గల అపరణ యొక్క మొదటి అంతస్తు పై బ్లాక్ నం.5లో ఫ్లాట్ నం.26 మొత్తం భాగం మరియు సరిహద్దులు: పిటిన్ నం.1041604819, ఉత్తరం: బ్లాక్ నం.5 మొదటి అంతస్తు, దక్షిణం: దారి, తూర్పు: రోడ్డు, పడమర: పార్కు	19/12/2022 Rs. 26,71,311.00/-	11/10/2022
4.	ములిరివేలి వి. నరసింహ బాబు/ దాదితోట మండలం/6/2/143, కొవ్వూరు నగర్, అనంతపూర్-515001/ ఎల్‌బిఎఎన్ఎ00001468195.	ఆస్తి వివరణ: అనంతపూర్ మండలం& జిల్లా, అనంతపూర్ మున్సిపల్ ఏరియా, కొక్కలపల్లి గ్రామ పొలం పరిధిలో అనంతపూర్ ఆర్& ఎస్ఆర్‌డిలో, వార్డు టి.ఎస్.నం. విస్తీర్ణం హెచ్.ఎస్. ప్లాటు ఎసి-సి, ఎసి-సినం.పాత-4 53-2, 1-72పైకి 0.08%పైకి 0-04, 40 0.0176 13-14 కొత్త-4 ప్రస్తుతం-6 రెండు ప్లాట్లు సరిహద్దులు: తూర్పు: టి. రామాంజనేయులు యొక్క ప్లాటు, ప్లాటు నం.14లో మిగతా భాగం విస్తీర్ణం, దక్షిణం: రోడ్డు, పడమర: అదే ప్లాటు నం.లో మిగతా భాగ విస్తీర్ణం, షేకు కరీముల్లాకు విక్రయించిన డోరు నం.6-1-990, ఉత్తరం: సుందరం ల్యాండు, కొలతలు: తూర్పు-పడమర: 27అ.లు లేదా 8.23మీ.లు. దక్షిణం- ఉత్తరం: 71అ.లు లేదా 21.64మీ.లు.	29/12/2022 Rs. 9,27,056.00/-	10/10/2022
5.	తోట అశోక్/ తోట రాజకుమార్/ ఇ.నం.2-4-995, గోకుల్ నగర్, హన్మకొండ, వరంగల్-506001/ ఎల్‌బిడబ్ల్యుఎస్ఎల్00005171281/ ఎల్‌బిడబ్ల్యుఎస్ఎల్00005179658	షెడ్యూలు-"ఎ": గ్రేటరు వరంగల్లు మున్సిపలు కార్పొరేషను పరిధిలో "సుపాద టవర్సు" (సుపద బిల్డర్సు) పేరు మరియు స్టైలులో నివాసిత అపార్టుమెంటు యొక్క స్టిల్టు, గ్రౌండు + మూడు అంతస్తులు క్రింద వరంగలు సిటీ& అర్బను జిల్లా, హన్మకొండ, వడ్డెపల్లి, పరిమల కాలనీ వద్దగల వడ్డెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.34 లో 400.00చ.గ.లు లేదా 334.40చ.మీ.ల విస్తీర్ణంతో పూర్తి ఓపెను ప్లాటు నం.390/3 మొత్తం ఆస్తి. మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాటు నం.390/1, రాఘవేంద్ర స్వామి, పడమర: ప్లాటు నం.390/4 మరియు ఇతరుల ఇల్లు. ఉత్తరం: ప్లాటు నం.390/2, దక్షిణం: 50'-0" వెడల్పు రోడ్డు (ఇ.నం.31/3/762 దగ్గర), షెడ్యూలు-"బి": గ్రేటరు వరంగల్లు మున్సిపలు కార్పొరేషను పరిధిలో జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆర్.ఓ.వరంగల్ అర్బన్, జిడబ్ల్యుఎంసి వరంగల్ పరిధిలో వరంగలు అర్బను జిల్లా, హన్మకొండ, పద్దెపల్లి, పరిమల కాలనీ వద్దగల పద్దెపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.34 లో ప్లాటు నం.390/3 "సుపాద టవర్సు" (సుపద బిల్డర్సు) పేరు మరియు స్టైలులో నివాసిత అపార్టుమెంటు యొక్క లో 400చ.గ.లకుగాను 45.87చ.గ.ల విడదీయలేని స్థల భాగంతోపాటు పూర్తి విస్తీర్ణం 1000.00చ.అ.ల మూడవ అంతస్తులో అసంపూర్తి ఫ్లాట్ నం.402 యొక్క ఫ్లాట్ మొత్తం ఆస్తి. మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాటు నం.401, దక్షిణం: ఓపెన్ టు స్కై	26/12/2022 Rs. 27,75,654.00	03/10/2022
6.	కొత్త మహేష్, కొత్త ఉమాదేవి/ ఫ్లాట్ నం.59, 4వ తరగతి ఎంప్లాయి కాలని, మహిళా ప్రాంగణం బైపాస్ రోడ్ వెనుక, సంగారెడ్డి, మెదక్-502001/ ఎల్‌బిహెచ్‌వైడి00005948452/ ఎల్‌బిఎంఇకెఐ00005887296.	ఆస్తి యొక్క షెడ్యూలు: రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, సదాశివ పేట, సంగారెడ్డి జిల్లా, జడ్‌పి& రీజియన్ జిల్లా సంగారెడ్డి, టి.ఎస్, సంగారెడ్డి, మండల పరిషత్ కొండాపూర్, రెవెన్యూ మండలం, హెచ్/ఓ మల్కాపూర్ గ్రామం& గ్రామపంచాయతి పరిధిలో తొడెల్‌గూడెం వద్దగల అనుబంధం-1ఎ ప్రకారం 1060చ.అ.ల పూర్తి సూటు వచ్చు. ఓపెన్ ఏరియా: 313.02చ.అ.లు, 530.00చ.అ.ల మొదటిఅంతస్తు 530.00 గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంలో 93.66చ.గ.లు లేదా 78.29చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.236/ఏ లో ప్లాట్ నం.29పార్ట్ పై నిర్మాణం నివాసిత ఇంటి (జి+1) నం.11-82-32/2/ఎ/1 యొక్క ఆస్తి మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: నారాయణ ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నం.27& 28, తూర్పు: 33'00" వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నం.29 యొక్కమిగతా భాగం.	21/12/2022 Rs. 33,43,553.00/-	01/09/2022
7.	కుంచల మాధవ రావు/ కుంచల నారాయణమ్మ/ప్లాట్ నం.26, తూర్పు భాగం మరియు 27భాగం, బ్లాక్ 4, నరసింహా స్వామి కాలనీ, జైపూరి. ఎల్.బి.నగర్ జిహెచ్ఎంసి, మేడ్చల్ మల్కాజిగిరి, 81/ఎ, హైదరాబాద్-500062/ ఎల్‌బిహెచ్‌వైడి00005508814	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి పరిధిలో హయత్‌నగర్ సర్కిల్, జైపూర్ కాలనీ, నాగోల్ వద్దగల 116.66చ.గ.లు లేదా 97.52చ.మీ.ల విస్తీర్ణంతో "నరసింహ స్వామి కాలనీ"గా తెలిసిన సర్వే నం.81/ లో ప్లాట్ నం.26 తూర్పు భాగం& 27 భాగం పై నిర్మించిన ఇంటి మొత్తం భాగం (లోన్ పత్రం/ఆస్తి పత్రం కవరింగ్‌లో వివరించినట్లు) మరియు సరిహద్దులు: (116.66చ.గ.లు లేదా 97.52చ.మీ.ల విస్తీర్ణపు ఏరియా), ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.27పార్ట్, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.26 పడమర భాగం& ప్లాట్ నం.27పార్ట్.	07/01/2023 Rs. 39,80,638.00/-	11/10/2022
8.	సాయి అశోక్ ఎస్/ రూపా సాయి అశోక్/ ఫ్లాట్ నం.ఇ-301, 3వ అంతస్తు, వంశి స్పాన్స్ కలెక్టివ్ హోమ్స్, మయూరి మార్గ్ బేగంపేట్, హైదరాబాద్ -500016/ ఎల్‌బిహెచ్‌వైడి00001139414.	జమున అపార్టుమెంట్స్, అల్లంతోట భావి, మయూరి మార్గ్, బేగంపేట్, హైదరాబాద్-500016 సమీపాన వద్దగల ఎంసిహెచ్ నం.1-10-119/1 నుండి 5, 120 & 121 గల ఆవరణల్లో "వంశి" స్పాన్స్ కలెక్టివ్ హోమ్‌గా పేరుగల నివాసిత కాంప్లెక్స్, పూర్తి నిర్మాణ ఏరియా 1517చ.అ.లుతో తూర్పు బ్లాకులో మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.ఇ-301 మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.ఇ-306, దక్షిణం: ఫ్లాట్ నం.ఇ-302, తూర్పు: రోడ్డు, పడమర: ఓపెన్ టు స్కై	29.12.2022 Rs. 65,39,323.00/-	31/08/2015
9.	సకిరికంటి పీరయ్య/తాళ్లపల్లి వెన్నెల/ కరివిరాల ఎస్‌సి కాలనీ, కరివిరాల కొత్తగూడెం పోస్ట్, నల్లగొండ-508280/ ఎల్‌బిహెచ్‌వైడి00005851040/ ఎల్‌బిహెచ్‌వైడి00005856394	రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పెద్ద అంబర్‌పేట్ పరిధిలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పసుమల్ల గ్రామం వద్దగల సర్వే నం.లు368, 369, 370& 371లో 240చ.గ.లు లేదా200.6చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ప్లాట్ నం.5 గల ఖాళీ ఓపెన్ ల్యాండ్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.6, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.12.	06.12.2022 Rs. 49,26,926.00/-	01/09/2022
10.	కొండోజు సుధాకర చారి/ కొండూజు పుష్పలత/ ఇ.నం.7-45, అమ్రాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్-509201/ ఎల్‌బిహెచ్‌వైడి00005387511.	రంగారెడ్డి జిల్లా, (గతంలో బడంగ్‌పేట్ నగర పంచాయతి పరిధి) ఇప్పుడు బడంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలో బాలాపూర్ రెవెన్యూ మండలం, అల్మాస్‌గూడ గ్రామం వద్దగల సర్వే నం.47 లో ఆర్.సి.సి. రూఫ్ (920చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్‌లో మరియు 920చ.అ. మొదటి అంతస్తులో కలిగియున్న)తో 1840చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న, 166.66చ.గ.లు లేదా 139.34చ.మీ.లకు సానమైన విస్తీర్ణంతో ప్లాట్ నం.180 దక్షిణ భాగం పై అసంపూర్తి ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.180 ఉత్తర భాగం, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.185/ఎ, పడమర: 25' వెడల్పు రోడ్డు.	20.12.2022 Rs. 28,44,280.00/-	03/09/2022
11.	సరోజ్ దాష్/రంజితా మిశ్రా/జి-2, ద్వారకమయి, ప్లాట్ నం.93, పోస్టల్ కాలనీ, తిరుమలగిరి, రంగారెడ్డి, సికింద్రాబాద్-500015. ఎల్‌బిహెచ్‌వైడి00000574714	సికింద్రాబాద్ కంటోన్మెంట్, మచ్చ బొల్లారం గ్రామం, సర్వే నం.లు120, 121 & 122 మరియు అల్వాల్ గ్రామం యొక్క సర్వే నం.లు108&109లో గల కంటోన్మెంట్ బోర్డు ద్వారా ఆమోదిత రిజిస్టర్డు ట్యాబ్ నం.86, స్నేహ కో-ఆపరేటివ్ హెచ్ఎస్‌జి సొసైటీ లిమిటెడ్ కొరకు లేఅవుట్ ప్లాన్ యొక్క ప్లాట్ నం.లు 28&29 యొక్క పోర్షింగ్ పార్ట్ 110.83చ.గ.ల విస్తీర్ణపు స్థలముతోపాటు ప్లాట్ నం.28సి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.28 బి, దక్షిణం: ఓపెన్ ప్లేస్, తూర్పు: ఓపెన్ ప్లేస్, పడమర: 20' వెడల్పు రోడ్డు.	06.10.2022 Rs. 2,81,229.00/-	08/06/2022

నోటీసుకు ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: మార్చి 01, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

ప్రశ్నిస్తే దేశద్రోహమా..?

కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ ఖేరాను ఇండిగో విమానంలో నుంచి కిందకు దించేసి అస్సాం పోలీసులు అరెస్టు చేసిన తీరు అత్యంత ఆక్షేపణీయం. నిరంకుశత్వానికి ప్రతీక. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి ఢిల్లీ నుంచి వెళ్తున్న ఆయనను విమానం ఎక్కీఎక్కగానే 'మీ లగేజీపై సందేహాలున్నాయి. పోలీసులు కూడా

పవన్ ఖేరా చేసిన నేరం... దేశ ద్రోహ నేరమేమీ కాదు. పోనీ ఆయన లిక్కర్ డాన్ విజయమాల్యా, వజ్రాల అక్రమ వ్యాపారి నీరవ్ మోడీ తరహాలో ప్రభుత్వ విత్త సంస్థలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను ఎగవేసి విదేశాలకు పరారవ్వడం లేదు. పవన్ ఖేరా చేసిన నేరమల్లా... బీజేపీ అండదండలతో ప్రపంచ కుబేరుడిగా అవతరిం చిన అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించడమే.

వచ్చారు' అంటూ ఇండిగో అధికారులు దింపేయడం, నిరసనగా ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు దిగి అక్కడే ఆందోళన చేయడం... ఏం జరుగుతోందో తెలియక ప్రయాణీకులు భయాందోళనకు గురి కావడం ఈ పరిణామాలన్నీ చూసినవారెవ్వరికైనా దేశంలో ఏమైనా అత్యయిక పరిస్థితి విధించారా? అన్న సందేహం కలగకమానదు. నిరంకుశ చర్యలు మోడీ సర్కార్‌కు కొత్తేమీ కాదు. అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించడమే పెద్ద నేరంగా భావించి ఎంతో మంది సామాజిక కార్యకర్తలను, మేధావులను, రచయితలను, కళాకారులను వేధించడమే గాక... స్టాన్ స్వామి లాంటి కురువృద్ధ సంఘ సేవకులను పొట్టన పెట్టుకుంది. మరోవైపు వినియోగదారుల సేవకు కట్టుబడి ఉన్నామంటూ గొప్పలు చెప్పే ప్రయివేటు విమానయాన సంస్థలు ప్రభుత్వ, కార్పొరేట్ పెద్దల మెప్పు కోసం ఎంతకైనా తెగిస్తాయనేందుకు పవన్ ఖేరా దించివేత ఘటన ఒక ఉదాహరణ.



పవన్ ఖేరా చేసిన నేరం... దేశ ద్రోహ నేరమేమీ కాదు. పోనీ ఆయన లిక్కర్ డాన్ విజయమాల్యా, వజ్రాల అక్రమ వ్యాపారి నీరవ్ మోడీ తరహాలో ప్రభుత్వ విత్త సంస్థలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను ఎగవేసి విదేశాలకు పరారవ్వడం లేదు. పవన్ ఖేరా చేసిన నేరమల్లా... బీజేపీ అండదండలతో ప్రపంచ కుబేరుడిగా అవతరిం చిన అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించడమే. భారత్‌లో ఖనిజ వనరులను, సౌర ఇంధన ప్రాజెక్టులను, నౌకాశ్రయాలను, విమా నాశ్రయాలను, ప్రభుత్వ ఆస్తులను అదానీకి కారు చౌకగా కట్టబెట్టడమే కాకుండా శ్రీలంక, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో తన పలుకుబడిని ఉపయోగించి మోడీ సర్కార్ అదానీకి అనేక ప్రాజెక్టులు వచ్చేలా చేసిందన్న విమర్శలు కొట్టి పారేయలేనివి. డొల్ల కంపెనీలతో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడటం, కృత్రిమంగా షేర్ల విలువ పెంచేయడం సహా అనేకానేక అక్రమాలకు అదానీ పాల్పడ్డారంటూ హిండెన్ బర్గ్ నివేదిక బయటపెట్టింది. దిగ్భ్రాంతిగొలిపే అనేక విషయాలతోపాటు అదానీ-మోడీ బంధం ఎంత బలోపేతమైనదో మరోమారు ఈ నివేదిక బట్టబయలు చేసింది. దీంతో మోడీ సర్కార్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. ఇంత అన్యాయమా అని ప్రతిపక్షాలు పార్లమెంటులో ప్రశ్నిస్తే సమాధానం లేదు. పైగా సభా ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ 11మంది ప్రతిపక్ష ఎంపీలపై విచారణకు ఆదేశించి వేధింపులకు గురి చేస్తున్నారు. తెలంగాణలో ఎక్కడో మూలన రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదంటూ కనిపెట్టి సదరు రేషన్ డీలరుపై ఒంటికాలిపై లేచిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అదానీ అక్రమాల బాగోతం చాలా సాధారణమైన అంశంగా కనిపించింది. అదంతా మార్కెట్ నియంత్రణ సంస్థలు, విత్తసంస్థలు చూసుకుంటాయంటూ ఆమె దాటవేశారంటే అదానీ సేవలో ఈ ప్రభుత్వం ఎంతగా మునిగితేలుతున్నదో అర్థమవుతుంది.

ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఘాటుగా విమర్శించారన్న ఆరోపణలకే కేసులు బనాయించేసి వేటాడివేటాడి విమానమెక్కుతున్న వ్యక్తిని కూడా దించేసి అరెస్టు చేస్తున్నారంటే అదానీ కోసం ఎంతకైనా తెగిస్తామనే సంకేతాన్ని మోడీ సర్కార్ పంపుతోందా అన్న సందేహం కలగకమానదు. ప్రభుత్వ విత్త సంస్థలను గుల్ల చేసి, ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా కాజేసిన వారు దేశభక్తులు! ఈ అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించేవారు దేశ ద్రోహులా?

వాస్తవానికి పవన్ ఖేరా కాంగ్రెస్‌లో దేశవ్యాప్తంగా పేరున్న నేత ఏమీ కాదు. ఆయనేమీ నిత్యం మోడీ సర్కార్‌పై పనిగట్టుకొని విమర్శలు గుప్పించే వ్యక్తీ కాదు. అయితే మోడీ సర్కార్‌కు, ఆయన నమ్మిన బంటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మకు కోపం తెప్పించిన అంశమల్లా అదానీ, మోడీ అనుబంధాన్ని ప్రశ్నించడమే. చిన్నప్పుడు ఛాయ్ అమ్ముకున్న అనుభవంతో ప్రభుత్వ సంస్థలను అదానీ లాంటి క్రోనీ కేపిటలిస్టులకు అమ్మేసి దేశ ప్రయోజనాలను కాపాడుతున్న మోడీ సర్కార్‌ను ప్రశ్నిస్తే చూస్తూ ఊరుకుంటామా? అన్నట్టుంది హేమంత్ ప్రభుత్వ తీరు. ప్రజాస్వామ్యానికి పాతర వేసే ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి. క్రోని కేపిటలిస్టులతో కలిసి పాలకులు సాగిస్తున్న నిరంకుశ దాడులను తిప్పికొట్టి, దేశ సంపదను పరిరక్షించాలంటే ప్రజా పోరాటాలే మార్గం.

అమెరికా పాలకవర్గాన్ని భయపెడుతున్న సోషలిజం

"అమెరికాలోని అనేక మంది జనం, ఐరోపా సోషలిస్టులు ప్రమాదకరంగా కమ్యూనిజానికి దగ్గర అవుతున్నారు. అమెరికా తరహా జీవనానికి ఒక ముప్పుగా మారుతున్నారు." అమెరికా పత్రిక అట్లాంటిక్ 1951 ఫిబ్రవరి సంచికలో ఐరోపాలో సోషలిజం అనే పేరుతో ప్రచురించిన ఒక వ్యాఖ్యానం పైవాక్యాలతో ప్రారంభమైంది. అదే ఫిబ్రవరి 2న(2023) అమెరికా ప్రజాప్రతినిధుల సభ (కాంగ్రెస్) సోషలిజం ఘోరాలను ఖండించే పేరుతో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించింది. సభలోని మొత్తం 219 రిపబ్లికన్ పార్టీ సభ్యులు, 109 మంది డెమోక్రటిక్ పార్టీ వారు దానికి అనుకూలంగా ఓటు వేశారు. డెమోక్రాట్లు 86మంది వ్యతిరేకించగా 14మంది సభలో ఉన్నా ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. వ్యతిరేకించిన వారిలో డెమోక్రటిక్ పార్టీకి చెందిన 86మందిలో అలెగ్జాండ్రియా ఒకాసియో కార్టెజ్, రషీదా లాయిబ్, గోరీ బుష్, ఇల్హాన్ ఒమర్ ఉన్నారు. వీరిని డెమోక్రటిక్ సోషలిస్టు పార్టీ బలపరిచింది. అక్కడి మీడియా కమ్యూనిస్టులు, సోషలిస్టులని చిత్రించి వారి మీద వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు గత ఎన్నికల్లో చూసింది. ఇల్హాన్ ఒమర్ గతంలో సామ్రాజ్యవాద, యూదు దురహంకారాన్ని విమర్శించి నందుకుగాను ఆమెను పార్లమెంటు విదేశీ వ్యవహారాల కమిటీ నుంచి తొలగించేంత వరకు రిపబ్లికన్ పార్టీ నిదురపోలేదు.



ఎం. కోటేశ్వరరావు

ప్రచ్ఛన్న యుద్ధంలో సోవియట్‌ను ఓడించాం, సోషలిస్టు వ్యవస్థలను కూల్చివేశాం, కమ్యూనిజానికి కాలం చెల్లింది, దాన్ని ఏడు నిలువుల లోతున పూడ్చిపెట్టాం అంటూ తమ భుజాలను తామే చరుచుకుంటూ అమెరికా, ఐరోపా, ప్రపంచంలోని యావత్తు కమ్యూనిస్టు వ్యతిరేకులు మూడు దశాబ్దాలనాడే పండగ చేసుకున్నారు. సోషలిజం జరిపిన ఘోరాలను ఖండించాలంటూ అమెరికా పార్లమెంటులో

ఉక్రెయిన్ వివాదానికి కారకులైన అమెరికా, ఐరోపా ధనిక దేశాలు ఇప్పుడు దాన్నుంచి గౌరవ ప్రదంగా బయటపడే దారి, పడాలనే చిత్తశుద్ధిలేక మరింత తీవ్రంగా మార్చేందుకు పూనుకున్నాయి. తటస్తంగా ఉన్న చైనా పుతిన్ మిలిటరీకి మారణాయుధాలు ఇచ్చేందుకు పూనుకున్నదని ప్రచారం మొదలు పెట్టింది. ప్రస్తుతం జి20 దేశాల బృందం అధ్యక్ష స్థానంలో ఉన్న మన దేశాన్ని తమ వెంట నడవాలని బ్లాక్‌మెయిల్ చేస్తోంది.

తీర్మానం ప్రవేశపెట్టాల్సిన అవసరం ఇప్పుడు ఏమొచ్చింది అన్నది ఆసక్తి కలిగించే అంశం. బ్రిటన్ నుంచి వెలువడే గార్డియన్ పత్రిక 2022 ఆగస్టు 25న "ప్రతివారూ ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తున్నారు: పెరిగిన యుగోస్లావియా బెంగ" అనే శీర్షికతో ఒక విశ్లేషణను ప్రచురించింది. యుగోస్లావియా సోషలిస్టు దేశ స్థాపకుడు మార్షల్ టిటో "ఐక్యత, సోదరత్వం" అనే నినాదం కింద భిన్నమైన తెగలు, మతాల వారితో ఐక్య దేశాన్ని స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడని, 1980 టిటో మరణం తరువాత తలెత్తిన జాతీయవాదంతో అది 1992 విచ్ఛిన్నానికి దారి తీసిందని ఆ పత్రిక పేర్కొన్నది. టిటో కాలంలో అనుసరించిన కొన్ని విధానాలు, వైఫల్యాలు వాటి మీద జనంలో తలెత్తిన అసంతృప్తి, దాన్ని ఆసరా చేసుకొని అమెరికా, ఐరోపా దేశాల గూఢచార సంస్థలు, క్రైస్తవమత పెద్దల కుమ్మక్కు, కుట్రలతో దాన్ని, ఇతర తూర్పు ఐరోపా దేశాల సోషలిస్టు వ్యవస్థలను కూల్చివేసిన చరిత్ర, దాన్ని రక్షించుకోవాలని జనం కూడా అనుకోకపోవటం మన కళ్ల ముందు జరిగిందే. ఆకాశంలో మబ్బులను చూసి చేతిలోని ముంతనీళ్లు పారబోసుకున్నట్లు ఆ దేశాల్లో పరిస్థితి తయారైంది. ఆకాశంలో కనిపించిన వెండి మబ్బులు వర్షించలేదు. పూర్వపు పెట్టుబడిదారీ వ్యవస్థను జనాల నెత్తిన రుద్దారు. దానికి తోడు యుద్ధాలు, అంతర్యుద్ధాలను బోనస్‌గా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మూడు దశాబ్దాల తరువాత గార్డియన్ పత్రిక 2022 ఆగస్టు 25న చేసిన విశ్లేషణలో ఉనికిలోలేని యుగోస్లావియా గురించి బెంగను, విచ్చిన్నం పట్ల విచారాన్ని వెల్లడించారని పేర్కొన్నది. విడిపోయిన సెర్బియాలో 81శాతం, బోస్నియాలో 77, తొలుత ఐరోపా సమాఖ్యలో చేరిన స్లోవేనియాలో 45, కొసావోలో పదిశాతం మంది విచ్ఛిన్నాన్ని తప్పుపట్టారని వెల్లడించింది. పూర్వపు సోషలిస్టు వ్యవస్థను వర్తమాన పెట్టుబడిదారీ విధానాన్ని పోల్చుకొని నిట్టూర్పులు విడిచేవారిని గురించి కూడా ఉటంకించింది. దీని అర్థం ఆ దేశాల్లో ఉన్నవారందరూ తిరిగి సోషలిజాన్ని కోరుకుంటున్నారని చెప్పలేం. పెట్టుబడిదారీ ప్రపంచం గురించి కన్న కలలు కల్లలవు తున్నప్పుడు ఏం చేయాలో తోచని స్థితిలో ఒక మధనం జరుగుతోంది. సోషలిజం పేరెత్తితే అణచి వేసేందుకు ప్రజాస్వామ్య ముసుగులో నిరంకుశ పాలకులు వారి కళ్ల ముందు ఉన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం, సోవియట్ బూచిని చూపి దశాబ్దాల పాటు అమెరికన్లను ఏమార్చిన పాలకులకు 1991 తరువాత అలాంటి తమ పౌరులను భయపెట్టేందుకు వెంటనే మరొక భూతం కనిపించకపోవటంతో ఉగ్రవాద ముప్పును ముందుకు తెచ్చారు. అదీ అంతగా పేలలేదు. ఈలోగా వారు ఊహించని పరిణామం మరొకటి జరిగింది. సోషలిస్టు చైనా పురోగమనం, దాని మీద అన్ని రకాల వినియోగ వస్తువులకు ఆధారపడటం అమెరికన్లలో కొత్త ఆలోచనకు తెరలేపింది. సోషలిస్టు దేశాల్లో అన్నింటికీ కరువే, ప్రభుత్వం కేటాయించిన మేరకు సరుకులు తీసుకోవాలి, దుకాణాలన్నీ ఖాళీ అని చేసిన ప్రచారాన్ని నమ్మిన వారిలో కొత్త ప్రశ్నలు. అదే నిజమైతే అమెరికా, ఐరోపా ధనిక దేశాలన్నింటికీ చైనా వస్తువులను ఎలా అందచేస్తున్నది. అక్కడ ఉపాధిని, ఆదాయాలను ఎలా పెంచుతున్నది అనే మధనం ప్రారంభమైంది. దానికి తోడు అమెరికాలో ఉపాధి తగ్గటం, నిజవేతనాలు పడిపోవటం వంటి అనుభవాలను చూసిన తరువాత మనకు పెట్టుబడిదారీ విధానం వలన ఉపయోగం ఏమిటి? చైనా, వియత్నాంలో ఉన్న సోషలిజమే మెరుగ్గా కనిపిస్తోంది కదా! అన్న సందేహాలు మొగ్గతొడిగాయి. దీనికి తోడు తమ పెరటి తోట అనుకున్న లాటిన్ అమెరికాలో తమ ప్రభుత్వం బలపరిచిన నియంతలందరూ మట్టికరిచారు. సక్రమంగా ఎన్నికలు జరిగిన చోట అమెరికాను వ్యతిరేకించే వామపక్షశక్తులు అనేక దేశాల్లో ఒకసారి కాదు, వరుసగా అధికారంలోకి రావటాన్ని కూడా అమెరికన్ పౌరులు, ముఖ్యంగా యువత గమనిస్తున్నది. సోషలిజం విఫలం అన్న ప్రచారానికి విలువలేదు గనుక పాలకులు దాన్ని వదలివేశారు. తమ జీవిత అనుభవాలను గమనించిన వారు సోషలిజం సంగతేమో గానీ పెట్టుబడిదారీ విధానం విఫలమైంది, అది మనకు పనికిరాదు అనే వైపుగా ఆలోచించటం ప్రారంభించారు. అనేక విశ్వవిద్యాలయాల్లో, పుస్తక దుకాణాల్లో మూలన పడేసిన కాపిటల్ తదితర మార్క్సిస్టు గ్రంథాల దుమ్ముదులిపినట్లు దశాబ్దాల క్రితమే వార్తలు వచ్చాయి. వరుసగా వచ్చిన ఆర్థిక మాంద్యాలకు పెట్టుబడిదారీ దేశాలు ప్రభావితమైనట్లుగా చైనాలో జరగకపోవటం కూడా వారిలో సోషలిజం పట్ల మక్కువను పెంచింది. చైనా తమకు పోటీదారుగా మారుతున్నదన్న అమెరికా నేతల ప్రకటనలూ వారిని ప్రభావితం చేస్తున్నాయి.

ఇదే తరుణంలో అమెరికా రాజకీయ వేదిక మీద బెర్నీ శాండర్స్ వంటి వారు డెమోక్రటిక్ సోషలిస్టు పార్టీని ప్రారంభించటం, అవును నేను సోషలిస్టునే అని ప్రకటించి మరీ సెనెట్‌కు గెలవటాన్ని చూసిన తరువాత ఇటీవలి కాలంలో మేమూ సోషలిస్టులమే అని చెప్పుకొనే యువత గణనీయంగా పెరిగింది. అమెరికా అధికార కేంద్రమైన కాపిటల్ హిల్ ప్రాంతం ఉన్న వార్డు నుంచి పెట్టుబడిదారుల కుంభస్థలం వంటి సియాటిల్ నగరంలో వరుసగా మూడు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన కమ్యూనిస్టు క్షమా సావంత్(49) అనే మహిళానేత ఇచ్చిన ఉత్తేజంతో పాటు, డెమోక్రటిక్ పార్టీ నుంచి కొంత మంది పురోగామివాదులుగా ఉన్న వారు అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నిక కావటం వంటి పరిణామాలు కూడా జరిగాయి. వారు కుహనా వామపక్ష వాదులు అంటూ వామపక్షం పేరుతో ఉన్న కొన్ని శక్తులు కార్పొరేట్ మీడియా



చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే అందుకున్నాయి. ఎవరు ఎలాంటి వారు అన్నది చరిత్ర చెబుతుంది. ఒక వేళ నిజంగానే కుహనాశక్తులు వామపక్షం ముసుగులో వస్తే అలాంటి వారిని గమనించలేనంత అవివేకంగా అమెరికా కార్మికవర్గం, యువత లేదు.

అందుకే పాలకపార్టీలు రెండూ కంగారు పడు తున్నాయి. లేకుంటే సోషలిజం ఘోరాలను ఖండించేపేరుతో రెండు పార్టీలు ఒకే తీర్మానాన్ని ఎందుకు బలపరుస్తాయి? కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని, అమెరికాకు తిరుగులేదు అని చేప్పే గొప్పలను నమ్మటానికి అమెరికన్లు సిద్ధంగా లేరు. తమ పక్కనే ఉన్న కమ్యూనిస్టు క్యూబాను అమెరికాతో పోల్చితే ఎలుక పిల్ల-డైనోసార్ వంటివి. అలాంటి క్యూబా దగ్గర అణ్వాయుధాలు లేవు, స్వంత క్షిపణులు లేవు. నిజానికి అమెరికా తలచుకుంటే ఒక్క నిమిషంలో క్యూబా దీవిని నామరూపాల్లేకుండా చేసే శక్తి ఉంది. అయినప్పటికీ మేము మీకెంత దూరమో మీరు కూడా మాకంతే దూరం అని ఫిడెల్ కాస్ట్రో నాయకత్వాన ఉన్న కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. కాస్ట్రో వారసులు ఇప్పటికీ దాన్నే కొనసాగిస్తున్నారు.

అమెరికా దిగువ సభ ఆమోదించిన కమ్యూనిస్టు వ్యతిరేక తీర్మానాన్ని ఎగువ సభ సెనెట్ ఆమోదించటం లాంఛనమే, తిరస్కరిస్తే చరిత్ర అవుతుంది. తీర్మానంలో ఏముందో చెప్పనవసరం లేదు. వెనెజులా, క్యూబా తదితర దేశాలపై విధించిన ఆంక్షలు, ఆర్థిక దిగ్బంధనం గురించి పల్లెత్తు మాటలేదు. అక్కడ జనం ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే అమెరికా పుణ్యమే అది. వ్యక్తిగత గౌరవార్హతల ప్రాతిపదిక మీద విశ్వాసం పునాదిగా అమెరికా ఏర్పడింది.

ప్రచ్ఛన్న యుద్ధం, సోవియట్ బూచిని చూపి దశాబ్దాల పాటు అమెరికన్లను ఏమార్చిన పాలకులకు 1991 తరువాత అలాంటి తమ పౌరులను భయపెట్టేందుకు వెంటనే మరొక భూతం కనిపించకపోవటంతో ఉగ్రవాద ముప్పును ముందుకు తెచ్చారు. అదీ అంతగా పేలలేదు. ఈలోగా వారు ఊహించని పరిణామం మరొకటి జరిగింది. సోషలిస్టు చైనా పురోగమనం, దాని మీద అన్ని రకాల వినియోగ వస్తువులకు ఆధారపడటం అమెరికన్లలో కొత్త ఆలోచనకు తెరలేపింది.

సామాహిక వ్యవస్థగా నిర్మితమయ్యే సోషలిజం దానికి పూర్తి వ్యతిరేకం అని దానిలో పేర్కొన్నారు. ఇది ఎప్పటి నుంచో పాడుతున్న పాచిపాట, దాన్ని అమెరికా నూతన తరం అంగీకరించటం లేదని ముందే చెప్పుకున్నాం. ఉక్రెయిన్ వివాదానికి కారకులైన అమెరికా, ఐరోపా ధనిక దేశాలు ఇప్పుడు దాన్నుంచి గౌరవ ప్రదంగా బయటపడే దారి, పడాలనే చిత్తశుద్ధిలేక మరింత తీవ్రంగా మార్చేందుకు పూనుకున్నాయి. తటస్తంగా ఉన్న చైనా పుతిన్ మిలిటరీకి మారణాయుధాలు ఇచ్చేందుకు పూనుకున్నదని ప్రచారం మొదలు పెట్టింది. ప్రస్తుతం జి20 దేశాల బృందం అధ్యక్ష స్థానంలో ఉన్న మన దేశాన్ని తమ వెంట నడవాలని బ్లాక్‌మెయిల్ చేస్తోంది.

ప్రతి ఏటా అమెరికాలోని కొన్ని సంస్థలు అభిప్రాయాలను సేకరిస్తాయి. వాటిలో సోషలిజం, పెట్టుబడిదారీ విధానాలను సమర్థించటం, వ్యతిరేకించటం గురించి కూడా ఉంటాయి. ఒక ఏడాది శాతాలు పెరగవచ్చు, తరగవచ్చు మొత్తం మీద గ్రాఫ్ ఎలా ఉందన్నదానినే పరిగణనలోకి తీసుకుంటే సోషలిజం పట్ల మక్కువ పెరుగుతోంది. అందుకే దాని మీద తప్పుడు ప్రచారం చేసేందుకు ఏకంగా పార్లమెంటునే వేదికగా ఎంచుకున్నారు. దేశంలో 3.4కోట్ల మందికి ఆహార భద్రత లేదు. వారిలో 90లక్షల మంది పిల్లలు ఉన్నారు. వారంతా ప్రభుత్వం లేదా దాన ధర్మాలు చేసే సంస్థలు జారీ చేసే ఆహార కూపన్లు (మన దేశంలో ఉచిత బియ్యం వంటివి) తీసుకుంటున్నారు. అద్దె ఇండ్లలో ఉంటున్న వారిలో 40శాతం మంది తమ వేతనాల్లో 30శాతం అద్దెకే వెచ్చిస్తున్నారు. ఇలాంటి అంశాలన్నీ సర్వేల మీద ప్రభావం చూపుతాయి. దిగజారుతున్న పరిస్థితులు తమ జనాన్ని మరింతగా సోషలిజం వైపు ఆకర్షిస్తాయి అన్నదాని కంటే పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే ధోరణులు పెరగటమే అమెరికా పాలకవర్గాన్ని ఎక్కువగా భయపెడుతున్నదంటే అతిశయోక్తి కాదు!

సెల్: 8331013288

గ్రామఫోన్‌లో పాటలు విన్నవారికి హెచ్‌ఎంవీ కంపెనీ పేరు తెలిసి ఉంటుంది. దానిమీద ఒక శునకరాజం బొమ్మ ఉంటుంది. దాని బ్రాండ్‌నేమ్ 'హిజ్ మాస్టర్స్ వాయిస్'. నేడు దేశంలో జరిగే పరిణామాలను చూస్తే ఆ పాత రీల్ కండ్లెదుట దర్శనమిస్తుంది. మీడియా ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉండాలని ప్రజల కోరిక. అప్పుడే నిజాలు వెలుగులోకి వస్తాయని, తద్వారా ప్రజా సమస్యలు ఎంతో కొంతైనా పరిష్కరించ బడతాయని ఆశాభావం. కానీ ప్రశ్నిం చాల్సిన మీడియా, జవాబుదారిగా ఉండాల్సిన సమాచారాన్ని మతసంస్థ, హిందూత్వ సర్కార్ కొనుగోలు చేస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? అలాంటిదే దేశంలో ఇటీవల జరిగింది. భారత్‌లో ప్రముఖ వార్తా సంస్థలు దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో (ఎఐఆర్)లను నడిపే ప్రసారభారతితో హిందుస్తాన్ సమాచార్ ఒప్పందం చేసుకుంది. ఇది ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వార్తా సంస్థ కావడం ఇక్కడ ఆలోచించాల్సిన అంశం. దీంతో ఒప్పందం కోసం అతిపెద్ద ప్రొఫెషనల్ న్యూస్ ఏజెన్సీ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పిటిఐ)తో సభ్యత్వాన్ని ప్రసార భారతి రద్దుచేసుకుంది. వాస్తవానికి 2017 నుంచి కూడా ప్రసారభారతికి 'మూల్యాంకన పద్ధతి'న ఉచితంగా హిందుస్తాన్ సమాచార్ వార్తలు అందిస్తుంది. అయితే ఈనెల 9న ఈ రెండు సంస్థలు మధ్య రూ.7.7 కోట్ల విలువైన అధికారిక ఒప్పందం కుదిరింది. రెండు సంవత్సరాల వ్యవధి కలిగిన ఈ అగ్రిమెంట్ 2025 మార్చిలో ముగుస్తుంది.

హిందుస్తాన్ సమాచార్‌ను 1948లో ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త ఎంఎస్ గోల్వాల్కర్, శివరామ్ శంకర్ ఆప్టే స్థాపించారు. ఇది 1986లో వచ్చిన సంక్షోభంతో మూతపడింది. అనంతరం వాజ్‌పేయ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయం 2002లో దీన్ని పునరుద్ధరించారు. కొంతకాలం నత్తనడకన సాగినప్పటికీ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం నుంచి వ్యాపార ప్రకటనలు విరివిగా లభించాయి. ఇప్పుడు జుండేవాలన్‌లో ఉన్న తన చిన్న కార్యాలయాన్ని నోయిడాలోని పెద్ద ఆఫీసుకు మార్చాలని కూడా యోచిస్తున్నది. హిందుస్తాన్ సమాచార్‌తో ప్రసార భారతిని అధికారికంగా చేర్చడం కోసం నరేంద్ర మోడీ



'హిజ్ మాస్టర్స్ వాయిస్'



ఎన్. అజయ్‌కుమార్
9490099140

నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా పిటిఐ, యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యుఎన్ఐ)తో చేదుగా వ్యవహరిస్తోంది. ఈ రెండు సంస్థలు నిటారు వార్తలు అందించడం, ప్రభుత్వానికి అనుకూల వార్తలు ఇవ్వక పోవడంతో మోడీ గుర్రుగానే ఉన్నారు. అయితే ఈ రెండు ఏజెన్సీలు అసమంజసమైన సబ్‌స్క్రిప్షన్ ఫీజులను వసూలు చేస్తున్నాయని, ఈ సంస్థల సేవలను రద్దు చేయాలని ప్రసారభారతిని కొన్నేళ్ల కిందటే కేంద్రం ఆదేశించింది.

2016లో పిటిఐ ప్రధాన సంపాదకులుగా ఎంకె రజ్దాన్ పదవీ కాలం ముగిసిన తరువాత ఆ స్థానంలో తమ చెప్పు చేతల్లో ఉండే వ్యక్తిని నియమించడం కోసం మోడీ ప్రభుత్వం లాబీయింగ్ జరిపినట్టు తెలుస్తోంది. అయితే పిటిఐ బోర్డు అవి పట్టించుకోకుండా ప్రముఖ జర్నలిస్టు విజరు జోషిని ఆ స్థానంలో నియమించింది. 2017లో మధ్య ఢిల్లీలో ఉన్న పిటిఐ భవనం నుంచి ప్రసారభారతి కార్యాలయం ఖాళీ చేసిన తరువాత ఈ రెండు సంస్థల మధ్య సత్సంబంధాలు తగ్గాయి. పిటిఐ అద్దె ఎక్కువగా వసూలు చేస్తుందని ఈ భవనాన్ని ప్రసార భారతి ఖాళీ చేసింది. అలాగే దేశ వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తుందని కూడా పిటిఐపై కేంద్రం ఆరోపణలు చేసింది. దేశంలోని చైనా రాయబారి, చైనాలోని భారత్ రాయబారితో పిటిఐ ఇంటర్వ్యూలు చేయడం కేంద్రానికి కోపం తెప్పించింది. ఈ పిటిఐ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌కు ప్రసారభారతి సీనియర్ అధికారి సమీర్‌కుమార్ లేఖ కూడా రాశారు. ఈవార్తలు భారత దేశ ప్రాదేశికతను బలహీన పరిచాయని ఆరోపించారు. దీన్ని సాకుగా చూపుతూ 2020 అక్టోబర్‌లో పిటిఐ సభ్యత్వాన్ని ప్రసారభారతి రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది.

సామాన్య ప్రజలకు అండగా ఉండే ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేయడం దేశసమాచార వ్యవస్థను అస్థిరపరచడమే. అధికారంలో ఉన్నవారు పత్రికలు, మీడియాలో వచ్చే కథనాలను పరిష్కరించి ప్రజలకు మేలు చేయాల్సిందిపోయి అనుకూలపు వార్తలు రాయడంలేదని ఆంక్షలు విధించడం, లొంగదీసుకునే ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికే 2002లో గుజరాత్ మారణ హోమానికి మోడీయే కారణమని బీబీసీ డాక్యుమెంటరీ విడుదల చేస్తే దాన్ని నిషేధించింది. కరోనా రావడానికి మోడీ అసమర్థతే కారణమని చెప్పిన దైనిక్‌భాస్కర్, భారత్ సమాచార్‌లపై ఐటీ దాడులు చేసింది. ఇలా ఎంతకాలం చేస్తారు? ప్రముఖ వార్త సంస్థ పిటిఐను తొలగించి, దాని స్థానంలో అంతగా తెలియని హిందుస్తాన్ సమాచార్‌తో ఒప్పందం కుదుర్చు కోవడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సానుకూల వార్తలను, కాషాయ వార్తలను ప్రచారం చేయడం కోసమే ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుందనేది స్పష్టం. మనకు అర్థం కావాల్సింది ఏంటంటే ఇకనుంచి దూరదర్శన్, ఆలిండియా రేడియోలో ప్రజలకు సంబంధించి వార్తలు కాకుండా ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, బీజేపీ వార్తలే కనిపించనున్నాయి. వినిపించనున్నాయి!

'హెచ్‌సియు' ఎన్నికల్లో మతోన్మాదాన్ని ఓడించిన ఎస్ఎఫ్ఐ కూటమి

దేశంలోని ప్రతిష్టాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియు)లో 2022-23 గుర్తింపు విద్యార్థి సంఘం ఎన్నికల్లో మతోన్మాద శక్తులను మట్టికరిపించి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వామపక్ష, సామాజిక శక్తుల కూటమి విజయం సాధించింది. జిఎస్‌కాస్ ప్యానెల్‌తో సహా ప్రధాన ఆఫీస్ బేరర్స్ పోస్టులను భారీ మెజా రిటీతో కైవసం చేసుకుంది. మూడున్నరేండ్ల తర్వాత సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన ఎన్నికల్లో విద్యార్థులు వామపక్ష కూటమి వైపు నిలవడం మంచి పరిణామం. దేశంలో నయా ఉదారవాద, ఫాసిస్టు పాలన నడుస్తున్న ఈ కాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ కూల్చుతున్న సమయంలో హెచ్‌సీయులో ఎస్ఎఫ్ఐ నేతృత్వంలోని కూటమి విజయం సమాజంలో ప్రగతిశీల శక్తులకు ఆశాజ్యోతిని అందించింది. ఈ కూటమికి హెచ్‌సియులో అన్ని వర్గాల విద్యార్థులు మనస్ఫూర్తిగా మద్దతును అందించారు. అన్ని పోస్టులకు సగటున ఈ కూటమి 600పైగా ఓట్ల మెజారిటీతో గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్(ఎ.ఎస్.ఎ), దళిత స్టూడెంట్స్ యూనియన్(డి.ఎస్.యు.) కలిపి ఎస్ఎఫ్ఐ క్యాంపస్ ప్రజాస్వామ్యం కాపాడడానికి ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్ విద్యార్థి విభాగం ఎబివిపిని ఓడించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ కూటమిలో అత్యంత ప్రగతిశీలమైన అభ్యర్థులు సామాజికంగా అట్టడుగున ఉన్న ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి ప్రాతినిధ్యానికి దించింది. యూనివర్సిటీ చరిత్రలోనే ఇద్దరు దళిత క్వీర్ వ్యక్తులను అధ్యక్షుడు(ప్రజ్వల్ గైక్వాడ్), జిఎస్ కాస్ (పిజీ) ప్రతినిధి (హృతిక్ లక్ష్మణ్ లలన్)లు ఈ కూటమిలో ప్రధాన పోస్టుల్లో పోటీలో నిలిపింది. యూనివర్సిటీ చరిత్రలోనే మొట్ట మొదటి మహిళ జనరల్ సెక్రటరీగా ఎస్ఎఫ్ఐ నుంచి కృపా మరియా జార్జ్ ఎన్నికవడం సంతోషం చాల్సిన అంశం.



టి. నాగరాజు
9490098292

ఎస్ఎఫ్ఐ, ఎబివిపి కూటముల మధ్యే ప్రధాన పోటీ..

హెచ్‌సియు ఎన్నికల్లో ఈ సారిమొత్తం నాలుగు ప్యానెల్స్ పోటీలో ఉన్న ప్రధాన పోటీలో ఎస్ఎఫ్ఐ, ఎబివిపి కూటమిల మధ్యనే జరిగింది.ప్రధానంగా ఎన్నికల బరిలో "ఎస్ఎఫ్ఐ, ఎ.ఎస్.ఎ,డి.ఎస్.యు" ఒక కూటమిగా నిలిచింది. ఎబివిపి, అదర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్(ఓబిసిఎఫ్)-సేవాలాల్ విద్యార్థిదళ్(ఎస్.ఎల్.వి.డి) ఒక కూటమిగా ఏర్పడింది. బిఎస్ఎఫ్, ఎన్.ఎస్.యు.ఐ, ట్రైబల్ స్టూడెంట్స్ ఫ్రంట్, ముస్లిం స్టూడెంట్స్ ఫెడరేషన్, ఎస్.ఐ.ఓ. కలిపి అలయెన్స్ ఫర్ సోషల్ డెమోక్రటిక్(ఎఎస్డీ) ఒక కూటమిగా పోటీలో ఉంది. ఎఐఎస్ఎ, వైఐఎస్ఎస్‌లు అధ్యక్ష, సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్ష, స్థానాలకు ఒక కూటమిగా పోటీలో నిలిచాయి. మొత్తం యూనివర్సిటీలో 5133 ఓట్లకు గాను 3925



ఓట్లు పోలయ్యాయి. మొత్తం 76శాతం ఓటింగ్ జరిగింది. ఇందులో ప్రధానమైన అన్ని పోస్టులు ఎస్ ఎఫ్ఐ కూటమి సొంతం చేసుకుంది.

అడ్మినిస్ట్రేషన్ ఆటంకాలు

గతంలో నిర్వహించిన ఎన్నికల్లోనూ ఎస్ఎఫ్ఐ విజయం సాధించింది. ఆ కార్యకలాపాల నివేదికను యూనివర్సిటీ జనరల్ బాడీ మీటింగ్(యుజీబిఎం) ద్వారా విద్యార్థులకు వివరించాలి. అత్యంత ముఖ్యమైన ఈ సమా వేశాన్ని యూనియన్ అధ్యక్షుడు అభిషేక్ రిపోర్ట్ ప్రవేశ పెట్టకుండా ఎబివిపి అడ్డుకుంది. ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై, స్టూడెంట్స్ యూనియన్‌పై భౌతిక దాడులు చేయాలని అరాచకం సృష్టించింది. యుజీబిఎం జరగ కుండా హంగామా చేసింది. అయినా విద్యార్థులు ఎబివిపికి వ్యతిరేకంగా నిలబడి యుజీబిఎం నిర్వహించారు. అడ్డు కోవాల్సిన అడ్మిని స్ట్రేషన్ కూడా ఎబివిపి చెప్పినట్లు తలొగ్గాల్సి వచ్చింది. మొదటి సంవత్సరం విద్యార్థులు తమ సెమి స్టర్ పరీక్షలు పూర్తి చేసుకుని సెలవులకు వెళ్లారు. ఎన్నికల తేదీని పొడగించండని అని పది విద్యార్థి సంఘాలు సమావేశమై (ఎబివిపి మినహా) విన్నవించినా అడ్మినిస్ట్రేషన్ కాషాయ సంఘానికి అనుకూలంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమై నోటిఫికేషన్ ఇచ్చింది. కొంత మంది నూతన విద్యార్థులు ఓటును వినియోగించుకోకుండా ఎన్నికల కమిషన్ ఎబివిపికి సాధనంగా మారి బలవంతంగా ఎన్నికలను ప్రయోగించింది. ఒకే రోజులో నామినేషన్లు వేయడానికి గడువు, మరు సటిరోజు ఉపసంహరణ, మరో మూడురోజులు ప్రచారానికి మాత్రమే అవకాశం కల్పించింది. ఎబివిపి క్యాంపెయిన్‌కు విద్యార్థులు హాజరుకావాలని మెయిల్స్ పంపింది. ఎన్నికల నిబంధనలలో ర్యాలీలు నిషేధం ఉన్నప్పటికీ ఎబివిపికి ముందురోజు ర్యాలీకి అనుమతి ఇచ్చింది. ఈ అన్ని సందర్భాలలో ఎబివిపికి అనుకూలంగా ఎస్ఎఫ్ఐ కూటమికి వ్యతి రేకంగా ఎన్నికల కమిషన్ పక్షపాతం చూపింది. పోలింగ్ జరిగిన రాత్రి కూడా కూటమి పోస్టర్లు చించడమే కాకుండా మద్యం తాగి ఎబివిపి నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై దాడులకు పాల్పడారు. వారికి వారే గాయాలు చేసుకుని పైగా ఓట్లు వేయలేదని ఎస్ఎఫ్ఐ నాయకులే తమపై దాడి చేశారని తప్పుడు ఆరోపణలు చేశారు. అడ్మిన్, ఎబివిపి ఎన్ని దాడులు చేసినా కూటమి నాయకులు బలంగా నిలబడి

ఎస్ఎఫ్ఐ కూటమిని గెలిపించిన విద్యార్థులు తాము ఫాసిస్టు మూకల నుండి క్యాంపస్‌ను రక్షించు కుంటామనే సంకేతాలు పంపారు. దీనికి వామపక్ష, ప్రజాస్వామ, సామాజిక కూటమికి నాయకత్వం అప్పగిస్తున్నామని ఓటుతో చెప్పారు. నూతన విద్యావిధానం ద్వారా విద్యను సరుకుగా మార్చడం, మతో న్మాద భావాలను చొప్పించే వారికి ఇక్కడ స్థానం లేదని హెచ్‌సియు విద్యార్థులు నిరూపించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ పోరాటం చేశారు. తిరుగులేని ఎన్నికల ఫలితాల ద్వారా ఎస్ఎఫ్ఐ కూటమిని గెలిపించిన విద్యార్థులు తాము ఫాసిస్టు మూకల నుండి క్యాంపస్‌ను రక్షించు కుంటామనే సంకేతాలు పంపారు. దీనికి వామపక్ష, ప్రజాస్వామ, సామాజిక కూటమికి నాయకత్వం అప్పగిస్తున్నామని ఓటుతో చెప్పారు. నూతన విద్యావిధానం ద్వారా విద్యను సరుకుగా మార్చడం, మతో న్మాద భావాలను చొప్పించే వారికి ఇక్కడ స్థానం లేదని హెచ్‌సియు విద్యార్థులు నిరూపించారు. వారు నమ్మకంతో ఎస్ఎఫ్ఐ కూటమి మీద పెట్టిన బాధ్యతను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. పదవుల్లో ఉన్నా లేకున్నా యూనివర్సిటీ సమస్యలపై నిరంతరం పోరాడుతాం. అసమాన విజయాన్ని అందించిన విద్యార్థిలోకానికి జేజేలు.



అన్నింటా సగం కావాలి

ప్రతి ఏడాదిలాగే ఈ ఏడూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వచ్చి మన ముంగిట వాలబోతోంది. ఇది డిజిటల్ యుగం కదా.. డిజిటల్ టెక్నాలజీలో జగం పరుగులు పెడుతున్నది. మానవ అభివృద్ధి అవకాశాలతో పాటు ఎన్నో సవాళ్లు ఈ సాంకేతిక విప్లవంలో మనం ఎదుర్కోవలసి ఉంది. ముఖ్యంగా సమాజంలో వేళ్లూనికుపోయిన లైంగిక అసమానతల వల్ల. ఈ క్రమంలో ప్రతి ఏడాది ఒక థీమ్/నినాదంతో ఇచ్చే ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి "లింగ సమానత్వం కోసం డిజిటల్ ఇన్నోవేషన్, సాంకేతికత" తో ముందుకొచ్చింది. ఇప్పటికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించి 113 ఏండ్లయింది. అసలు ఆ కథ కమామీషు ఏంటో చూద్దాం.



మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రాజకీయ విజయాలను సెలబ్రేట్ చేసుకుంటూ లింగ సమానత్వం కోసం అవగాహన పెంచుకోవడం కోసం మహిళలు ప్రదర్శనలు చేయడం, సమావేశాలు నిర్వహించుకోవడం మహిళల విజయాలను సెలబ్రేట్ చేసుకోవడం ఈ సందర్భంగా జరుగుతున్నది. ఆకుపచ్చ, ఊదా తెలుపు రంగులు మహిళాదినోత్సవం రంగులు. ఉదారంగు న్యాయం, గౌరవం సూచిస్తుంది. ఆకుపచ్చ ఆశను సూచిస్తే, తెలుపు స్వచ్ఛతను సూచిస్తాయి

సమ్మెకు సైరన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి బీజం 1908లో పడింది. అమెరికాలో పరిశ్రమలలో పని చేసే మహిళలు వెట్టిచాకిరిలో మగ్గిపోయేవారు. దాదాపు 18 గంటలు పనిచేయాల్సి వచ్చేది. కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడేవారు. అమానుషమైన అణచివేత, వివక్ష ఎదుర్కొనే ఆ సమయంలో న్యూయార్క్‌లో వస్త్ర పరిశ్రమలో పనిచేసే మహిళలు శ్రమదోపిడీ, వివక్షకు వ్యతిరేకంగా, మెరుగైన జీవితం కోసం, ఓటు వంటి తమ హక్కుల కోసం న్యూయార్క్ సిటీ లో 15 వేల మందితో ప్రదర్శన చేశారు. న్యాయమైన హక్కుల కోసం సమ్మెకు సైరన్ ఊదారు. యాజమాన్యంపై పోరాటం మొదలు పెట్టారు. తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలపడ్డారు. ప్రాణాలు కోల్పోయారు. వారి అసమాన త్యాగాల ఫలితంగా రోజుకు ఎనిమిది గంటల పని, వేతన పెంపుదల, టాయిలెట్ వంటి కనీస సౌకర్యాలు పెంపు, కొన్ని హక్కులు సాధించుకున్నారు

క్లారా జెట్కిన్ ఆలోచనతో

అమెరికాలోని సోషలిస్టు పార్టీ ఆఫ్ అమెరికా 1909లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. మహిళలకు ఓటు హక్కు కోసం ప్రచారంలోకి తెచ్చింది. ఆ సందర్భంగా అమెరికా అంతటా ఎన్నో సమావేశాలు జరిగాయి. 1910లో డెన్మార్క్‌లోని కోపెన్ హెగెన్ లో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ విమెన్" అనే సదస్సు క్లారా జెట్కిన్ అనే కార్యకర్త ఆలోచనతో జరిగింది. అప్పుడు ఆ సదస్సులో 17 దేశాల నుంచి వచ్చిన 100 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళల హక్కులు, సార్వత్రిక ఓటు హక్కు కోసం ఉద్యమానికి మద్దతుగా ఏడాదిలో ఒక రోజును మహిళా దినంగా పాటించాలని క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు.

ప్రతి ఏటా ఒక థీమ్‌తో

1911 లో డెన్మార్క్, ఆస్ట్రియా, జర్మనీ , స్విట్జర్లాండ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం తొలిగా జరిగింది. 1917లో రష్యన్ విప్లవానికి నాంది అయిన "ఆహారం - శాంతి" మహిళా వస్త్ర కార్మికుల ప్రదర్శన జరిగింది. మహిళల ఓటు హక్కు ఉద్యమం విజయవంతం అయినా తర్వాత కొంత స్తబ్దత ఏర్పడింది. కమ్యూనిస్ట్ దేశాలు మాత్రమే మహిళా దినోత్సవం జరుపుకున్నాయి. 1960లలో స్త్రీవాద ఉద్యమాలు మొదలయ్యాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మహిళల సమస్యలు అడ్రస్ చేస్తూ హక్కులు ప్రోత్సహించడానికి దీన్ని ఒక సందర్భంగా తీసుకున్నది ఐక్యరాజ్య సమితి. 1975 నుంచి ఐక్యరాజ్య సమితి మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ప్రారంభించింది. 1975 జూన్ జులైలో మొదటి సారి యుఎన్ వరల్డ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఫలితంగా కార్యాచరణ ప్రణాళిక, పర్యవేక్షక యంత్రాంగాల ఏర్పాటుకు దారితీసిన ప్రకటన జరిగింది. మహిళల కోసం ఐక్యరాజ్య సమితి అభివృద్ధి నిధి కూడా ఏర్పడింది. 1996 నుంచి ప్రతి ఏటా ఒక థీమ్‌తో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.

మార్చి 8నే ఎందుకు జరుపుకోవాలి?

1917లో "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ రష్యాలోని మహిళలు సమ్మెకు దిగారు. ఆహారపు కొరత, పేద జీవన పరిస్థితులు, మొదటి ప్రపంచ యుద్ధానికి నిరసనగా వారి సమ్మె కొనసాగింది. అది జార్ నికోలస్2 పదవి విరమణకు దారితీసింది. తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం మహిళలకు ఓటు హక్కు మంజూరు చేసింది. అధిక దేశాల్లో అమలులో ఉన్న క్యాలెండర్ (గ్రిగోరియన్ క్యాలెండర్) ప్రకారం మహిళలు సమ్మెకు దిగిన రోజు మార్చి 8. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. మహిళల హక్కులను గౌరవిస్తూ వారిని ప్రోత్సహిస్తూ ఈ సందర్భంగా చాలా దేశాలు మార్చి 8న జాతీయ సెలవు దినంగా ప్రకటించాయి. ప్రతిఏటా మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా పండుగ చేసుకుంటున్నాం కానీ చేరవలసిన దూరం చాలా ఉన్నది.



సమ భాగస్వామ్యం లేదు

ప్రతి చోట మహిళలుపై బాలికలపై అన్ని రకాల వివక్ష కొనసాగుతూనే ఉంది. హింస పెరిగిపోతూనే ఉంది. బాల్యవివాహాలు పూర్తిగా పోలేదు. రాజకీయ ఆర్థిక ప్రజాజీవితాల్లో నిర్ణయాధికారం అన్ని స్థాయిల్లో మహిళలకు సమ భాగస్వామ్యం, సమాన అవకాశాలు చిటారుకొమ్మనే ఉన్నాయి. కుటుంబంలోనూ సమ భాగస్వామ్యం లేదు. ఇంటి పనికి విలువ లేదు. దాన్ని విలువైనదిగా పరిగణించరు. లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం, పునరుత్పత్తి హక్కులు అన్నింటా వెనుకబాటే.

ఇంతకీ మనమెక్కడున్నాం?

ప్రపంచంలో మన మహిళ ఎక్కడ ఉంది అని చూసుకుంటే... 146 దేశాల్లో 135 స్థానంలో భారతీయ మహిళ ఉందని గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2022లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (WEF) చెబుతుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 27 శాతం బాలికలకు 18 ఏండ్లలోపు పెళ్లి జరిగిపోతున్నది. అనధికార ఉపాధిరంగంలో పురుషులు 57. 5 శతం ఉంటే మహిళలు 27.7 శాతం ఉన్నారు. పురుషులు 82 శాతం సంపాదిస్తే మహిళల సంపాదన 18 శాతం మాత్రమే. మహిళల సంపాదన, మహిళల పొదుపు పురుషులు 68 సంపాదిస్తేమహిళలు 32 శాతం. ప్రపంచ వ్యాప్తంగా పురుషులకంటే మహిళలు 23శాతం తక్కువ సంపాదిస్తున్నారు. 26శాతం మాత్రమే పార్లమెంటులో ఉన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు లైంగిక హింసకు గురవుతున్నారు. మన దేశంలో 542 కి 78 మహిళలు అంటే 15శాతం లోపే, రాజ్యసభలో 13శాతం లోపే ఉన్నారు.

ప్రవేశం పరిమితమే...

మన రాజ్యాంగం, అందులోని చట్టాలు, హక్కులు ఘనంగానే కనిపిస్తాయి. కానీ మన వెనుకబాటుకు కారణం ఏంటి అని చూస్తే పితృస్వామిక భావజాలమేనని చెప్పక తప్పదు. ఇప్పటికీ మహిళలను ఇంటికే పరిమితం చేయడం వల్ల వారి శక్తి ఉత్పాదక శక్తిగా కనిపించడం లేదు. వారు విద్యకు, సాధికారతకు, సమాన హక్కులు, అవకాశాలకు దూరమే. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రవేశం పరిమితమే. భ్రూణ హత్యలు, వరకట్న హత్యలు, లైంగిక హింస ఎక్కువ. రక్షణ కరువు. అన్నింటా పురోగతి సాధించాల్సిన మహిళా వెనుకబాటులోనే వుంది. స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం, భాగస్వామ్యం కోసం పోరాటం తప్పడం లేదు.

అందనంత దూరంలో ఉన్నాం

ఈ డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా 37శాతం మహిళలు ఇంటర్నెట్ వాడడం లేదు. ఇక మనదేశంలో చూస్తే ఇంటర్నెట్ వాడకం దారుల్లో మూడింట ఒక వంతు మాత్రమే మహిళలు. ప్రతిదీ డిజిటల్ ప్రక్రియ ద్వారా జరుగుతున్నటికీ, భవిష్యత్తు అంతా డిజిటల్ సాంకేతికత ఆవిష్కరణలే పెరిగినప్పటికీ మహిళలు అత్యాధునిక డిజిటల్ నైపుణ్యాలకు అందనంత దూరంలోనే ఉన్నారు. ఈ పరిస్థితికి కారణం అన్ని రంగాలలో వెనుకబాటుకు కారణమైనట్లు ఇక్కడ కూడా.. లైంగిక అసమానతలు, వివక్ష ప్రధాన కారణం. మహిళలు పోరాటాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలు కోల్పోయే పరిస్థితులు ఉన్న వ్యవస్థలో బతుకుతున్నాం. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంకేతిక, సాంస్కృతిక అసమానతలలో కొట్టుమిట్టాడే మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో అత్యాధునిక సాంకేతికత లింగ సమానత్వం ఎంత వరకు సాధిస్తామో.. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ఆవిష్కరణలు ఏమి చేస్తామో..? ఆకాశంలో సగం.. అవనిలో సగం.. అన్నింటా సమం కావాలి.

వి. శాంతి ప్రబోధ

ఆరోగ్యానికి ఎంతో మేలు

కొబ్బరి నీళ్లలోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అందుకు కొబ్బరినీటిలోని పోషకాలే ప్రధాన కారణం. అయితే కొబ్బరి నీటితో కలిగే ప్రయోజనాలు వేసవి కాలంలో మరింతగా పెరుగుతాయి. మండుతున్న ఎండలలో చర్మ సంరక్షణతో పాటు ఆరోగ్య సమస్యలను అధిగమించడంలో కొబ్బరి నీళ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇప్పుడిప్పుడే ఎండలు ప్రారంభమయ్యాయి. ఈ మండుతున్న ఎండల ధాటి నుంచి మనల్ని మనం కాపాడుకోకపోతే అనేక రకాల ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సంబంధింతన వ్యాధుల బారిన పడే ప్రమాదం కూడా ఉంది. ఈ నేపథ్యంలో కొబ్బరి నీళ్ల మనకు ఎంతగానో ఉపకరిస్తాయి.

- వేసవిలో అతి పెద్ద సమస్య డీహైడ్రేషన్.. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే.. రోజూ ఉదయాన్నే ఒక గ్లాసు కొబ్బరినీళ్లు తాగడం వల్ల రోజంతా హైడ్రేట్‌గా ఉంటుంది.



- వేసవిలో డీహైడ్రేషన్ వల్ల చర్మం, జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. వీటి సంరక్షణలో కూడా కొబ్బరి నీరు గొప్పగా పనిచేస్తుంది. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ, డీహైడ్రేషన్ ప్రమాదం కూడా పెరుగుతుంది.
- కొబ్బరి నీళ్ల తాగడం వల్ల మధు మేహంతో బాధపడుతోన్న వారికి ఎలాంటి ప్రమాదం లేదని నిపుణులు చెబుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే కొబ్బరి నీళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో కొబ్బరి నీళ్ల కీలక పాత్ర పోషిస్తాయి.
- వేడి వల్ల జీర్ణ సమస్యలు తీవ్రమవుతాయి. మీరు కూడా గ్యాస్, గుండెల్లో మంటతో బాధపడుతుంటే.. క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్ల తాగండి. అసిడిటీ సమస్యను దూరం చేయడంలో కొబ్బరి నీరు చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.
- కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్స్, పొటాషియం ఉంటాయి. ఇవి గుండె సంరక్షణలో సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినీళ్ల తాగవచ్చని సూచిస్తున్నారు పరిశోధకులు.
- కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా కొబ్బరి నీళ్ల తాగవచ్చు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు సాయంత్రం పూట కొబ్బరినీళ్లను తాగితే.. అందులోని పోషకాలు రాత్రంతా శరీరానికి అవసరమైన శక్తిని అందజేస్తుంది. తద్వారా శరీరానికి, ఆరోగ్యానికి మేలు చేస్తుంది.
- యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ రాకుండా ఉండాలంటే కొబ్బరి నీళ్ల తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రం ద్వారా శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.
- ఆర్థరైటిస్, శరీర నొప్పితో బాధపడుతుంటే, ఈ సాంప్రదాయ ఔషధం తాగడం వల్ల మీ పరిస్థితి మెరుగుపడుతుంది. కొబ్బరి పొట్టులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థరైటిస్ వల్ల వచ్చే వాపు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

జీవనోపాధిపై కేంద్రం దాడి

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో మంగళవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, అసమానతలతో పాటు, కేంద్రం తన విధానాలతో ప్రజల జీవనోపాధిపై నిరంతరం దాడులు చేస్తున్నదనీ, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉందన్నారు. ప్రయివేటీకరణ పేరుతో ప్రజల సొత్తుగా ఉన్న ప్రభుత్వ ఆస్తులను కొందరికి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి బడా పెట్టుబడిదారుల లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయడం, ప్రజా ఆస్తులను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం వల్ల కరోనా మహమ్మారి తరువాత కూడా దేశంలో ట్రిలియనీర్ల సంఖ్య పెరుగుతున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం అభివృద్ధి కొలమానం చెబుతున్నది ఇదేనని ఎద్దేవా చేశారు. మరోవైపు గత రెండేండ్లలో 23 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువకు వెళ్లిపోయారని పేర్కొన్నారు.

ధనికులు, పేదల మధ్య అంతరం పెరుగుతున్నదని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచకుండా ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టలేమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పెట్టుబడులను పెంచకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదన్నారు. ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు, మందులపై జీఎస్టీ విధించి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని తెలిపారు. చౌకగా ఇస్తున్న రేషన్‌ను కూడా ఈ బడ్జెట్‌లో తీసేశారని, సబ్సిడీలకు కోత విధించారని విమర్శించారు. ఉపాధి హామీకి నిధులు తగ్గించారనీ, ఎరువుల సబ్సిడీకి కోత విధించారని అన్నారు. దీనివల్ల రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలపై ప్రభావం పడుతున్నదని తెలిపారు. మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించడం ద్వారా పెరుగుతున్న సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై వీధుల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వామపక్షాలతో పాటు ఇతర ప్రజాతంత్ర శక్తులు ఏకమై బీజేపీని ఓడించాలని, ఇదే నేటి దేశభక్తి అని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీతో పాటు ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆశా శర్మ, సాహబా ఫరూఖీ, సుబీర్ బెనర్జీ ప్రసంగించగా, అనురాగ్ సక్సేనా అధ్యక్షత వహించారు.

నేడు కామారెడ్డిజిల్లాలో సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో సీఎం స్వయంగా పాల్గొంటారు. అనంతరం ఇక్కడే ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు హాజరవుతారు. బ్రహ్మోత్సవంలో పాల్గొన్న అనంతరం బాన్సువాడ నుంచి సీఎం బయలుదేరి మధ్యాహ్నం 2.15 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని సీఎంవో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దాదాపు రెండున్న గంటల పాటు సీఎం పర్యటన కొనసాగనున్నది. ఈ నేపథ్యంలో బాన్సువాడ పట్టణంతో పాటు, ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను సీఎం ప్రత్యేక వ్యక్తిగత రక్షణ బందం, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. కతజ్ఞత సభ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు వేదికను సిద్ధం చేస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవాది అభిషేక్ సింఘ్వీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సీబీఐ అరెస్టును సవాల్ చేయాలనుకుంటే హైకోర్టుకు వెళ్లాలని సూచించింది.

ఆకలి మంటల పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. దేశంలో ప్రతి వంద మంది మహిళల్లో 50 మంది రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు వస్తున్న జబ్బులన్నీ పాలకుల విధానపరమైన లోపాలవల్లనేనని చెప్పారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇస్తే ఆ కుటుంబం కాస్త పండ్లు, బలమైన పౌష్టికాహారం తీసుకునే వెసులుబాటు ఉంటుందనీ, ఫలితంగా ఆ కుటుంబంలో అనారోగ్యాలపాలయ్యే వారి సంఖ్య తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెప్పారు. పది మంది కార్మికులు పనిచేస్తేనే పీఎఫ్ ఇవ్వాలని చట్టాలు చెబుతుంటే ..రాష్ట్రంలో 50 వేలమందికిపైగా పనిచేస్తున్న జీపీ కార్మికులకు పీఎఫ్ ఎందుకివ్వరని ప్రశ్నించారు. కార్మికుల హక్కులను హరించే కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీతో తాను చేసే యుద్ధంతో ప్రతిఒక్కరూ కలిసిరావాలనీ సీఎం కేసీఆర్ అంటున్నాడు సరే...జీతాల్లేకుండా, సరైన ఆహారం తీసుకోలేని స్థితిలో పంచాయతీ కార్మికులు ఎలా రాగలుగుతారని ప్రశ్నించారు. తక్షణమే వారిని పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇస్తే వారికి బూస్ట్ ఇచ్చినట్టు అవుతుందనీ, మీరు చేసే యుద్ధంలో వారూ కలిసొస్తారని సీఎం కేసీఆర్‌కు సూచించారు. బంగారు తెలంగాణ కాదు కార్మికులకు బుక్కెడు బువ్వ పెట్టే తెలంగాణను నిర్మించాలని కోరారు.

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు మాట్లాడుతూ...ఆరేడు మంది పనిచేస్తే నలుగురికి జీతాలిచ్చి వాటినే పంచుకోవాలని చెప్పటం దుర్మార్గమని విమర్శించారు. మహనీయుల విగ్రహాలు పెడితే సరిపోదనీ, అట్టడుగు సామాజిక తరగతులకు చెందిన పంచాయతీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించి జీవితాలు మెరుగుపర్చితేనే సామాజిక న్యాయం దక్కుతుందని అన్నారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఎర్రజెండా ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ...ఎర్రటెండలో కాళ్లకు బొగ్గలొచ్చినా...నీరసపడ్డా...ఆగకుండా నడిచింది మేమయితే...మమ్ముల్ని నడిపించింది ముమ్మాటికీ పంచాయతీ కార్మికులేనని నొక్కి చెప్పారు. ఏడెనిమిది నెలల నుంచి జీతాలివ్వకుంటే పంచాయతీ కార్మికులు ఎలా బతుకుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 12,700 జీతం పంచాయతీ కార్మికులకు ఎక్కడ ఇస్తున్నారో చూపెట్టాలని మంత్రి ఎర్రబెల్లికి సవాల్ విసిరారు. ఇచ్చే రూ.8,500 జీతాన్ని ఇద్దరు, ముగ్గురు కార్మికులను పంచుకోవాలని చెబుతున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఇస్తున్నట్టుగా లక్షలకు లక్షల జీతం అవసరం లేదనీ, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అడుగుతున్నామని చెప్పారు. ఇలా అడగటం కూడా నేరమేనన్నట్టుగా పాలకులు చూడటం దారుణమని పేర్కొన్నారు. కార్మికులకు భారంగా మారిన, చావులకు కారణమవుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో ఓ పంచాయతీ కార్మికుడు కాలు పోగొట్టుకుని వైద్యం కోసం ఏడు లక్షలు ఖర్చు చేస్తే సర్కారు నయా పైసా సాయం చేయని తీరును ఎండగట్టారు. కార్మికులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ లోపే పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, లేనిపక్షంలో పంచాయతీ కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటం చేస్తామని ప్రకటించారు.

ఈ సభకు పాదయాత్ర బృంద సభ్యుడు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గ్యార పాండు అధ్యక్షత వహించారు. ఈ సభలో పాదయాత్ర బృంద సభ్యులు, ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, ఇతర బృంద సభ్యులు గణపతిరెడ్డి, వినోద్, మహేశ్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సుధాకర్, యాత్ర కో-ఆర్డినేటర్ జె.వెంకటేశ్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, పి.జయలక్ష్మి, జె.మల్లిఖార్జున్, కె.ఈశ్వర్‌రావు, బి.మధు, రాష్ట్ర కార్యదర్శులు పి.శ్రీకాంత్, కె.రమేశ్, టీయూ సోషల్‌మీడియా ఇన్‌చార్జి యాటల సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా రాకేశ్ మాస్టార్

పాదయాత్ర ముగింపు సభకు ప్రముఖ డ్యాన్స్‌మాస్టర్ రాకేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గాయకులు ఆనంద్, చంద్రమౌళి నేతృత్వంలో ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన..'కార్మికులకు అండగా సీఐటీయూ జెండా..' పాటకు రాకేశ్ మాస్టర్ స్టెప్పులు వేసి అలరించారు. తన పదునైన వాగ్ధాటితో 'పదండి ముందుకు పదండి ముందుకు పంచాయతీ కార్మికులరా పదండి ముందుకు' అంటూ ఉత్తేజపర్చారు. గుక్కతిప్పుకోకుండా రైతులు, కార్మికుల శ్రమ విడమర్చి చెప్పడంతో అందరూ ఫిదా అయిపోయారు. సభాప్రాంగణం చప్పట్లతో మారుమోగిపోయింది.

పడిపోయిన ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ!

2022లో 8.8శాతం తగ్గుదల : ఆంగ్ల దినపత్రిక కథనం

- 2018-22 మధ్య కేంద్ర నియామకాలు 5.52లక్షలు
- రాష్ట్రాల్లో 24 లక్షల ఉద్యోగాల కల్పన



న్యూఢిల్లీ : క్రితం ఏడాదితో పోల్చితే 2022లో దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాల కల్పన గణనీయంగా తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగ కల్పన 2022లో 8.8శాతం తగ్గుదల నమోదైందని ఒక ఆంగ్ల దినపత్రిక వార్తా కథనం పేర్కొంది. దేశవ్యాప్తంగా ఎక్కడైనా..ప్రభుత్వ ఉద్యోగ నియామకం జరిగితే, ఆ నియామకానికి సంబంధించి 'నూతన పెన్షన్ పథకం'లో నమోదుచేయాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర నియామకాల వివరాల్ని 'ఎన్‌పీఎస్' చందాదార్ల (సబ్‌స్క్రిప్షన్ల) వివరాలతో తెలుసుకోవచ్చునని వార్తా కథనం పేర్కొంది. ఎన్‌పీఎస్ చందాదార్ల సంఖ్య ప్రకారం, 2021లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు 6,19,835 ఉన్నాయి. 2022నాటికి ఆ సంఖ్య 5,65,500కి మాత్రమే పరిమితమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఉద్యోగ కల్పనలో వృద్ధి 8.8శాతం పడిపోయిందని వార్తా కథనం వివరించింది. 2018-22 మధ్యకాలంలో కేంద్రం భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య 5,52,510. ఇదే కాలంలో రాష్ట్రాల్లో 24 లక్షల కొత్త ఉద్యోగాలు భర్తీ అయ్యాయి.

ఎన్‌పీఎస్ రద్దు చేసి..పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్‌లో ఎన్‌పీఎస్‌ను రద్దు చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెచ్చాయి. సైనిక బలగాల్లో పనిచేసిన వారికి తప్ప, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రస్తుతం ఎన్‌పీఎస్ అమలవుతోంది. ఈ పథకం 2004 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ఒక అంచనాకు రావడానికి 'ఎన్‌పీఎస్ చందాదార్ల' గణాంకాలు ఉపయోగపడతాయని వార్తా కథనం అభిప్రాయపడింది. ఎన్‌పీఎస్‌లో యువ చందాదార్ల (18-28 సంవత్సరాలు) వాటా 2021లో 67.8శాతం ఉండగా, 2022లో 5.2శాతం తగ్గింది. మొత్తం చందాదార్లలో కేంద్రం వాటా 2021లో 1,23,665 కాగా, 2022లో 1,18,020గా ఉంది.

ముస్తాబైన మిర్యాలగూడ

(మొదటిపేజీ తరువాయి)

1000 మంది పాల్గొననున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్ ఉద్యమాల కార్యాచరణ రూపొందించనున్నారు.

ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ పట్టణంలోని నలుమూలల్లో పచ్చని తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడరాతలతో అలంకరించారు. ప్రధాన కూడల్లో పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణ ముఖద్వారంలో తోరణాలతో అలంకరించారు. సాగర్ రోడ్డు వెంబడి డివైడర్ల పోల్స్‌పై గిరిజన జెండాలను కట్టారు. స్థానిక ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో బహిరంగ సభ కోసం ప్రత్యేక షామియాలు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి సభకు వచ్చే వాహనలను ఫ్లైఓవర్ బిడ్జి వరకు వెళ్లేందుకు అణువుగా ఏర్పాట్లు చేశారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి: జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడలోని ఎన్నెస్పీ క్యాంపులో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే గిరిజన సంఘం మహాసభ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం బహిరంగ సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్చి ఒకటి నుంచి మూడ్రోజులపాటు మిర్యాలగూడలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ జరగనుందని చెప్పారు. అందులో భాగంగా ఒకటో తేదీన మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల నుంచి గిరిజనులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, జిల్లా అధ్యక్షులు మూడావత్ రవినాయక్, బాబునాయక్, నాగేశ్వర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్-2

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఖరారు చేసింది. ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు వారం రోజుల ముందు నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ 29న టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 దరఖాస్తులొచ్చాయని అధికారులు వివరించారు. అంటే ఒక్కో పోస్టుకు 705 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలు జూన్ ఐదు నుంచి జరుగుతాయి. జులై ఒకటో తేదీన గ్రూప్-4 పరీక్షలుంటాయి. గ్రూప్-3 రాతపరీక్షల తేదీలను త్వరలోనే ప్రకటించే అవకాశమున్నది. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ



న్యూఢిల్లీ: ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు కుష్బూ సుందర్ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు అందివచ్చిన ఈ అవకాశం అత్యంత గొప్పదన్నారు. మహిళపై జరిగే అరాచకాలకు వ్యతిరేకంగా తన గొంతుకను బలంగా వినిపిస్తానని చెప్పారు. తనపై విశ్వాసంతో తనకు ఇంత గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ మహిళా కమిషన్‌కు కతజ్ఞతలు తెలియజేస్తున్నానని కుషబ్బు సుందర్ పేర్కొన్నారు. కాగా, సోమవారం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా నామినేట్ అయిన కుష్బూ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

నవతెలంగాణ

బిజినెస్

మనిషిని ఎఐ భర్తీ చేయలేదు

- నారాయణమూర్తి వెల్లడి



న్యూఢిల్లీ : మనుషులు చేసే పనిని కృత్రిమ మేథస్సు (ఎఐ) భర్తీ చేయలేదని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణ మూర్తి అన్నారు. మంగళవారం ఆయన ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఫౌండేషన్ డే కార్యక్రమంలో మాట్లాడుతూ.. చాట్‌జీపిటి తరహా ఎఐలు మనుషుల పనులను భర్తీ చేయలేవన్నారు. అయితే.. సాంకేతికత వల్ల మనుషుల జీవితం మరింత సులభతరం కానుందన్నారు. కంప్యూటర్ వచ్చిన తొలి రోజుల్లో ఇలాంటి అభిప్రాయాలే వచ్చాయని.. కానీ అవి మన జీవితాన్ని సులభతరం చేశాయన్నారు. ఎఐ వల్ల మనిషికి మరింత ఖాళీ సమయం దొరకుతుందన్నారు.

చాట్‌జీపిటిలో ఉద్వాసనలు

కొద్ది రోజుల్లోనే ఎఐ టూల్ చాట్‌జీపిటి విశేష గుర్తింపు పొందినప్పటికీ.. తాజాగా ఆ సంస్థలోనూ ఉద్యోగులకు ఉద్వాసనలు ఉండబోతున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. చాట్‌జీపిటిలో క్రమంగా ఉద్యోగాలను తిరిగి తొలగిస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఐడియాస్2ఐటితో ఐడియాఆర్‌ఎక్స్ జట్టు

హైదరాబాద్: హై ఎండ్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ కంపెనీ ఐడియాస్ 2 ఐటితో హెల్త్‌టెక్ స్టార్టప్ ఐడియాఆర్‌ఎక్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించాయి. ఇందులో భాగంగా అధికారికంగా ఫ్లెడ్జ్2 ప్రొపెల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆర్థిక మందగమనం, ఉద్వాసనలతో సతమతమవుతున్న టెక్ నిపుణులకు అవసరమైన మద్దతు అందించడంతో పాటుగా అప్‌స్కిల్లింగ్‌తో నూతన అవకాశాలను అందించడం, వారి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూనే వ్యాపార వేత్తలుగా మారే అవకాశాలను అందించనున్నట్లు తెలిపాయి. ఉద్యోగాల కోసం వెదకడంలో ఫ్లెడ్జ్2ప్రొపెల్ సహాయపడుతుందని.. కానీ.. జాబ్ గ్యారెంటీ మాత్రం ఇవ్వదని పేర్కొన్నాయి.

రివర్ నుంచి 'ఇండీ' ఇవి స్కూటర్లు

బెంగళూరు : ఇవి స్టార్టప్ సంస్థ రివర్ మార్కెట్లోకి కొత్తగా 'ఇండీ' పేరుతో విద్యుత్ స్కూటర్లను విడుదల చేసినట్లు తెలిపింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థ స్కూటర్లలో ఎస్‌యువి వంటి స్కూటర్‌ను ఆవిష్కరించిందని పేర్కొంది. ఈ స్కూటర్‌ను తమ ఫ్యాక్టరీలోనే విప్లవాత్మకమైన డిజైన్, మునుపెన్నడూ చూడని లక్షణాలతో స్కూటర్ యొక్క వినియోగాన్ని పెంపొందించేలా తయారు చేసినట్లు వెల్లడించింది. తొలిసారి 14 అంగుళాల పెద్ద చక్రాన్ని 'రివర్' అందిస్తోందని పేర్కొంది. స్కూటర్లన్నింటిలోకి అత్యధిక స్టోరేజ్ అయిన 43 లీటర్ల సీట్ అడుగు స్టోరేజ్, 12 లీటర్ల ముందు గ్లోవ్ బాక్స్ స్టోరేజ్ దీని ప్రత్యేకతని రివర్ సహ వ్యవస్థాపకులు విపిన్ జార్జ్ తెలిపారు. దీని ధరను రూ.1,25,000గా నిర్ణయించింది. ప్రీ ఆర్డర్లను స్వీకరిస్తున్నామని, ఆగస్టు నుంచి డెలివరీలను ప్రారంభిస్తామని జార్జ్ తెలిపారు.

టాప్ కుబేరుడిగా ఎలన్ మస్క్

వాషింగ్టన్ : ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా అధినేత ఎలన్ మస్క్ అగ్రస్థానంలోకి వచ్చారు. సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి మస్క్ ఆస్తుల విలువ 187.1 బిలియన్ డాలర్లకు చేరడంతో తొలి స్థానంలో నిలిచారని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌విఎంహెచ్ ఛైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్డ్ వెనక్కి నెట్టబడ్డారు. ప్రస్తుత ఆర్నాల్డ్ ఆస్తుల విలువ 185.3 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2021లో నవంబర్‌లో 340 బిలియన్ డాలర్లుగా ఉన్న మస్క్ ఆస్తులు గతేడాది చివర్లో దాదాపు 137 బిలియన్ డాలర్లకు పడిపోవడంతో అప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న ఆయన తర్వాత రెండో స్థానానికి పడిపోయారు. 2023లో ఇప్పటి వరకు ఆయన సంపద 36 శాతం పెరగడంతో తిరిగి తొలి స్థానంలోకి వచ్చారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బతో భారత కుబేరుడు గౌతం అదాని 37.7 బిలియన్ డాలర్లతో 32వ స్థానానికి పతనమయ్యారు. ముకేష్ అంబాని 81.1 బిలియన్ డాలర్లతో టాప్ 10 స్థానంలో నిలిచారు.

500 గోల్డ్ లోన్ శాఖలకు విస్తరణ

- కొటాక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడి



ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కొత్తగా 100 గోల్డ్ లోన్ శాఖలను ఏర్పాటు చేసినట్లు కొటాక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడించింది. దీంతో దేశంలో 500 శాఖల మైలురాయికి చేరినట్లయ్యిందని ఆ బ్యాంక్ తెలిపింది. ప్రస్తుత మార్చి ముగింపు నాటికి మరో 50 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెటుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 253 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపింది. పసిడి రుణాలు వ్యక్తిగత, వ్యాపార అవసరాలను తీర్చడంలో కీలకంగా మారాయని కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కమర్షియల్ బ్యాంకింగ్ హెడ్ మనీష్ కొఠారి పేర్కొన్నారు.

వేదాంత షేర్లలో ముసలం



ముంబయి : ఆర్థిక మోసాల ఆరోపణలతో అదాని గ్రూపు షేర్ల పతనం ఆగక ముందే మరో కార్పొరేట్ దిగ్గజం వేదాంత స్టాక్స్ క్షీణత మొదలయ్యింది. వేదాంతా గ్రూపు అధినేత అనిల్ అగర్వాల్ అప్పుల ఊబిలో చిక్కుకున్నారని అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఎస్‌అండ్‌పి బాంబ్ పేల్చింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో ఆ కంపెనీపై విశ్వాసం సన్నగిల్లింది. దీంతో మంగళవారం వేదాంత లిమిటెడ్ షేర్ 6.58 శాతం లేదా రూ.18.90 పతనమై రూ.268.45కు పడిపోయింది. ఉదయం రూ.281 వద్ద తెరుచుకున్న ఈ సూచీ ఓ దశలో రూ.262 కనిష్ట స్థాయిని తాకింది. భారీ అప్పుల్లో ఉన్న ఈ కంపెనీ 2023 సెప్టెంబరు వరకు చెల్లించాల్సిన రుణాలకు ఇబ్బందేమీ ఉండబోదని ఎస్‌అండ్‌పి పేర్కొంది. అయితే.. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2024 జనవరి వరకు తీర్చాల్సిన రుణ, బాండ్ల కోసం సుమారు రూ.12,400 కోట్ల నిధుల సమీకరణలో ఇబ్బందులు ఎదుర్కోనుందని అంచనా వేసింది. మరోవైపు భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ నష్టాలు చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు చోటు చేసుకున్నప్పటికీ.. మంగళవారం కూడా నష్టాలు కొనసాగాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 326 పాయింట్ల నష్టంతో 59,962కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 89 పాయింట్లు కోల్పోయి 17,304 వద్ద ముగిసింది. భారత జిడిపి పడిపోనుందన్న అంచనాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

డిసెంబర్ కల్లా దేశ వ్యాప్తంగా 5జి సేవలు

- రిలయన్స్ జియో ఛైర్మన్ వెల్లడి



ముంబయి : ప్రస్తుత ఏడాది డిసెంబర్ ముగింపు నాటికి దేశ వ్యాప్తంగా 5జి సేవలను అందుబాటులోకి తేనున్నామని రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబాని తెలిపారు. ఇప్పటికే 277 నగరాల్లో 5జి సేవలను అందిస్తున్నామన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి, డిపిఐఐటి సంయుక్తంగా మంగళవారం ఏర్పాటు చేసిన పోస్ట్ బడ్జెట్ వెబినార్‌లో ఆకాశ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా 5జి సేవల అందించడంలో ముందున్నామన్నారు. ఇప్పటికే 40,000 సైట్లను 5జికి అప్‌గ్రేడ్ చేశామన్నారు. 2022 అక్టోబర్‌లో జియో 5జి సేవలను ప్రారంభించిన విషయం తెలిసిందే.

భానుడి భగభగ



న్యూఢిల్లీ : ఈ ఏడాది ఆరంభంలో చలి జనాన్ని వణికిస్తే..ఇపుడు భానుడు ఉగ్రరూపంతో దడపుట్టిస్తున్నాడు. వాతావరణ శాఖ (ఐఎండీ) జారీ చేసిన సమాచారం ప్రకారం...

ఫిబ్రవరిలో భారతీయ భూభాగం యొక్క సగటు గరిష్ట నెల వారీ ఉష్ణోగ్రత 29.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది, ఇది 1901 నుంచి అత్యధిక స్థాయి అనీ, ఇది 122 ఏండ్ల రికార్డును అధిగమించింది. ఢిల్లీలోనే సగటున 29.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వెల్లడించింది. ఇప్పుడే ఎండలు మండుతుంటే...వచ్చే నెలలో దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు, నార్త్ వెస్ట్ ఇండియాతో పాటు మధ్య , తూర్పు భారతదేశ ప్రాంతాలు ఉన్నాయి. దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు మాత్రమే సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతను కలిగి ఉంటాయి.ఆ ప్రాంతాల్లోనే అగ్గిమంటల్లా ఎండలు దహించివేస్తున్నాయి.మిగతా రాష్ట్రాల్లో అయితే ఏకంగా 49 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు చేరుకుంటున్న విషయం విదితమే.

122 ఏండ్ల రికార్డు బ్రేక్ ..
సగటున 29.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఐఎండీ వార్నింగ్

ఏడాది భానుడి ప్రతాపంపై ఐఎండీ తొలి హెచ్చరిక నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం మార్గదర్శకాలను జారీ చేసింది. ఎండలు మండుతున్న క్రమంలో ప్రజలు తగినంతగా నీరు తాగాలని మార్గదర్శకాల్లో సూచించింది. వేడిగాలుల నుంచి ఉపశమనం పొందేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఏం చేయకూడదనే వివరాలతో మార్గదర్శకాలను జారీ చేసింది.

చేయాల్సినవి..

- ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్‌ఎస్) తీసుకోవాలి
- మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు తాగాలి
- వదులైన కాటన్ దుస్తులు ధరించాలి
- గొడుగు, క్యాప్, టవల్‌తో తలను కవర్ చేసుకోవాలి
- చల్లని ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి
- ఉదయం, సాయంత్రం వేళల్లోనే బయట పనులను చక్కబెట్టుకోవాలి

చేయకూడనివి...

- మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు రాకూడదు
- ఒత్తిడితో కూడిన పనులకు దూరం
- చెప్పులు లేకుండా బయటకు రాకూడదు

బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చి 75 ఏండ్లయ్యిందనీ చెప్పారు. ఇప్పుడు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. అయితే విదేశీ శక్తులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడం లేదన్నారు. రాజ్యాంగంపై స్వదేశీ శక్తులైన కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాడి చేస్తున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించాలన్న డిమాండ్ సమాజం నుంచి వస్తున్నదని చెప్పారు. దాన్ని రక్షించేందుకు దేశ ప్రజలంతా అండగా ఉంటున్నారని అన్నారు. కానీ 1925లో ఏర్పడినప్పటి నుంచి ఆర్‌ఎస్‌ఎస్ ఈ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నదని వివరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా మనుస్మృతి ఈ దేశ రాజ్యాంగమంటూ ఆర్‌ఎస్‌ఎస్ ప్రకటించిందని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ దేశ సంపద ప్రజలందరిదంటూ రాజ్యాంగం చెప్తుందన్నారు. వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు అడ్డుగా ఉన్నాయని చెప్పారు. అందుకే ఈ రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తున్నదని విమర్శించారు. సీఏఏకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం సాగిందన్నారు. ఢిల్లీలో షాహీన్‌బాగ్‌తోపాటు హైదరాబాద్‌లోనూ ఉద్యమించారని గుర్తు చేశారు. ఇది ముస్లింలపైనే కాకుండా దేశంపైనా, ప్రజలపైనా జరిగిన దాడి అన్నారు. 2024లో బీజేపీ మళ్లీ గెలిస్తే సీఏఏను అమల్లోకి తెస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూత్వ రాష్ట్రం ఏర్పాటు చేయడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని వ్యాఖ్యానించారు. హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నదని విమర్శించారు. హర్యానా ప్రభుత్వం గోరక్షక దళాల పేరుతో భజరంగ్‌దళ్ వారికి లైసెన్స్‌లు ఇచ్చిందని అన్నారు. ఇద్దరు ముస్లిం యువకులను బతికుండగానే కాల్చిచంపారని చెప్పారు. దేశంలో దళితులు, గిరిజనులపైనా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ స్వాతంత్రోద్యమంలో పాల్గొనలేదనీ, సమరయోధుల్లేరనీ, ఎవరూ జైలుకు వెళ్లలేదనీ అన్నారు. ప్రశ్నించే వారిని అణచివేసేందుకు ఉపా చట్టాన్ని తెచ్చిందన్నారు. ఎనిమిదేండ్లలో ఆ చట్టం కింద అరెస్టు చేసిన వారికి బెయిల్ ఇవ్వడం లేదని చెప్పారు. 10,500 మందిని అరెస్టు చేస్తే, వారిలో 200 మందికే శిక్ష పడిందని గుర్తు చేశారు. దేశంలో అధిక ధరలతో ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతున్నదని అన్నారు. కానీ అదానీ రోజుకు రూ.1,216 కోట్లు సంపాదిస్తున్నారని వివరించారు. కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని చెప్పారు. ఈ బడ్జెట్‌లో ఆశాలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికుల కోసం సరిపోయినన్ని నిధులు కేటాయించలేదని విమర్శించారు. కానీ మోడీ పాలనలో ఒక శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు. మోడీ ప్రభుత్వ మతతత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలతో ముందుకు సాగుతున్నదని చెప్పారు. రాబోయే రోజుల్లో ఆ విధానాలను తిప్పికొట్టేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

బీజేపీ, ఎంఐఎంను ఓడించడమే లక్ష్యం : ఎండీ అబ్బాస్

ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎంను ఓడించడమే లక్ష్యమని అధ్యక్షత వహించిన సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. బండి సంజయ్, ఇతర బీజేపీ నాయకులు చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి దేవాలయానికి వచ్చి హైదరాబాద్ పేరును మారుస్తామంటున్నారని చెప్పారు. అయితే పేర్లు మార్చొద్దంటూ సుప్రీం కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. పేర్లు మారిస్తే ఉద్యోగాలొస్తాయా?, మౌలిక వసతులు మెరుగవుతాయా?, నాణ్యమైన విద్య, వైద్యం అందుతుందా?, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వస్తాయా?అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 17 నుంచి హన్మకొండలో సీపీఐ(ఎం) జాతాను ప్రారంభిస్తుందని చెప్పారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, సొంత జాగా ఉన్నోళ్లకు ఆర్థిక సాయం, పోడు భూములకు పట్టాలు వంటి సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతామన్నారు. పాతబస్తీలో ఎంఐఎం ఎంపీ, ఎమ్మెల్యేలున్నా అభివృద్ధి ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. స్వచ్ఛమైన తాగునీరు లేదనీ, ప్రభుత్వ బడులు, ఆస్పత్రుల్లో సౌకర్యాల్లేవని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే సీపీఐ(ఎం)ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు విఠల్, కోటయ్య, మీనా, పి నాగేశ్వర్‌రావు, అబ్దుల్ సత్తార్, సామాజిక కార్యకర్తలు ఇక్బాల్ జావీద్, నయీముల్లా షరీఫ్, సీనియర్ అడ్వకేట్ అబ్దుల్ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

మూడేండ్లుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఎందుకు నియమించలే ?

ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులను మూడేండ్లుగా ఎందుకు నియమించలేదో చెప్పాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ఆ పోస్టుల భర్తీ చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ నగరానికి చెందిన గణేశ్‌రావు వేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి బెంచ్ విచారించింది. ఈ కేసు విచారణ వాటి నియామకాల కొనసాగింపునకు అడ్డంకి కాదని చెప్పింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను ఏప్రిల్ 13కి వాయిదా వేసింది.

షరతుల్ని అమలు చేయాలి...
అఫిడవిట్ దాఖలుకు షర్మిలకు ఆదేశం

మహబూబాబాద్‌లో తాను చేస్తున్న పాదయాత్రను పోలీసులు రద్దు చేశారంటూ తెలంగాణ వైఎస్సార్ టీపీ చీఫ్ వైఎస్ షర్మిల హైకోర్టును ఆశ్రయించారు. గతంలో హైకోర్టు విధించిన షరతులను ఉల్లఘించేలా ప్రసంగాలు ఎందుకు చేశారో చెప్పాలని ఆమెను హైకోర్టు ఆదేశించింది. షరతులను ఉల్లంఘించబోమని అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాజకీయ నేతలు నోటికి వచ్చినట్టుగా మాట్లాడుతుంటే ప్రజలకు ఏమి ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించింది. షర్మిల మాట్లాడిన వీడియో క్లిప్పింగ్ చూసిన తర్వాత హైకోర్టు పైవిధంగా ఆదేశించింది. విచారణను వచ్చే శుక్రవారానికి వాయిదా వేసింది.

ముసద్దీలాల్ జ్యుయలర్స్ కేసులో ఈడీ అప్పీల్

ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యుయలర్స్‌లో ఈడీ సోదాలు చేసి జప్తు చేసిన ఆభరణాలను, క్యాష్‌ను తిరిగి ఆ కంపెనీకి ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్‌పై డివిజన్ బెంచ్ స్టేటస్‌కో విధించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్‌ను ఈడీ సవాల్ చేసింది. ఈడీ విచారణలో ఉండగా జప్తు చేసిన వాటిని అప్పగించాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేయడం చెల్లదన్న అప్పీల్ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి బెంచ్ విచారణను వచ్చే నెల 7కి వాయిదా వేసింది.

పట్టాలివ్వొద్దు .హైకోర్టును ఆశ్రయించిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

అటవీ భూముల్ని సాగు చేసుకునే వారికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధి పద్మనాభరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నిర్ణయం వల్ల ఆదివాసీల కంటే ఇతరులే ఎక్కువ ప్రయోజనం పొందుతారనీ, వేరే రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వాళ్లకు ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. 2.41 లక్షల ఎకరాలు ఆక్రమించుకున్న వలసదారుల వశం అవుతాయన్నారు. 2021లో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతివాదులుగా చేశారు.

దొరైసామి తొలగింపు సబబే

ముగ్గురు మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధించారనే కేసులో గెయిల్ ఇండియా లిమిటెడ్ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ దొరైసామి భాస్కరన్



కృష్ణగిరిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. శాఖాపరమైన విచారణ చేయలేదని చెప్పి సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని సింగిల్ జడ్జి గతంలో రద్దు చేశారు. దీనిపై ఆ సంస్థ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి బెంచ్ సమర్థించింది. లైంగిక వేధింపులకు పాల్పడిన హెచ్‌ఆర్ మేనేజర్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం చట్టబద్ధమేనని తేల్చింది.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రదర్శనకు అనుమతి

భైంసాలో మార్చి 5న ఆర్‌ఎస్‌ఎస్ ప్రదర్శనకు హైకోర్టు అనుమతించింది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నిర్వహించే ప్రదర్శనలో 500 మందికి మించరాదనీ, నేరచరిత్ర ఉన్న వారు పాల్గొనరాదనీ, మసీదు, ఇతర సున్నిత ప్రదేశాల వద్ద ప్రదర్శన చేయరాదని షరతులు విధించింది. భైంసా ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సాదుల కృష్ణదాస్ వేసిన పిటిషన్‌లో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఆర్థిక అగాధం

- ఏప్రిల్-జనవరి మధ్య ద్రవ్యలోటు రూ.11.9లక్షల కోట్లు
- పన్ను రాబడులు రూ.16.88 లక్షల కోట్లు



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు, రాబడులపై మోడీ సర్కార్ చెబుతున్న లెక్కలు తారుమారు అవుతున్నాయి. 2022-23 పది నెలల (ఏప్రిల్-జనవరి) కాలంలో ద్రవ్యలోటు రూ.11.9 లక్షల కోట్లకు (67.8శాతం) చేరుకుంది. మొత్తం ద్రవ్యలోటు రూ.17.55 లక్షల కోట్లు ఉంటుందని కేంద్రం అంచనావేయగా, కేవలం 10 నెలల్లో 67.8శాతం ద్రవ్యలోటు నమోదైంది. దీని ప్రకారం కేంద్రం వేసిన అంచనా దాటిపోయే అవకాశం ఉంది. 2022-23 కేంద్ర బడ్జెట్ వ్యయం రూ.39.44లక్షల కోట్లు లక్ష్యాన్ని అందుకోవాలంటే రాబడులను పెంచుకోవాలి. ద్రవ్యలోటును చాలా వరకు తగ్గించే ప్రయత్నం చేయాలి. ద్రవ్యలోటు చేయిదాటిపోతే, దాని ప్రభావం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై పడుతుంది. పెద్ద మొత్తంలో రుణాలపై ఆధారపడాల్సి వస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరం 10 నెలల ద్రవ్యలోటు వివరాల్ని 'కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్' (సీజీఏ) మంగళవారం విడుదల చేసింది. మార్చి 31తో ముగిసేనాటికి ద్రవ్యలోటు జీడీపీలో 6.4శాతంగా ఉంటుందని కేంద్రం చెబుతోంది. అంతక్రితం ఏడాది (2021-22) బడ్జెట్ (సవరించిన అంచనాలు)కు సంబంధించి మొదటి 10నెలల్లో ద్రవ్యలోటు 58.9శాతంగా ఉంది. దీంతో పోల్చితే ఈ ఆర్థిక ఏడాదిలో ద్రవ్యలోటు అనూహ్యంగా 67.8శాతానికి చేరుకుంది.

పది నెలల్లో పన్ను వసూళ్లు (10 నెలల్లో) రూ.16,88,710 కోట్లుగా ఉంది. మొత్తం బడ్జెట్ వ్యయం రూ.39.44లక్షల కోట్లు ఉంటుందని అంచనావేస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్రం 2023-24 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ద్రవ్యలోటును జీడీపీలో 5.9శాతానికి పరిమితం చేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్రవ్యలోటు జీడీపీలో 6.4శాతానికి పరిమితమవుతుందని అన్నారు. 2025-26నాటికి ద్రవ్యలోటును 4.5శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ద్రవ్యలోటుపై సీజీఏ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 4.5శాతానికి పరిమితం చేయటమనే లక్ష్యం దాదాపు అసాధ్యంగా కనపడుతోంది.



సమాజ సేవలో రౌతు మనోహర్ సేవలు చిరస్మరణీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ-పరకాల

సమాజ సేవలో రౌతు మనోహర్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం పరకాలలో రౌతు మనోహర్ స్థూపం ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెట్ వరకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభలో తమ్మినేని మాట్లాడుతూ.. రౌతు మనోహర్ సీపీఐ(ఎం) కార్యకర్తగా ప్రస్థానం మొదలై రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు చేపట్టి ఎందరికో అత్యున్నతమైన సేవలు అందించారని కొనియాడారు.

అంతేకాకుండా ఆయన కుటుంబ సభ్యులు సైతం సమాజ సేవలో పాల్గొనడం అభినందనీయమన్నారు. నేడు ఒంటిపై దుస్తులు మార్చుకున్నంత ఈజీగా పార్టీలు మారడం అలవాటైపోయిందని, దాన్ని ఎన్నడూ ప్రజలు క్షమించరని పాలకులు గుర్తించుకోవాలన్నారు.జిల్లా కార్య దర్శి బొట్ల చక్రపాణి రౌతు మనోహర్ సేవల గురించి వివరించి, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుల్లా అశోక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ షోద అనిత రామకృష్ణ, వైస్ ఛైర్మెన్ రేగురి జైపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రీతి మృతిపై దర్యాప్తు చేయండి

- కాళోజీ యూనివర్సిటీకి గవర్నర్ లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి మతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, నివేదిక ఇవ్వాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కాళోజీ విశ్వవిద్యాలయానికి లేఖ రాసారు. యూనివర్సిటీలో విద్యార్థులకు సంబంధించి ర్యాగింగ్, వేధింపులు జరిగినపుడు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే వివరాలు కూడా పంపాలని కోరారు. మెడికోలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పనిగంటలు, వైద్యకళాశాలలు, ఆస్పత్రుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరుపైనా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రీతిని నిమ్స్‌కు అత్యంత కీలకమైన సమయంలో తరలించారనీ, ఆమెకు వరంగల్ ఎంజీఎంలోనే సకాలంలో సరైన వైద్యం, దానికి అవసరమైన వైద్య నిపుణులు, అత్యాధునిక పరికరాలను తరలించి ఉండి ఉంటే బాగుండేదని అభిప్రాయపడింది.


దోషుల్ని వదలం

- ప్రీతి కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని ప్రీతి మరణానికి కారణమైన దోషుల్ని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారంనాడామె ప్రీతి కుటుంబ సభ్యులకు లేఖ రాసారు. ఆమె మరణవార్త తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్టు తెలిపారు. ఈ పరిస్థితి ఏ తల్లిదండ్రులకు రాకూడదని అన్నారు. ప్రీతి కుటుంబానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) అండగా ఉంటాయనీ, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఎన్టీపీసీ కరెంటు రాలే...



- బయటినుంచి కొంటున్నాం
- డిస్కంలపై భారం అయినా తప్పట్లేదు
- రాష్ట్రంలో కరెంటు డిమాండ్ పెరిగింది : టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ డీ ప్రభాకరరావు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిందని టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా మంగళవారం విద్యుత్ డిమాండ్ 14,794 మిలియన్ యూనిట్లకు చేరితే, 290 మి.యూ., సరఫరా చేశామని వివరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌పై మంగళవారంనాడాయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతేడాదికంటే ఈసారి 30 శాతం విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. వ్యవసాయరంగానికి దాదాపు 30 శాతం, పరిశ్రమలకి 20 శాతం వినియోగం పెరిగిందని తెలిపారు. మార్చి నెలలో 300 మి.యూ., తో 16 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వస్తుందని అంచనా వేసినట్టు ఈ సందర్భంగా ప్రభాకరరావు తెలిపారు. ఎన్టీపీసీ నుంచి ఏడాది కిందే విద్యుత్ సరఫరా రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రాలేదన్నారు. కరెంటు కొనుగోలుకు ఇప్పటికే రూ. వెయ్యి కోట్లు ఖర్చు అయ్యాయనీ, రానున్న రోజుల్లో మరో రూ.1,500 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశామన్నారు. సీఎం కేసీఆర్ డబ్బుకు ఇబ్బంది లేదనీ, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చెప్పారని వివరించారు. నవంబర్‌లోనే ఎన్టీపీసీ ఒక్క యూనిట్ కమిషన్ చేయాల్సి ఉందనీ, ఇప్పటికీ రానందున ఇబ్బందులు ఎదురై, పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొంటున్నామని తెలిపారు. దీనివల్ల డిస్కంలపై ఆర్థికభారం పడుతున్నా, వినియోగదారులకు ఇబ్బందులు రాకుండా సరఫరా చేస్తున్నామని వివరణ ఇచ్చారు.

ప్రగతి తిరోగమనం

(మొదటిపేజీ తరువాయి)

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 13.5 శాతం వృద్ధి నమోదయ్యింది. ఈ రెండు త్రైమాసికాలతో పోల్చితే గడిచిన క్యూ3లో దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని చవి చూసిందని స్పష్టమవుతున్నది. భారత ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాల్లో దూసుకుపోతోందని బీజేపీ పాలకులు చేస్తున్న ప్రచారానికి తాజా గణాంకాలు షాకిస్తున్నాయి.

గడిచిన క్యూ3లో 2011-12 వాస్తవ ధరల ప్రాతిపాదికన వాస్తవిక జీడీపీ విలువ రూ.40.19 లక్షల కోట్లుగా నమోదయ్యింది. 2011-12 ఇదే క్యూ3లో రూ.38.51 లక్షల కోట్లుగా ఉంది. దీంతో పోల్చితే గడిచిన క్యూ3లో 4.4శాతం వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో భారత వృద్ధిరేటు 7శాతంగా ఉండొచ్చని గణంకాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2021-22 జీడీపీ గణంకాలను 8.7శాతం నుంచి 9.1శాతానికి సవరించింది. దేశంలోని అధిక ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా పెంచిన వడ్డీ రేట్లు జీడీపీ వృద్ధి రేటును దెబ్బతీశాయి. హెచ్చు ధరల వల్ల దేశంలో వస్తువులకు డిమాండ్ పడిపోయింది. ఈ ప్రభావం తయారీ ఇతర రంగాలపై ఎక్కువగా పడింది.

ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన తయారీ రంగం పేలవ ప్రదర్శన కనబర్చింది. గడిచిన క్యూ3లో ఈ రంగం 1.1 శాతానికి క్షీణించింది. ఇంతక్రితం క్యూ2లో ఇది 3.6 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మరోవైపు వ్యవసాయ రంగం మాత్రం క్యూ2లో 2.4 శాతం పెరగ్గా.. క్యూ3లో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. విద్యుత్, నిర్మాణ రంగాలు వరుసగా 8.2శాతం, 8.4శాతం పెరుగుదలను నమోదు చేశాయి. హోటళ్లు, రవాణ రంగం క్యూ2లో 15.6 శాతం వృద్ధిని సాధించగా.. క్యూ3లో 9.7 శాతానికి పడిపోయాయి. రక్షణ రంగం 5.6 శాతం నుంచి 2శాతానికి క్షీణించింది. 2022-23లో భారత జీడీపీ 7 శాతం వృద్ధిని కనబర్చనుందని ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అంచనా వేశారు. దీనికి భిన్నంగా ఫలితాలు చోటు చేసుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థపై మరింత ఆందోళన పెంచుతోంది.

శాస్త్ర ప్రగతే దేశ ప్రగతి

జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో శాస్త్రవేత్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశప్రగతికి శాస్త్రరంగాల అభివృద్ధే కీలకమని పలువురు శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక (జేవీవీ) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సైన్సు - సమాజం - శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా సభల్లో వారు మాట్లాడుతూ దేశంలో శాస్త్రరంగాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ దిశగా జేవీవీ చేస్తున్న కృషిని వారు అభినందించారు. నారాయణగూడ రెడ్డి మహిళా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పోషకాహార శాస్త్రవేత్త, ఎన్ఐఎన్ మాజీ సంచాలకులు డా.శశికరణ్, బోరబండ తెలంగాణ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, బాగ్ లింగంపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా.సోమ మర్ల, నాచారం సెయింట్ పాయుస్ పీజీ కళాశాలలో ప్రముఖ జీవ శాస్త్రవేత్త డాక్టర్ రాధ (సీసీఎంబీ), హిమాయత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఖగోళ శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రుక్మిణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్‌ను దేశ ప్రగతికి మాత్రమే వాడుకోవాలనీ, కాని నేడు వ్యాపార వర్గాలు తమ లాభాల కోసం సైన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వ్యవసాయ రంగంలో బీటీ విత్తనాల, వంగడాల ప్రయోగం సైన్స్ దుర్వినియోగానికి తాజా ఉదాహరణ అని స్పష్టం చేసారు. ప్రపంచవ్యాప్తంగా పలువురు శాస్త్రవేత్తల హెచ్చరికలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నందువల్లే పర్యావరణ మార్పులు ప్రమాదకర స్థాయిల్లో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రీన్ హౌస్ వాయువుల విడుదల కూడా విచక్షణారహితంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో అనేక పట్టణాలు నేడు నీట మునుగుతున్నాయని హెచ్చరించారు. వీటన్నింటిని అధిగమించాలంటే విద్యార్థుల, ప్రజా చైతన్యమే పరిష్కారమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శాస్త్రవేత్తలు ఎంతో విపులంగా సమాధానమిచ్చారు.ఈ సభల్లో జేవీవీ రూపొందించిన సైన్స్ క్యాలెండర్ 2023ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వర రావుతో పాటు జేవీవీ నాయకులు ప్రొఫెసర్ బీ.ఎస్.రెడ్డి, ప్రొఫెసర్ ఆదినారాయణ, రాజా, ఛాయా మోహన్, ప్రొ కె.విజయలక్ష్మీ, నగర నాయకులు సీహెచ్.చంద్రశేఖర రావు, మాణిక్యాల రావు, విద్యాసాగర్, అల్తాఫ్, నరేంద్ర, జతీన్ ఆయా విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రికార్డు ధర పలికిన ఎర్ర బంగారం

- క్వింటా రూ.21,625
- దేశంలోనే ఇదే అత్యధిక ధర
- రైతును సన్మానించిన మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత



నవతెలంగాణ- ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఎర్ర బంగారానికి రికార్డ్ స్థాయిలో ధర పలికింది. ఖమ్మం జిల్లా వైరా మండలం పినపాక గ్రామానికి చెందిన రైతు ఎం.రాంబాబు మంగళవారం ఖమ్మం వ్యవసాయం మార్కెట్‌కు కొత్త తేజ రకం మిర్చిని 34 బస్తాలు తీసుకొచ్చారు. మొత్తం 40వేల మిర్చి బస్తాలు వచ్చాయి. అందులో రాంబాబుకు చెందిన 34 బస్తాల మిర్చిని పాకాల ఉమామహేశ్వరరావు కమీషన్ మర్చంట్ నుంచి వాసవి ట్రేడింగ్ కంపెనీకి చెందిన ప్రొప్రైటర్ సుందరరావు జెండా పాటగా క్వింటా రూ.21,625 పెట్టి కొనుగోలు చేశారు. ఈ ధర భారతదేశంలోనే అత్యధిక రికార్డ్ ధర అని వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం తెలిపారు. సోమవారం ఇదే మార్కెట్‌లో కొత్త తేజ రకం మిర్చి క్వింటా రూ.20,200 పలకగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.1425 పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతు రాంబాబును వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత స్వీట్ తినిపించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ.. ఐదు జిల్లాల రైతులకు ఆదెరువుగా ఉన్న ఖమ్మం మార్కెట్‌లో మంచి ధర రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులు నాణ్యమైన పంటలు దిగుబడి చేయడం ద్వారానే రికార్డు స్థాయి ధరలు పలుకుతున్నాయన్నారు. ఖమ్మం రైతుల పంటకు భారతదేశంలోనే రికార్డు స్థాయిలో ధర రావడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో మరికొద్ది రోజుల్లోనే మార్కెట్‌లో మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గ్రేడ్ టు అధికారి, అసిస్టెంట్ సెక్రటరీ నిర్మల, మిర్చిశాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావు, కార్యదర్శి సతీష్, దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల వెంకటేశ్వర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ పాల్గొన్నారు.

నల్లమలలో అదుపులోకొచ్చిన మంటలు

- మద్దిమడుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదిత్య
- ఒక్క రోజే 15 అగ్ని ప్రమాదాలు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నల్లమల అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు అదుపులోకి వచ్చాయి. సిబ్బంది సకాలంలో మంటలను ఆర్పడంతో పెను ప్రమాదం తప్పిందని మద్దిమడుగు, దోమలపెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదిత్య తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ డివిజన్ పరిధిలో మంగళవారం ఒక్కరోజే సుమారు 15 అగ్ని ప్రమాదాలు సంభవించాయని తెలిపారు. అక్క మహాదేవి బిలమ్, వటవర్లపల్లి బీట్ పరిధి, ఈగల పెంట సెక్షన్ మరియు న్యూ రోడ్ ఫర్హాబాద్ సౌత్ బీట్ , తుర్కపల్లి సెక్షన్ అమ్రాబాద్ రేంజ్‌లో, బోరెటి బావి మన్ననూర్ రేంజ్ పరిధిలో మంటలు చెలరేగడంతో గుర్తించారు. అటవీ సిబ్బంది, 70 మంది ఫారెస్ట్ ఫైర్ వాచర్స్, ఫైర్ టీమ్స్ క్విక్ రెస్పాన్స్ టీములు సకాలంలో అక్కడికి చేరుకొని ఉదయం నుంచి ఫైరింజన్లతో మంటలను ఆర్పేశారు.

బంజారాహిల్స్‌లో మందు బాబు వీరంగం

- నాకు జడ్జి తెలుసంటూ ట్రాఫిక్ పోలీసులతో గొడవ
- ఎస్ఐపై దాడి



నవతెలంగాణ- బంజారా హిల్స్

బంజారాహిల్స్‌లో ఓ వ్యక్తి ఫుల్‌గా మందు తాగి వాహనం నడుపుతూ వీరంగం సృష్టిం చారు. తనకు జడ్జి తెలుసంటూ ట్రాఫిక్ పోలీసులతో గొడవ పడి ఎస్ఐపై దాడి చేశాడు. అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

హైదరాబాద్ బంజారాహిల్స్‌లో సోమవారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో కారులో వచ్చిన ఓ యువకుడిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా 94 బీఏసీ పాయింట్లు వచ్చాయి. దాంతో ఆ యువకుడు రెచ్చిపోయి వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ ఎస్ఐపై దుర్భాషలాడుతూ.. తనకు హైకోర్టు జడ్జి తెలుసంటూ బెదిరించాడు. అనంతరం ఎస్ఐని కాలితో తన్నాడు. దాంతో ట్రాఫిక్ పోలీసులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. యువకుడి కారులో ఒక మహిళ కూడా ఉన్నారు.

పేదరిక నిర్మూలనకు బడ్జెట్‌లో నిధులేవీ..?

అంగవైకల్యానికి పేదరికమే కారణం : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ వీరయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

పేదరికమే అంగవైకల్యానికి ప్రధాన కారణమని.. పేదరిక నిర్మూలనకు బడ్జెట్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు నిధులు కేటాయించడం లేదని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ వీరయ్య ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ - వివిధ రంగాలపై ప్రభావం' అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమం పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుదలకు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని, పైగా పన్నుల భారం మోపుతున్నారన్నారు. నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా బడ్జెట్‌లో నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. ప్రజల ఆదాయం పెంచేందుకు కనీస వేతనాలు పెంచాలని కోరారు. అదానీ, అంబానీల ఆదాయం పెంచడమే ప్రధాని లక్ష్యంగా పెట్టుకున్నారని.. తద్వారా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. పేదలు వినియోగించే రైల్వేలను ప్రయివేటీకరణ చేసే యత్నం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఎంత మంది వికలాంగులకు ఇండ్లు కట్టించారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మానసిక వికలాంగుల సంక్షేమం కోసం, పునరావాస చట్టం అమలు కోసం ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేసిందని తెలిపారు పెన్షన్ పెంపు కోసం బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం పరికరాల పంపిణీ కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేష్, ఉపాధ్యక్షులు జయరాజు, దశరథ్, సహాయ కార్యదర్శి వి.ఉపేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సురుపంగ ప్రకాష్, బొల్లెపల్లి స్వామి, రంగారెడ్డి, భుజంగారెడ్డి, రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ అవిభక్త కవలలు

బొగ్గు బ్లాక్‌లను బంధువులకు కట్టబెట్టుకున్నారు : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- కోల్ బెల్ట్

"బీజేపీ, బీఆర్ఎస్ అవిభక్త కవలలు.. కాంగ్రెస్‌కు అధికారం కొత్తేమీ కాదు.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా మరొక్కసారి ప్రజలు అధికారం ఇస్తే అసలైన తెలంగాణ ఏంటో చూపిస్తాం.." అని టీపీసీసీ అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ఏరియా కేటికె-5 గనిలో ఐఎన్‌టీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అధ్యక్షతన గేట్‌మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ కార్మికులు పాల్గొని సకలజనుల సమ్మె చేస్తేనే రాష్ట్రం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమ్మెను చూసి స్పందించి ఢిల్లీ పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లు ప్రవేశపెట్టారని చెప్పారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోయిందని, కేంద్రంలో అధికారం కోల్పోయిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ కేసీఆర్ పాలైందని అన్నారు. 9 సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబం ప్రజలను దోచుకుంటూ కోట్లు కొల్లగొడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి.. టీబీజీకేఎస్ సంఘానికి గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఆర్టీసీ సంఘానికి గౌరవ అధ్యక్షుడు హరీశ్‌రావు అయి ఉండి కూడా కార్మిక సమస్యలు ఎందుకు పరిష్కారం కావట్లేదో కార్మికులు ఆలోచించాలన్నారు. ప్రజలు, కార్మికులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. సమస్యలు చెబితే సరిపోదని, పెన్ను, పేపరు, అధికారం ఇస్తే.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బతికించుకుందామని చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేను, మంత్రిని, సీఎంని కలిసే పరిస్థితులు లేవని, కాంగ్రెస్ హయాంలో సామాన్య పౌరుడు ఎవరిని కలవాలన్నా సులభతరంగా ఉండేదని వివరించారు. మోడీ, కేసీఆర్ ఒకే తల, రెండు దేహాలు కలిగి ఉన్నారని, పైపైకి మాత్రమే ప్రయివేటీకరణ, రైతు చట్టాలు తదితర అంశాలపై పోరాడినట్టు కేసీఆర్ నటిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకం అంటూనే.. తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను తన బంధువు ప్రతిమ శ్రీనివాస్‌కు, కోయగూడెం ఓసీ అరబిందో ఫార్మాకు కట్టబెట్టిందని.. దాంట్లో వారి వాటా ఎంతో చెప్పాలని ప్రశ్నించారు.

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ అనేక రాష్ట్రాలలో కార్మికుల సమస్యలను విని ఐఎన్‌టీయూసీ దృష్టికి తెచ్చారన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కార్మిక శ్రేయస్సుకు కట్టుబడి పని చేస్తామని, గతంలో సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా ఇచ్చిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్ రద్దు చేస్తామని మోడీ హామీ ఇచ్చారు. కార్మికుల కష్టంతో లాభాలు వస్తే నిధులు తీసుకెళ్లి సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, పాలకుర్తిలో ఎందుకు ఖర్చు పెడుతున్నారని నిలదీశారు.

భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం అదానీ, అంబానీలకు దోచిపెట్టడమే పరమావధిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వాలతో ప్రజలు విసుగెత్తారని, ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అయిత ప్రకాష్‌రెడ్డి, నాయకులు మధుకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, పొనగంటి కృష్ణ, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య

ఫ్లెక్సీ, కటౌట్ల వార్

- కొట్టుకున్న నాయకులు
- పోలీసుల లాఠీచార్జి
- టవరెక్కి నిరసన తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకుడు సాగర్



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీ, కటౌట్లు ఏర్పాటు చేసే విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కొట్టుకున్నారు. పోలీసులు లాఠీచార్జి చేయడంతో గొడవ కాస్త సద్దుమణిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. నాలుగు రోజుల కింద భూపాలపల్లికి కేటీఆర్ వస్తే బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున ఫ్లెక్సీలు, కటౌట్లు కట్టారు. ఇప్పుడు అదే స్థలంలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ ఫ్లెక్సీలు కట్టడానికి ప్రయత్నించగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడ్డారు. దీంతో రెండు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం, తోపులాట జరిగింది. ఆ తర్వాత నినాదాలు చేసుకుంటూ కొట్టుకున్నారు.

దీంతో పరిస్థితి ఉద్రి క్తంగా మారింది. సీఐ రాజిరెడ్డి ఆధ్వ ర్యంలో పోలీసులు లాఠీచార్జి చేసి ఇరు గ్రూపులను చెదర గొట్టారు. ఎలక్ట్రా నిక్ మీడియా కెమెరా మెన్‌తో పాటు పలువురికి గాయాల య్యాయి. సుమారు మూడు గంటల పాటు అంబే ద్కర్ సెంటర్లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. టీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ఫ్లెక్సీకి అడ్డుగా రేవంత్ ఫ్లెక్సీ ఏర్పాటు చే యం కాడ దని పట్టుబట్టారు. కేటీఆర్ పర్యటన ముగిసి ఆరు రోజులైనా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించ లేదని, తాము ఇక్కడ రేవంత్ ఫ్లెక్సీలు పెట్టు కుంటామని కాంగ్రెస్ నాయకులు జాతీయ రహ దారిపై నిరసన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరు కున్న డీఎస్పీ ఏ.రాములు ఇరు పార్టీల నేతలతో మాట్లాడి సము దాయించారు. దాంతో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రేవంత్ కటౌట్‌ను కొంచెం ముందుకు జరిపి పెట్టారు.

కాగా, భూపాలపల్లిలో రేవంత్ బహిరంగసభ వేదిక వద్ద కూడా ఉద్రిక్తత ఏర్పడింది. బీఆర్ఎస్ కార్యకర్తలు దూసుకొచ్చేం దుకు యత్నిం చారు. సభ వైదిక వైపు రాళ్లు, కోడి గుడ్లు విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సమీపంలోని ఉన్న థియేటర్‌లో బంధించారు. ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తల కూడా బీఆర్ఎస్ శ్రేణులపైకి రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో థియేటర్ అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి ప్రసంగం ముగించి వెళ్లిపోయారు.

సెల్ టవర్ ఎక్కి నిరసన..

బీఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ యువజన నాయకుడు ఎస్‌పీకే సాగర్ పక్కనే ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్‌చల్ చేశారు. సీఐ రాజిరెడ్డి ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, వెంటనే దిగిరావాలని కోరడంతో కిందికి వచ్చాడు.

వేతన సవరణ కోసం కేటీపీపీ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కేటీపీపీ ఉద్యోగులు వేతన సవరణ-2022 కోసం చేస్తున్న ఆందోళన మంగళవారమూ కొనసాగింది. వారి నిరసన ఐదో రోజుకు చేరుకుంది. కేటీపీపీ ఉద్యోగులు, కార్మికులు, ఇంజినీర్లు, ఆర్టిజన్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీపీపీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగులకు వేతన సవరణ-2022 వెంటనే అమలు చేయాలని, లేదంటే వేతన సవరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ పవర్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- పెరుగుతున్న ధరలకనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి వెంటనే విడుదల చేయాలని, మెస్, కాస్మొటిక్స్ చార్జీలను రూ.1500 నుంచి రూ. 3 వేలకు పెంచాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.3,500 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

వారి విద్యాసంవత్సరం పూర్తై చాలాకాలం అవుతున్నా రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. విద్యార్థులు కళాశాలల్లో సర్టిఫికెట్లు అడిగితే ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల కాలేదని, ఫీజు మొత్తాన్ని చెల్లించి సర్టిఫికెట్లు తీసుకుపోవాలని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల డబ్బుల్లేక తమ సర్టిఫికెట్లను తీసుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. దాంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లెనిన్ గువేరా, అశోక్ రెడ్డి, నాగేందర్ వీరేందర్, కార్యకర్తలు కవిత, సంధ్య, శివ, వేణు, వసు, అజయ్ తదితరులు ఉన్నారు.

పద్మరాజు కుటుంబానికి నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్ పరామర్శ



నవతెలంగాణ- హుజూర్‌నగర్ రూరల్

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసాపురంలో ఆదివారం రాత్రి గుండెపోటుతో సీపీఐ(ఎం) మండల నాయకులు, నవతెలంగాణ స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి బీవీఎన్ పద్మరాజు తండ్రి బొల్లేపల్లి వెంకటరాజు మృతిచెందిన విషయం విదితమే. కాగా, మంగళవారం వెంకటరాజు కుటుంబాన్ని నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ పరామర్శించారు. వెంకటరాజు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పద్మరాజును, ఆయన తల్లి అనసూర్యమ్మను, తమ్ముడు సీతరామరాజు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పద్మరాజు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్, బుక్‌హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి, బోర్డు సభ్యులు అనంతోజు మోహన్‌కృష్ణ, మాజీ సర్పంచ్ తంగేళ్ల వెంకటచంద్ర, గోపరాజు, పారుపల్లి శ్రీనివాస్‌రావు (శ్రీశ్రీ) కృష్ణమూర్తి, పారుపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 53 ఏండ్ల తర్వాత కలయిక
- సంతోషం వ్యక్తం చేసిన గుత్తా



నవతెలంగాణ -చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969-70లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఉరుమడ్ల గ్రామంలోని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వగృహంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి తన మిత్రులతో కలిసి సందడి చేశారు. మిత్రులతో కలిసి విద్యార్థి దశ అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యను నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే, తమ బ్యాచ్‌కు చెందిన ముగ్గురు మిత్రులు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేల చొప్పున సహాయం అందజేశారు. శాసన మండలి చైర్మెన్ హోదాలో బిజీగా ఉన్నా తమలో ఒకరిగా కలిసిపోయి పేరుపేరునా అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో గుత్తా సుఖేందర్ రెడ్డి సహచరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ఎ.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు జయారపు కృష్ణయ్య, అంజయ్య, పూర్వ విద్యార్థులు శీలా రాజయ్య, వెలుపెల్లి శంకరయ్య, నాంపెల్లి జనార్ధన్, పంతంగి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బండ ప్రకాష్ ముదిరాజ్‌కు అభినందనలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మెన్‌గా నియమితులైన బండప్రకాష్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వ కలిసి తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఎ.రాజేశ్వర్ యాదవ్ నాయకులతో కలిసి పూలబొకే అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బీసీ నాయకులు అన్ని రంగాల్లో రాణించాలని ముందు ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విజయ్ కుమార్, సాయి వర్ధన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అందరి బాధ్యత

చిలుక ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ- సరూర్‌నగర్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఓరుగంటి రవి గత కొన్ని రోజులు క్రితం పక్షవాతం వచ్చి, దాని వల్ల కంటికి సంబంధించి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉపేందర్ రెడ్డి వైద్య ఖర్చుల కోసం రవికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. పెద్దపూర సైదులు, కళ్యాణ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్, అనుదీప్, విజయ్, మాచర్ల వరుణ్, రాంబాబు, శంకర్ పాల్గొన్నారు.

శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా

100శాతం చెత్త సేకరణ

- జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్
- భారత దర్శన్ ట్రైనీ ఐఏఎస్ అధికారులకు

మున్సిపల్ అంశాలను వివరించిన కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆయా రాష్ట్రాల నుంచి ఇటీవల ఐఏఎస్ ఆఫీసర్లుగా ఎంపికై ముస్సోరి ఐఏఎస్ అకాడమిలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు జీహెచ్ఎంసీలో అమలు జరుగుతున్న పథకాల గురించి తెలుసుకునేందుకు హైదరాబాద్‌కు రెండు రోజుల పర్యటనలో భాగంగా వచ్చారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు శానిటేషన్, బడ్జెట్, ఈ-ఆఫీస్, యూసీడీ, అర్బన్ బయోవర్సిటీ, ఎలక్ట్రిసిటీ, అర్బన్ హౌసింగ్, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ, సీఆర్ఎంపీ పథకాలను కమిషనర్ లోకేష్‌కుమార్‌తో పాటుగా అన్ని విభాగాల హెచ్ఓడీలు నూతనంగా ఎంపికైన ఐఏఎస్‌లకు వివరించారు.

ఈ-ఆఫీస్, బడ్జెట్ నిర్వహణ, యూబీడీ కార్యక్రమాలు, మౌలిక సదుపాయం కోసం ఎస్ఆర్‌డీపీ, వైకుంఠ దామాలు తదితర పథకాలు బాగున్నాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు కొనియాడారు. జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌గా ఏర్పడిన నుంచి నేటి వరకు అమలు చేస్తున్న మున్సిపల్ అంశాలపై భారత దర్శన్ ఐటీపీ ట్రైనీ ఐఏఎస్ అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ వ్యాప్తంగా శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా 100శాతం చెత్త సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తున్నామన్నారు. హెల్త్ విభాగం ద్వారా కోవిడ్-19 సమయంలో వ్యాక్సినేషన్ డ్రైవ్ వంద శాతం నిర్వహించామన్నారు. కరోనా సమయంలో ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా నగరవ్యాప్తంగా కంటి సమస్యలు ఉన్నవారికి రీడింగ్ అద్దాలు, ప్రిస్క్రిప్షన్ అద్దాలను అందజేస్తున్నామని తెలిపారు. వెటర్నరీ విభాగం ద్వారా రేబిస్ టీకాలు ఇవ్వడంతోపాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంటమాలజీ విభాగం ద్వారా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా డ్రోన్‌ల ద్వారా చెరువులలో యాంటీ లార్వా నియంత్రణకు మందులను స్ప్రేయింగ్ చేస్తున్నామన్నారు.



నగరంలో ప్రతి కాలనీలలో దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహిస్తున్నామన్నారు. దోమలపై ఎప్పటికప్పుడు ఐ.ఇ.సి (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యునిటీ) ద్వారా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాల పాటు ప్రతీ ఇంటిలో స్వయంగా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నామని తెలిపారు. మూసి రివర్ ప్రాంతాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం రెవెన్యూ విభాగం అడిషనల్ కమిషనర్ జయరాజ్ కెన్నడి మాట్లాడుతూ ప్రాపర్టీ ట్యాక్స్ నందు కొత్తగా సెల్ఫ్ అసెస్మెంట్ ద్వారా మానవ ప్రమేయం లేకుండా నేరుగా పన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ట్రేడ్ లైసెన్సులను కూడా ఆన్‌లైన్‌లో జారీ చేయబడుతుందన్నారు. ఫైనాన్స్ ద్వారా వర్కర్స్ మానిటరింగ్ సిస్టం ద్వారా కాంట్రాక్టర్ యూజర్ నేమ్ ద్వారా నేరుగా పేమెంట్ అతని ఖాతాలోకి చేరుతుందన్నారు. జీహెచ్ఎంసీ ఈ-ఆఫీస్ ద్వారా 2100 డిజిటల్ కీలను అందజేసిందన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా శానిటేషన్ వర్కర్ల అటెండెన్స్, ఉద్యోగుల అటెండెన్స్‌ను ఆన్‌లైన్‌లో చేసిందన్నారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లను కూడా ఆన్‌లైన్ ద్వారా జారీ చేయబడుతుందన్నారు. ప్రతీ డాక్యుమెంట్‌ను 1960 సంవత్సరం నుండి జీహెచ్ఎంసీ పోర్టల్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. అర్బన్ బయోడైవర్సిటీ ద్వారా 19 మేజర్ పార్కులు, 17 థీమ్ పార్కులు, 985 కాలనీ పార్కులు, 730 పార్కులు సీడబ్ల్యూఏ ద్వారా, 20 పంచతంత్ర పార్కులతోపాటు తెలంగాణకు హరితహారం ద్వారా గ్రీన్ బెల్ట్ పెంపొందిస్తుందన్నారు. మీర్ ఆలం లేక్ పార్కు, కిషన్‌బాగ్ పార్కు, అర్బన్ ఫారెస్ట్ పార్కు (సురారం, మాదన్నగూడ, నాదర్ గుల్), ఫ్లైఓవర్ల కింద వర్టికల్ గార్డెన్స్, యాదాద్రి నేచర్స్ ఫారెస్ట్ మోడల్ (మియావకి), 466 స్పేస్ ఫ్రీ పార్కులు, 600 నర్సరీలతో వరల్డ్ ట్రీ సిటీగా ఏఐపీహెచ్ గుర్తించిందన్నారు. మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్, లేక్ ప్లాంటేషన్, ఈంచ్ బై ఈంచ్ ప్లాంటేషన్, 4846 కాలనీలలో ప్లాంటేషన్ నిర్వహణకు ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్‌ను 10 శాతం కేటాయించడం, ట్రేడ్ లైసెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర హరిత నిధి ద్వారా వెయ్యి రూపాయల చొప్పున తెలంగాణ హరితహారానికి అందజేస్తున్నామన్నారు. సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్, అర్బన్ లంగ్ స్పేస్ (మియావకి), చెరువుల పునరుద్దరణ, సుందరీకరణ, బల్కంపేట్ వైకుంఠదామం, ఉప్పల్ థీమ్ పార్కు, జంక్షన్ బ్యూటిఫికేషన్, మహావీర్ హరిణి పార్కులలో మొక్కలను పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అధికారులు (గ్రూప్-3) వినయ్‌సింగ్, ఉప్కర్‌సింగ్, రాజేంద్ర కుమార్, పరంజీత్‌సింగ్, శుభ్ కరణ్‌సింగ్, డా.అనిల్‌గణపత్‌రావు రామోడ్, అరుణ్ కుమార్ పురోహిత్, డిడి.కపాడియా, హర్షిలాల్ అటల్, నీలేష్ రమేష్ గట్నే, పటేల్ అశోక్ కుమార్ బాబల్ భాయ్, కల్పన అగర్వాల్, స్వామి దిలీప్ వీరపక్షప్ప, బానుదాస్ హరిభు పల్వే, పుష్ప సత్యని, అంతర్ సింగ్ నెహ్రా, గ్రూప్-7 అధికారులు పర్మిందర్ పాల్ సింగ్ సందు, జయిందర్ సింగ్ చిల్లర్, వివేక్ భారతి, డా.బ్రహ్మజీత్ సింగ్ ఉలక్, కరణ్ సింగ్, అనిల్ అన్నాసాహెబ్ పాటిల్, డా.రశ్మిశర్మ, సుభకర్ బాపురావు తెలంగ్, లీనా మోరేశ్వర్ బన్సద్, శైలేష్ కుమార్ కనుభాయ్ ప్రజాపతి, డా.ఘన్శ్యం, ధనాని సంజయ్ కుమార్ దేవర్ష్ భాయ్, ఖాజన్ సింగ్, డా.మనీషా అరోరా, ఇక్బాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇ.ఎన్.సి జియాఉద్దీన్, సీసీపీ దేవేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ విజయలక్ష్మి జయరాజ్ కెన్నడి, అన్ని విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటి ప్రచారం చేయాలి

మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- మీర్‌పేట్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరే విధంగా ప్రచారం నిర్వహించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్కేపురం డివిజన్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జిల్లెలగూడ ఎస్వైఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు కలిసికట్టుగా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆర్కేపురం డివిజన్లో ప్రతి కార్యకర్తరాబోయే రోజుల్లో కెసిఆర్ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిఇంటికి చేరే విధంగాప్రచారం నిర్వహించాలని, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ముందు ఉండి ఆదుకుంటానని అన్నారు. మతతత్వ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో, ప్రతి డివిజన్లో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్టీలోని నియోజకవర్గంలో స్థాయి నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలతో సంబంధాలు ఏర్పరచుకొని తమ దృష్టికి తీసుకురావాలని, తద్వారా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయడానికి సహకరించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బేర బాలకిషన్, ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహా రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు నగేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రామ్ నరసింహగౌడ్, వెంకటేష్‌గౌడ్, గొడుగు శ్రీనివాస్ రామాచారి, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, దుబ్బాక శేఖర్, దేవేందర్, నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, శైలజ రెడ్డి, పుష్పలత రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మీర్‌పేట్ శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీహెచ్ఎస్ నాదర్‌గుల్ ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ పి.సురేష్ కుమార్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పి.సురేష్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి కేంద్రీకరించేలా విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకెళ్లే విధంగా తీర్చిదిద్దడమే తమ సంస్థ ధ్యేయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రవీణ్, కో-ఆర్డినేటర్ రఘువంశీ, వైస్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, డీన్ నవీన్, ఏవో శ్రీకాంత్, సి బ్యాచ్ ఇన్‌చార్జి పెంటు సాహెబ్, టెన్త్ ఇన్‌చార్జిలు ప్రణయ్ పార్ధ, దీప్తి, ప్రైమరీ ఇంచార్జి విజయలక్ష్మి, ప్రిప్రైమరీ ఇంచార్జి మంజు భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ శ్రీ చైతన్యలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో



నవతెలంగాణ-సంతోష్‌నగర్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ శ్రీ చైతన్య హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో నిర్వహించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ సయ్యద్ ఖాసిం అలీ. ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ యం.రాజు సీసీఎంబిలో శాస్త్రవేత్తగా తన అనుభవాలను పంచుకొని నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. జోనల్ ఏ.జి.ఎం. సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులను శాస్త్ర, సాంకేతిక రంగాలలో బాగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సైన్స్ మోడల్స్, ఎగ్జిబిట్స్, ఎక్స్పిరిమెంట్స్ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ ఎగ్జిక్యుటివ్ డీన్‌ప్రవీణ్, ఆర్.ఐ.లు రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ రఘువంశీతో పాటు వైస్‌ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, రాకడమిక్ డీన్ వెంకటరమణ, ప్రైమరీ ఇన్‌చార్జి లక్ష్మి, ఇన్‌చార్జిలు సతీష్, సత్యనారాయణ, స్వాతి, కళ్యాణి, కల్పన, అనిత, కృష్ణారెడ్డి, మల్లీశ్వరి, వసుంధర, భారతి, లలిత, భవానీ, పి.కల్పన తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్స్ దోహదం

లయోలా మోడల్ స్కూల్ చైర్మెన్ వెంకట్రావు



నవతెలంగాణ-వనస్థలిపురం

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయటానికి సైన్స్ ఫెయిర్స్ ఎంత పడతాయని లయోలా మోడల్ స్కూల్ చైర్మెన్ వెంకటరావు తెలిపారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని లయోలా మోడల్ స్కూల్లో మంగళవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు చైర్మెన్ వెంకట్రావు మాట్లాడుతూ చదువు, ఆటపాటలతో పాటు విద్యార్థులు ఉన్నత శిఖరానికి అధిరోహించటానికి వారిలో ఉన్న నైపుణ్యతను వెలికితీయటానికి సైన్స్ ఫెయిర్స్ దోహదపడతాయి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కిడ్స్‌ను ఆయన నేరుగా సందర్శించి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, ఇన్‌చార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో



వనస్థలిపురం పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో మంగళవారం ఉదయం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్‌ఫేర్ ఎగ్జిబిషన్‌ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, స్కూల్ యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్‌లను పరిశీలించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సైన్స్‌ఫేర్‌ల వల్ల విద్యార్థులకి మేదోశక్తి లభిస్తుందని, విద్యార్థులకు మరింత జ్ఞానం పెరుగుతుందని, భవిష్యత్తులో విద్యార్థులు మేధో సంపన్నులు కావడానికి ఇలాంటి సైన్సుఫేర్లు దోహదపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, డీన్ సృజన్, ఏవో మల్లేష్, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రసన్న, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రఘుపతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

జస్టిస్ బి.చంద్రకుమార్



నవతెలంగాణ - మీర్‌పేట్

ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి సమాజ మార్పు కోసం కృషి చేయాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. సైన్స్ డే సందర్భంగా జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో బాలాపూర్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో సమాజంలో మూఢనమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకున్న విద్యార్థులు వాటి గుట్టు విప్పి ప్రజలకు చెప్పాలని, మంచి పౌరులుగా సమాజం పట్ల క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. సర్ సివి రామన్ ఇతర సైంటిస్టుల వలె కొత్త కొత్త అన్వేషణలు చేస్తూ సమాజం ప్రగతి వైపు నడిచే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. సైంటిస్ట్ జి రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ చదువు కాకుండా శ్రద్ధగా అర్ధం చేసుకుని సృజనాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు యు. సాయి బాబా, మండల ప్రధాన కార్యదర్శి టీవీ జీకే రాజు, రిటైర్డ్ సైంటిస్ట్ వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు కిషోర్, ప్రధానోపాధ్యాయులు సరళ, రిటైర్డ్ హై స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర రాజు, సైన్స్ టీచర్ శంకరయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వక్ఫ్ బాధితుల సమస్యను పరిష్కరించాలి

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన సీనియర్ జర్నలిస్టు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు ఎడువేల కుటుంబాలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యను త్వరగా పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నాడు సీనియర్ జర్నలిస్టు కల్యారి రాములు తెలంగాణ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసి సమస్యకు సంబంధించిన అంశాన్ని కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కల్యారి రాములు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ముప్పై సంవత్సరాల క్రితమే లే అవుట్‌గా చేసి ఇండ్లు నిర్మాణం చేశారని, వాటికి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయ్యిందని, బ్యాంకు లోన్లు కూడా వచ్చాయని అన్నారు. ముప్పై ఎండ్ల నుండి గ్రామపంచాయతి, కార్పొరేషన్‌కు ట్యాక్సీలు చెల్లిస్తున్న వారికి కూడా ఇప్పుడు వక్ఫ్ భూమి అంటూ నిషేధిత జాబితాలో పెట్టడం వలన అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలను సానుకూలంగా విన్న రెవెన్యూ ముఖ్య కార్యదర్శి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ సర్కార్‌కు ఇవే చివరి రోజులని, మళ్లీ అధికారులోకి వచ్చే పరిస్థితి లేదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రకాశ్ రెడ్డి అన్నారు. 'ప్రజాగోస బీజేపీ భరోసా'లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బూత్‌ల సంఖ్య 229, 230, 231 శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లోకి నెట్టేసిన బీఆర్ఎస్ సర్కార్‌కు రాబోయే ఎన్నికల్లో జనం బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రభుత్వం మోసపూరితమైన మాయమాటలతో ప్రజలను తప్పుడు వాగ్దానంతో మోసం చేసి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎందరో బలిదానాల, త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకుంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా రాష్ట్రంలో బీజేపీకి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు తూళ్ళ నరసింహగౌడ్, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మెన్ కొత్త రామ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంద్రు పురుషోత్తం, సానం అంజయ్య, పలుస శ్రవణ్ కుమార్‌గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్, మైలారంబాబు, ప్రధాన కార్యదర్శులు మధు శ్రీకాంత్ రెడ్డి, యంజాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు తూళ్ళ వసంత, మారగొని సునీత, బీజేవైఎం జిల్లా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కారిడార్ పనులను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ ప్రభుత్వ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ఎల్బీనగర్‌లో మంగళవారం పర్యటించారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలో హబ్సిగూడ నుండి మూసి బ్రిడ్జి వరకు, మూసి బ్రిడ్జి నుండి ఎల్బీనగర్ వరకు జరుగుతున్న మోడల్ కరిడార్ పనులను పరిశీలించారు. ఉప్పల్ శిల్పారామం దగ్గర పనులను పరిశీలించారు. మోడల్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెచ్.ఎం.డి.ఏ అధ్వర్యంలో ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద 25 కోట్లుతో నిర్మిస్తున్న స్కై వాక్ పనులను కూడా పరిశీలించడం జరిగింది. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలను అందుబాటులోనికి తీసుకు రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఎస్.పంకజ, చీఫ్ ఇంజనీర్, హెచ్.ఎం.డి.ఏ, బిఎల్ఎన్ రెడ్డి, ఎల్బీనగర్ జోన్ ఎస్.ఈ అశోక్ రెడ్డి, జీ.హెచ్.ఎం.సి ఇంజనీర్లు పాల్గొన్నారు.

గడువు ముగిసిన వస్తువులకు మళ్లీ స్టిక్కర్

- ఘరానా వ్యాపారుల గుట్టు రట్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ-బోడుప్పల్

గడువు ముగిసిన వస్తువులను నగరం నుండి తీసుకొచ్చి వాటికి ఇంకో స్టిక్కర్ అతికించి వ్యాపార సముదాయాలకు తరలిస్తు ఘరానా మోసానికి పాల్పడు తున్న ఓ ముఠా గుట్టురట్టు చేసిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. మేడిపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డి కాలనీలో హైదరాబాద్ బేగంబజార్‌కు చెందిన అంబాలాల్ జైన్ (58) శ్రీ హరి హంత్ లాల్ ఎంటర్ ప్రైజెస్ పేరిటా డిస్ట్రిబ్యూషన్ నిర్వహిస్తున్నాడు.

అతను నగరంలోని బేగం బజార్‌లోని వివిధ షాపుల్లో గడువు ముగిసిన చాక్లెట్, తినుబండారాలు, బిస్కట్లు, శానిటరీ ప్యాడ్స్ ఇంకా రోజువారీగా ఇంట్లో ఉపయోగించే వస్తువులను తీసుకువచ్చి ఇక్కడ మరో లేబుల్స్ తయారు చేసి గడువు ముగిసిన వస్తువులపై అతికించి మరలా షాపులకు తరలించి విక్రయించడం జరుగుతుంది. మంగళవారం నాడు విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్వోటి పోలీసులు సదరు కార్యాలయంపై దాడి చేసి అందులో పనిచేసే నరేష్ బోరా, ఉమాకాంత్, జైన్ కమల్‌లను అదుపులోకి తీసుకున్నారు. సదరు దుకాణాన్ని సీజ్ చేసి లేబుల్స్ మరియు కంప్యూటర్ హర్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్న పోలీసులు సీజ్ చేసిన వస్తువుల విలువ సుమారు రూ.6లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

టి.టి.డి తరహాలో యూపీఐ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం టి.టి.డి తరహాలో జల ప్రసాదం ప్లాంట్ తమ స్వంత నిధులతో ఏర్పాటు చేయుటకు రాజు వేగ్నేష ఫౌండేషన్ వారు అంగీకరించి సంస్థ చైర్మెన్ శ్రీ కోటి రాజు సతీమణి బాల సరస్వతి మంగళవారం దేవస్థానమునకు విచ్చేసి, స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరము ప్లాంటు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించిన స్థలంలో పూజ నిర్వహించారు. స్వామి వారికి ఇ-హుండీ ద్వారా విరాళములు అందించుటకు గాను దేవస్థానము పేరున యు.పి.ఐ. స్కానర్ ఏర్పాటు చేసి ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మెన్ మరియు ధర్మకర్తల ద్వారా ఆవిష్కరించారు.

భక్తులు యు.పి.ఐ ద్వారా నేరుగా తమ విరాళముల చెల్లింపులు చేయవచ్చును. ఆలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తిస్తున్న చంద్రమా ప్రశాద్ వయసు రీత్యా మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మెన్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది, దేవాల యమునకు విచ్చేసిన భక్తులు, దాతలు, మాజీ ధర్మకర్తలు శ్రీ చంద్రమా ప్రసాద్ అర్చకుల వారిని ఘనంగా సన్మానించి వారి శేష జీవితం సుఖప్రదంగా సాగాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ, చైర్మెన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, మొరిశెట్టి శ్రీనివాస్, చేగోని మల్లేష్ గౌడ్, చాతిరి అఖిల సాగర్, నర్రె శ్రీనివాస్, చలమల యాదిరెడ్డి, దేవరపల్లి వెంకట్ రెడ్డి, సి.హెచ్. అనిత, పద్మాల శంకర్, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు హాజరయ్యారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-హయత్‌నగర్

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్న ప్రభ మాట్లాడుతూ సర్ సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులందరూ విజ్ఞాన శాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేయాలని, కొత్త ఆవిష్కరణలకు తెర తీయాలని సూచించారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలని తెలిపారు. సైన్స్ పరిణామ క్రమం గురించి వివరించారు. సైన్స్ అంటేనే విశ్లేషణాత్మకంగా ఆలోచించడమని, తద్వారానే సైన్స్ పురోగమిస్తుందని తెలియజేశారు. డాక్టర్ డి.వి.రావు మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం రామన్ ఎఫెక్ట్ ప్రకటించిన రోజని ఆయన పరిశోధన గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు అవేస్ మోయుద్దీన్, డాక్టర్ డీ.వీ.రావు,గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, వృక్షశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ రత్న మంజుల, మమత, అనురాధ, సుభాషిణి, డాక్టర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ ప్రసన్న లక్ష్మి కోరారు. మంగళవారం వెంకటేశ్వర స్వామి మండపంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు తప్పనిసరిగా కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డ్‌తో ఈ శిబిరానికి వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అంధత్వ నివారణ మార్గాలను చూపుతామన్నారు. ప్రభుత్వం పేదలకు అత్యున్నత నాణ్యత గల వైద్యం వారి ముంగిటకు తెచ్చిందనీ, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయప్రద, వైద్య సిబ్బంది సురేందర్ రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు అనుమతులు మంజూరు చేయండి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో శ్మశాన వాటిక కోసం అనుమతులు మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌ను దమ్మాయిగూడ మున్సిపల్ ఛైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 142, 143 లో శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించినందున మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి హెచ్ఎండీఏ ద్వారా శ్మశాన వాటి కోసం స్థలం ప్రొసిడింగ్ కాపీలు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కేటీఆర్ హామీనిచ్చారని ఛైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య పాల్గొన్నారు.

విదేశాలకు వెళ్లేందుకు సర్టిఫికెట్ల విక్రయాలు

నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఏడుగురు నిందితుల అరెస్టు
నకిలీ సర్టిఫికెట్లు, 4 ల్యాప్‌టాప్‌లు, స్టాప్స్, రూ.20వేల నగదు స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో



విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఏడుగురు నిందితులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు, ఛాదర్‌ఘాట్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ సర్టిఫికెట్లు, 4 ల్యాప్‌టాప్‌లు, స్టాప్స్, రూ.20వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ చక్రవర్తి వివరాల ప్రకారం మలక్‌పేట్‌కు చెందిన మహ్మద్ హబీబ్, చిలకలగుడాకు చెందిన అబ్దుల్ రావూఫ్, సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్, ఈద్‌బజార్‌కు చెందిన షానవాజ్‌ఖాన్, నాంపల్లికి చెందిన ఎండీ జుబేర్, మల్లపల్లికి చెందిన సల్మాన్ ఖాన్, మలక్‌పేట్‌కు చెందిన ఎండీ అబ్దుల్ సత్తార్‌లు ముఠాగా ఏర్పడ్డారు. పలు ప్రాంతాల్లో కన్సల్టెన్సీలను ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషనల్ మార్కెటింగ్ చేసే ఢిల్లీకి చెందిన సునీల్ కపూర్‌తో చేతులు కలిపారు. అతని సాయంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లోని యూనివర్శిటీలు, స్కూల్స్, కాలేజీలకు చెందిన సర్టిఫికెట్లను నకిలీ చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్ఎస్‌సీతోపాటు ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర సర్టిఫికెట్లను తయారు చేస్తున్నారు. యూకే, యూఎస్ఏతోపాటు తదితర దేశాలకు వెళ్లేవారికి, పీజీ చేసే అభ్యర్థులకు వాటిని విక్రయిస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.50వేల నుంచి లక్షల్లో వసూళ్లు చేస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛాదర్‌ఘాట్ పోలీసులతో కలిసి నిందితులను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ఢిల్లీకి చెందిన సునీల్ కపూర్ కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఎస్ఐలు షేక్ బురాన్, ఎన్.శ్రీశైలం, వీ.నరేందర్, కే.నర్సింములు, బీ.క్రిష్ణా, తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ట్రాన్స్‌కో ఏఈ అనిల్ కుమార్





నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర ట్రాన్స్ కో ఏఈ అనిల్ కుమార్ రూ.12వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చీర్యాల గ్రామంలోని 60 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్ మెటల్ కాంట్రాక్టుగా తీసుకున్న గుత్తేదారు బాల నరసింహ బిల్లు పెండింగ్‌లో ఉండటంతో ఆ బిల్లు మంజూరు చేయాలని గుత్తేదారు పలుమార్లు ట్రాన్స్‌కో ఏఈ అనిల్ కోరారు. తనకు లంచం ఇస్తేనే బిల్లు ఇస్తానని వేధింపులకు గురి చేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో కీసర మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయానికి చేరుకున్నారు. బాధితుడి నుంచి రూ.12వేలు లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ అనిల్ కుమార్ వద్ద రసాయనాలు పోసి ఉన్న రూ.12వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఆస్తులపై ఏఈ అనిల్ కుమార్ ఇండ్లలో సోదాలు జరుగుతున్నాయని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అనిల్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు.

3న డివిజన్ బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఈ నెల 3వ తేదీన జరిగే డివిజన్ బూత్ కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కోరారు. మంగళవారం తన కార్యాలయంలో బూత్ కమిటీ ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ లావణ్య జంగయ్య, నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇజాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సీనియర్ నాయకులు కర్రే జంగయ్య, మహిళా ప్రెసిడెంట్ లలిత, సెక్రెటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, మహిళా నాయకురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఈ సమావేశంలో భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉద్యోగ కల్పన రంగాల్లో పెట్టుబడులు పెంచాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పన రంగాల్లో పెట్టుబడులు పెంచాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మల్కాజిగిరి మండల కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మల్కాజిగిరి కార్యదర్శి ఎం.కృపాసాగర్ మాట్లాడుతూ ఆహారం, మందులపై జీఎస్‌టీ రద్దు చేయాలని కోరారు. పేదలకు 5 కిలోల సబ్సిడీ బియ్యంతోపాటు 5 కిలోల ఉచిత బియ్యం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలనీ, సంపన్నులపై సంపద వారసత్వం పన్ను విధించాలన్నారు. సంపన్నుల పన్ను రాయితీలు ఉపసంహరించుకోవాలనీ, కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు .కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలతోపాటు, నిరుద్యోగులకు తీరని నష్టం కలిగించిందని చెప్పారు. తగినంత బడ్జెటు కేటాయింపులు లేవన్నారు. కేవలం సంపన్నులకు మేలు చేకూర్చే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఇది సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బి.నర్సింగ్ రావు, మంగ పాల్గొన్నారు.



ఎల్బీనగర్ జోనల్ వెటర్నరీ అధికారి జాదవ్ నాయక్‌కి కుక్కల బెడద మూలంగా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి వారికి వినతి పత్రం ఇస్తున్న ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎం.లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు రేగొండ వెంకులు, కందడి సుధాకర్ రెడ్డి. నవతెలంగాణ-కాప్రా

'మేరు' వేడుకల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ లో మేరు సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై మేరు సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి జీవన విధానంలో బట్టలు ఎంతో ముఖ్యం అన్నారు. ఎన్ని అధునాతన మిషన్లు వచ్చినా కుట్టు మిషన్ స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదన్నారు. కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేనుగంటి విజయకుమార్, కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కిరాణ దుకాణంలో గంజాయి చాక్లెట్ల విక్రయాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



కిరాణ దుకాణంలో గంజాయి చాక్లెట్లు, హాషిష్ బాల్స్‌ను విక్రయిస్తున్న దంపతులతోపాటు మరో వ్యక్తిని హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్(హెచ్-ఎన్ఈడబ్ల్యూ)తోపాటు మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 660గ్రాముల గంజాయి చాక్లెట్లు, హాషిష్ బాల్స్‌తోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ చక్రవర్తి వివరాల ప్రకారం హాఫీజ్‌పేట్‌కు చెందిన డీ.చౌదరీ, శాంతీ దేవీ స్థానికంగా కిరాణం దుకాణాన్ని కొనసాగిస్తున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలని మియాపూర్‌కు చెందిన మహేందర్ కుమావత్‌తో చేతులు కలిపారు. అతని ద్వారా గంజాయి చాక్లెట్లు, హాషిష్ ఆయిల్ బాల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఒక్కోచాక్లెట్, బాల్‌ను రూ.100లకు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితులు రాజస్థాన్ నుంచి వాటిని తెప్పించుకుంటున్నట్టు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు.

'మానవ అక్రమ రవాణా'పై న్యాయ విజ్ఞాన సదస్సు

తెలంగాణ-నేరేడ్‌మెట్/కాప్రా



న్యాయ విజ్ఞాన సదస్సు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదర్యంలో మంగళవారం ఈసీఐఎల్‌లోని సాయి సుధీర్ డిగ్రీ, పీజీ కాలేజీలో మానవ అక్రమ రవాణా గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కమ్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శంకర్ శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడారు. మానవ అక్రమ రవాణా, మహిళా చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. న్యాయ సేవాధికార సంస్థల చట్టాల గురించి, ఉచిత న్యాయ సహాయం గురించి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కోట రామ చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, కుషాయిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేందర్ యాదవ్, 120 మంది విద్యారులు పాల్గొన్నారు.

కుక్కల నివారణపై సమావేశం

నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శంకర్ అధ్యక్షతన సర్కిల్ పరిధిలో కుక్కల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రమాదాల గురించి వివిధ కాలనీల సంక్షేమాల ప్రతినిధులు ప్రజలు వివిధ కాలనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుక్కల కట్టడికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోనల్ వెటర్నరీ అధికారి జాదవ్ నాయక్, కాప్రా సర్కిల్ ఏఎంహెచ్ఓ స్వప్న రెడ్డి, ప్రాజెక్టు సీఈవో వెంకటేశం, బీజేపీ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, వెంకటాచలం, ఎం.లక్ష్మణ్ గౌడ్, రమేష్ యాదవ్, ఆర్.వెంకులు, సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, కందాడి సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రీతి ఆత్మహత్యపై అనుమానాలు

నవతెలంగాణ-కాప్రా



ప్రీతి ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయనీ, సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం ఛైర్మన్ పత్తి కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లనే దళిత గిరిజన బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు విపరీతంగా అవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రీతి ఘటనపై ప్రభుత్వం కఠినంగా దోషులను శిక్షించకపోతే రాష్ట్రంలోని దళిత, గిరిజనులందరితో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

జన విజ్ఞాన వేదిక జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కాప్రా



జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా స్థానిక కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలోని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో వేదిక సీనియర్ నాయకులు దుర్గా చారి జన విజ్ఞాన వేదిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవమే కాకుండా జాతీయ సైన్స్ డే కూడా అన్నారు. దేశంలో సైన్స్ డే నిర్వహణ అత్యవసరమన్నారు. ప్రపంచమంతా వైజ్ఞానికంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో కొందరు మన దేశ పౌరులు, మన ప్రభుత్వ పెద్దలు మూఢనమ్మకాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. దేశాన్ని 3వేల ఏండ్ల నాటి అనాగరిక సమాజంలోకి లాక్కెళ్లిపోతున్నారన్నారు. ఈ ప్రమాదంలో నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే దేశ పౌరులు అందరూ వివేకం ప్రదర్శించాలన్నారు. సైన్స్‌ని వెన్నుముకగా చేసుకుని ప్రగతి పథంలో నడవాలన్నారు. నేడు అనేక మీడియా సంస్థలు రాజకీయాలు, సినిమాలు, పూజలు, జ్యోతిష్యం, క్రికెట్ వంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదన్నారు. మరీ ముఖ్యంగా ప్రజలకు వైజ్ఞానిక అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయన్నారు. ఎక్కువ శాతం మీడియా సంస్థలు ఈ విధంగానే ప్రవర్తిస్తున్నాయన్నారు. 33 ఏండ్లుగా జన విజ్ఞాన వేదిక ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను అంధవిశ్వాసాలను తొలగించేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ని పెంచడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగరాజు, జన విజ్ఞాన వేదిక నాయకులు గురు బ్రహ్మారెడ్డి, శివప్రసాద్, రామ్మోహన్, వెంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని హిమాయత్‌నగర్ మండల ఉప విద్యాశాఖాధికారిణి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన అనేక ప్రాజెక్టులను ప్రదర్శించే సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. అమెరికన్ ఇండియన్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో రాకెట్, డ్రోన్ ప్రోటోటైప్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. అదేవిధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థులు గ్యాస్ డిటెక్టర్ పల్స్ రేటు డిటెక్టర్‌ను సిద్ధం చేశారు. విద్యార్థులు ఆర్డునో బోర్డ్ బ్రెడ్‌బోర్డ్, సెన్సార్‌ని ఉపయోగించి వివిధ ప్రాజెక్టులను రూపొందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో విజయలక్ష్మి ఆసక్తికర ప్రయోగాలను తిలకించి విద్యార్థులను ప్రశంసించడంతో పాటు వారి ప్రతిభ పాటవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు రుక్మణి దేవి, వనజ, రాము, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీలో రూ.45లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. గతంలో ఈ కాలనీలో చిన్న డ్రైనేజీ పైపుల స్థానంలో పెద్ద పైపులు వేయడం పూర్తి కావడంతో వెంటనే రోడ్లు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపట్టినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బాల నర్సింహ, వెంకన్న, జాయింట్ సెక్రెటరీ జగన్ మోహన్ రెడ్డి, కాలనీ వాసులు లక్ష్మి కాంతయ్య, చిట్టయ్య, రవీందర్ రెడ్డి, అంజయ్య, కరుణాకర్ రెడ్డి, సత్తెమ్మ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపునకు రావాలని ఆహ్వానం

నవతెలంగాణ-కాప్రా



వీపీహెచ్ఎస్ స్కూల్ గాంధీనగర్ కాప్రాలో అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్, చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌కి రావాలని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ యాజమాన్యం ఆహ్వానించింది.

గ్రీన్‌హిల్స్ కాలనీలో బాలుడిపై వీధి కుక్కల దాడి

నవతెలంగాణ-నాచారం



వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడు చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ చెందిన ఆరేండ్ల బాలుడు ఇంట్లో నుంచి బయటకు వస్తున్న క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా వచ్చి దాడికి ప్రయత్నించగా చాకచక్యంగా తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమయానికి బాలుని అక్క బిగ్గరగా అరుస్తూ కుక్కలను చెదరగొట్టడంతో భయాందోళనలతో బాలుడు కిందపడి గాయాల పాలయ్యాడు. అప్పటికే ఓ కుక్క తన వెనుక భాగంలో కుక్క కాటు పడినట్లుగా నిర్ధారణకు వచ్చిన తల్లిదండ్రులు బాలున్ని వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స అందించారు.

ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కాప్రా సర్కిల్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో డాక్టర్ ప్రీతి మృతికి ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ప్రీతి సీనియర్ వేదింపులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధానికి పర్యవేక్షణ కమిటీలు, కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి కోశాధికారి సఫియా సుల్తానా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మనమ్మ, యాదమ్మ, ఎస్.రేణుక, రాజమణి, నిర్మల, ఎన్.రేణుక, రవళి, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భార్య మరణంతో మనస్థాపానికి గురై భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ ఎస్ఐ నాగరాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ లో నివసిస్తున్న శింప భారత్(34) ఆర్టీసీలో మెకానిక్ గా పని చేస్తున్నాడు. ఇటీవల అతని భార్య మరణించగా అతను అది తట్టుకోలేక తాగుడుకు బానిసై సరిగ్గా తిండి తినేవాడు కాదు. అలాగే ఉద్యోగానికి వెళ్లకుండా ఉండేవాడు. ఈ క్రమంలో అతని ఆరోగ్యం క్షిణించింది. మంగళవారం ఉదయం అతను తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డీఆర్‌డీవో శాస్త్రవేత్త ఆత్మహత్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో డీఆర్‌డీవో శాస్త్రవేత్త ఆత్మహత్య సంచలనం రేపింది. వ్యాపారంలో స్నేహితుడు మోసం చేశాడనే ఆవేదనతో డీఆర్‌డీవో శాస్త్రవేత్త వనం రమేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండకు చెందిన వనం రమేశ్ (38) నగరంలోని కంచన్ బాగ్ డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నాడు. కాగా కొంత కాలం కిందట స్థానికంగా ఉండే ఓ బ్యాంకులో దాదాపు కోటి రూపాయలు రుణం తీసుకొని స్నేహితునితో కలిసి వ్యాపారం మొదలు పెట్టాడు. అయితే వ్యాపారంలో స్నేహితుడు మోసం చేశాడనే ఆవేదనకు గురైన ఆయన మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. రమేశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

వీధి కుక్కల ప్రమాదాల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

- అంబర్‌పేట ఘటన బాధిత బాలుడికి జీహెచ్ఎంసీ తరఫున రూ. 6 లక్షల ఎక్స్ గ్రేషియా
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- అధికారులు, కార్పొరేటర్లతో మేయర్ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వీధికుక్కల ప్రమాదాలు నివారించడం అందరి బాధ్యత అని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని కోరారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులు, వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు చొప్పున కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు, వెటర్నరీ అధికారులతో, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి డిప్యూ టీ మేయర్ శ్రీలత, కమిషనర్ డీఎస్.లోకేష్ కుమార్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వీధికుక్కల నివారణకు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. శానిటేషన్ వర్కర్స్ స్థాయి నుంచి ఏఎంఓహెచ్, డీసీలు, కార్పొరేటర్ వరకు అందరి బాధ్యత ఉంటుందని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా అఖిలపక్ష కమిటీని వేయనున్నట్టు తెలిపారు. అందుకు ఆయా పార్టీల నుండి ఇద్దరి పేర్లను ప్రతిపాదించాలని తెలిపారు. కుక్క కాటు నివారణ కోసం ప్రతీ ఒక్కరు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. అంబర్‌పేట్ ప్రమాదంలో మరణించిన చిన్నారి కుటుంబానికి మేయర్ తరుపున రూ.2 లక్షలతో పాటు తన నెల సరి గౌరవ వేతనం లక్ష రూపాయలు, డిప్యూటి మేయర్ ఒక నెల గౌరవ వేతనంతో పాటు సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు తమ నెల గౌరవ వేతనం అందించేందుకు తీర్మానించారు. వాటితో పాటు జీహెచ్ఎంసీ తరపున రూ. 6 లక్షల ఎక్స్ గ్రేసియా అందజేయనున్నట్లు మేయర్ తెలిపారు. దీంతో పాటు ప్రభుత్వానికి నివేదిక పంపి కుటుంబానికి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మేయర్ తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు ఎనిమల్ బర్త్ కంట్రోల్, స్టెరిలైజేషన్, వాక్సినేషన్ వేయుటకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. కుక్కలను పట్టుకోవడానికి ప్రస్తుతం ఉన్న 30 వాహనాలతో పాటు అదనంగా మరో 20 వాహనాలను ఏర్పాటు చేసి ఒకొక్క వాహనానికి ఐదుగురు సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ రోజు జరుగుతున్న 150 స్టెరిలైజేషన్ ప్రక్రియను ఇక నుండి నూతన పరిజ్ఞానంతో 400 నుండి 450 కుక్కలకు స్టెరిలైజేషన్ చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గార్బేజ్‌ను కూడా వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఈ విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేదిలేదని మేయర్ హెచ్చరించారు. కార్పొరేటర్‌కు తెలియకుండా అవగాహన కార్యక్రమాన్ని చేయవద్దని, ఒకవేళ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుక్కలను పట్టుకోవడానికి వెళ్లిన సందర్భంలో ఆ ఏరియా కార్పొరేటర్ సంతకం, ధవీకరణ చేయాలని తెలిపారు.

కమిషనర్ డీఎస్.లోకేష్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5 ఎనిమల్ కేర్ సెంటర్‌లను సందర్శించి అక్కడ అవసరమైన సదుపాయాలు సూచించాలని, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో డాక్టర్లను నియమించడం జరుగుతుందని, ఎనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు, రేబీస్ టీకాలపై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ సంవత్సరం కుక్కల గణన చేస్తామని తెలిపారు. నగరంలో మటన్, చికెన్ షాపుల వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా కవర్లను అందజేస్తామన్నారు. ఇప్పటికే వారికి నోటీసులు జారీచేయడం జరిగిందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో కోతుల బెడదకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పశువులను కూడా వెనువెంటనే గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్లమ్ లెవల్ ఫెడరేషన్‌లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కుక్కలను పట్టే వాహనాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేసేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వీధికుక్కలను పెంచుకోవడానికి ముందుకు వచ్చినవారికి ఫ్రీ లైసెన్సు, రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలిపారు. వాటి చికిత్సను కూడా త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ వెటర్నరి విభాగం ద్వారా సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తామన్నారు. ప్రత్యేకంగా జాయింట్ కమిషనర్లను నియమించి క్షేత్రస్థాయిలో వీధి కుక్కల ప్రమాదాలపై పర్యవేక్షణ జరుపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ శాఖా పరంగా చేపడుతున్న చర్యలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్(హెల్త్) శతిఓజా, జాయింట్ కమిషనర్లు సంధ్య, శశిరేఖ, ఉమ, శైలజ, కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్, విజయారెడ్డి, నర్సింహారెడ్డి, రాజశేఖర్, వెంకటశ్వర్, శ్రావణ్, శంకర్ యాదవ్, మహ్మద్ సలీమ్ బేగ్, మహ్మద్ సోహెల్, సి.ఎన్.రెడ్డి, ఇ. విజయ్ కుమార్ గౌడ్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు బ్లూక్రాస్ హైదరాబాద్, పీపుల్స్ ఫర్ ఎనిమల్, ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ, నవోదయ ఎనిమల్ వెల్ఫేర్ సొసైటి, వెట్స్ సొసైటి ఫర్ ఎనిమల్ వెల్ఫేర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ధీటుగా రాణిస్తున్నారు



- డీఈవో రోహిణి
- ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని విభాగాల్లో రాణిస్తుండటం సంతోషకరమని డీఈవో రోహిణి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 12 ఎన్బీటీ నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నేషనల్ సైన్స్‌డే సందర్భంగా హెచ్‌సీఎల్, నిర్మాణ్ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ నమూనాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీ పడి రాణిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు. ప్రతి యేటా జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పదికి పది జీపీఏ సాధిస్తుండటం మంచి పరిణామమన్నారు. అదే విధంగా సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు మొక్కుబడిగా కాకుండా ఆలోచింపజేసేలా నమూనాలను ఏర్పాటు చేశారని అభినందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏడు పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు ఈ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారని 80 కిపైగా నమూనాలను ఇక్కడ ప్రదర్శించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ సీఈవో మయూర్, సీవోవో అనురాధ, వీహెచ్ఎల్ సీవోవో రామ్ శ్రీనివాస్, హెచ్‌సీఎల్ సీనియర్ పీఎం మహేందర్, ఐబీఎం ప్రతినిధి నవీన్, ఉపాధ్యాయులు అనిత, అలివేలు, గాయత్రి, జ్యోతి, లీలా కూరాకుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థం 40 నెంబర్ బస్సు సర్వీస్ పునరుద్ధరణ

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రయాణికుల సౌకర్యార్థం 40 నెంబర్ బస్సు సర్వీసును పునరుద్ధరించడం జరిగిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. అశోక్ నగర్ మీదుగా వెళ్లే 40 నంబర్ ఆర్టీసీ బస్సు సర్వీసును మంగళవారం అశోక్ నగర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 నంబర్ బస్సును దారి మళ్లించడంతో అశోక్ నగర్, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు తన దష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దాంతో ఆర్టీసీ, ట్రాఫిక్ ఉన్నత అధికారులతో తాను చర్చించి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గతంలో మాదిరిగానే 40 నెంబర్ సర్వీసు ప్రజలకు తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా 45 ఎఫ్ బస్సు సర్వీస్ కూడా పునరుద్దించడం జరిగిందని తెలిపారు. దాంతో ప్రజలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డిపో మేనేజర్ టి కిషన్ రావు, కళ్యాణి, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జై సింహ, బీఆర్ఎస్‌కేవీ యూనియన్ నాయకుడు సీసా నరసింహ గౌడ్, కంట్రోలర్ జి .జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎస్ఎన్ చారి, బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మెన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా దినోత్సవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



- మార్చి 7న మార్క్స్ భవన్‌లో సభ
- పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ

నవతెలంగాణ-అంబర్‌పేట

ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రామిక మహిళా పోరాటదినంగా పాటిస్తూ స్త్రీ, పురుష సమానత్వానికి పోరాడదామని, పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదాన్ని తిప్పికొడదామని ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ పిలుపునిచ్చింది. మార్చి 7న విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ వద్ద సభ నిర్వహిస్తున్నామని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. మంగళవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, ప్రతినిధులు కావేరి, పుష్ప, సంతోషి, శ్వేత తదితరులు మాట్లాడుతూ మహిళల హక్కులపై గతంలో ఎన్నడూ లేనంతగా దాడులు జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కుల, వర్గ, మత వివక్షతను పెంచుతున్నాయన్నారు. ఒక్క మహిళలపైనే కాకుండా దళితులపైన, మైనార్టిలపై దాడులకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం పోత్సహిస్తున్నదని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అయితే ఉపాధి అవకాశాలు మాత్రం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడా పెరిగిన జాడ లేదన్నారు. పట్టణ ప్రాంతాలలో గతంలో ఎన్నడూ లేనంతగా ఏ హక్కులు లేని అసంఘటిత రంగ కార్మికులు పెరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీతి హత్యకు మనువాదమే కారణమన్నారు. ప్రీతి హంతకుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఉద్యమ నేత తుంగ బాలుకు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



ఓయూ జియాలజీ విభాగం నుంచి ఉద్యమ నేత, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు తుంగ బాలు డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ జె. రత్నాకర్ పర్యవేక్షణలో "పెట్రోలాజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఆన్ ది యాదగిరిగుట్ట గ్రానైట్స్, యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్, సదరన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి బాలు సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని ఓయూ ఎగ్జామి నేషన్ బ్రాంచి అధికారులు పరిశీలించి పీహెచ్డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్టు ప్రకటన విడుదల చేశారు. తన పరిశోధనలో భాగంగా తుంగ బాలు రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లలో ప్రచురితమ య్యాయి.

తుంగ బాలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఈ క్రమంలో ఎన్నో కేసులు ఆయన మీద నమోదవడంతో పాటు జైలు జీవితాన్ని సైతం గడిపారు. గతంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీఆర్ఎస్వి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జిగా, టీఎస్ జేఏసీ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఒకవైపు ఉద్యమం, విద్యార్థి రాజకీయాలను నడిపిస్తూనే మరోవైపు తన పరిశోధనను సైతం పూర్తి చేసి పీహెచ్‌డీని సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, విద్యార్థి నాయకులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పరిశోధన పూర్తయ్యేందుకు ఆశీస్సులు అందజేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, తల్లిదండ్రులు, గురువులు, సహకరించిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు.

విజ్ఞాన జ్యోతి హై స్కూల్‌లో ట్రాఫిక్ భద్రతపై అవగాహన

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ లోని విజ్ఞాన జ్యోతి హై స్కూల్ లో మంగళవారం బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జి శంకర్ రాజు, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట టీటీఐ సిబ్బంది, సీహెచ్ జ్యోతి డబ్ల్యుఎస్ఐ, డబ్ల్యుహెచ్‌సి వి.షామల, మాజిద్ ఖాన్, చిరంజీవి మార్గదర్శకత్వంతో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ కుమారి పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ గురించి ప్రస్తా వించారు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహనను పీపీటీ ద్వారా వివరించారు. సమాజంలో, క్రమశిక్షణ, ఐక్యత, చిన్నప్పటి నుంచి సమయాన్ని వథా చేయకుండా ఉండేలా వివరించి వారి సందేహాలను తీర్చారు.ఈ కార్యక్రమంలో 135 మంది కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ అంటేనే ప్రశ్న

- ప్రశ్న ప్రమాదంలో పడితే ప్రగతి ఆగిపోతుంది
- సైంటిస్ట్ డాక్టర్ జె.స్వరాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రశ్న అంటేనే సైన్స్ అని ప్రశ్న ప్రమాదంలో పడ్డప్పుడు ప్రగతి ఆగిపోతుందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసర్చ్ ఇన్స్టిట్యూషన్ సైంటిస్ట్ డాక్టర్ జె స్వరాజ్ అన్నారు. భారతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలాజీ ఆధ్వర్యంలో ప్రపంచం -సైన్స్ -మానవ అభివృద్ధి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మొక్క లాంటి వారిని, సైన్స్ విధానాన్ని అందించి సైన్స్ పట్ల సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు ఈ మధ్యకాలంలో సెల్‌ఫోన్‌లకు బాగా అడిక్ట్ అవుతున్నారని, వాటిని విజ్ఞానం కోసం ఉపయోగించాలి తప్ప వాటికే అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం అంటే సైన్సుకు దగ్గరగా ఉండడమే అన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో పిల్లల ఆలోచనలకు ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఉమెన్స్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభా లక్ష్మీ మాట్లాడుతూ సైన్స్ అంటేనే మార్పు ,విజ్ఞానం అన్నారు. విజ్ఞానం ఉంటే సమాజం ముందుకు తీసుకుపోవడమని, అజ్ఞానాన్ని ఎవరు సమాజం ముందుకు తెచ్చిన చరిత్ర హీనులుగా నిలుస్తారని చెప్పారు. విద్యార్థులు స్వతహాగా ఆలోచించి ప్రయోగాలు చేయాలన్నారు. విజ్ఞాన దర్శన వ్యవస్థాపకులు టీ రమేష్ ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులను ఎంతో ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో బాలోత్సవ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్ సోమయ్య ఉపాధ్యక్షులు సుజావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రీతి హత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

- ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రవి నాయక్

నవతెలంగాణ-ఓయూ

డాక్టర్ ధరావత్ ప్రీతి హత్య పైన సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఓయూ ఆధ్వర్యంలో ఓయూలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూ గణిత విభాగం హెడ్ ప్రొ. కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఉండి నేటి సమాజంలో జరుగుతున్నటువంటి అమానుష్యమైన దాడిని ఎదుర్కోవాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ. ప్రీతి హత్య పైన సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ చేపట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి యావజీవ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ చట్టాలను పటిష్టంగా అమలు చేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రీతి కుటుంబంలో ఒకరికి గ్రూప్ 1 ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ అండగా ఉండి

సైన్స్‌తో దేశం సుస్థిర అభివృద్ధి

- ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ నక్క లింగయ్య
- సిటీ కళాశాలలో విజ్ఞానశాస్త్ర దినోత్సవం



నవతెలంగాణ-ధూల్‌పేట్

సైన్స్‌తో దేశం సుస్థిర అభివృద్ధి చెందిందని ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్.నక్క లింగయ్య అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, రసాయన శాస్త్ర విభాగం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. బాల భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. విప్లవదత్ శుక్లా, రసాయన శాఖ అధిపతి డాక్టర్.ఏలూరి యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయనతో పాటు ముఖ్య అతిథులుగా, అఖిల భారత రాష్ట్రీయ శిక్షా జాతీయ సంయుక్త కార్యదర్శి గుంతా లక్ష్మణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సుస్థిర అభివద్ధిలో ప్రేరకాల వినియోగం? అనే అంశంపై వివరించారు. హైడ్రోజన్ ఉత్పత్తి, బయోమాస్ నుంచి డీజిల్ తయారీ, ప్లాస్టిక్స్ పునర్వినియోగంపై తెలియజేశారు. వాహనాలలో కాలుష్య నివారణ, బయోడిజిల్, ఉత్ప్రేరకాల తయారీ, వినియోగాన్ని సవివరంగా చెప్పారు. గుంతా లక్ష్మణ్ మాట్లాడుతూ.. భారతదేశ వారసత్వ విజ్ఞాన సంపద అయిన పురాతన కట్టడాలు, కోణార్క్, రామప్ప మొదలైన వాటిలో వాడిన శాస్త్ర సాంకేతిక నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. ప్రపంచానికి విశ్వగురువు కావడానికి మిసైళ్ల రూపకర్త ఎ.పి.జె.అబ్దుల్ కలాం, వందేమాతర రైలు నిర్మాత సుధాంశ, దక్షణ భారతదేశం నుంచి మొదటిసారి నోబుల్ బహుమానం పొందిన సర్.సి.వి.రామన్ నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. దేశానికి క్రయోజెనిక్ ఇంజన్, కోవాక్సిన్ తయారు చేసి యావత్ దేశానికి ఉచితంగా అందించే శాస్త్రవేత్తలుండడం గర్వకారణమని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు.ఈ సదస్సులో డాక్టర్. దయానంద్, అమత వసంత, అనిల్ పాల్గొన్నారు.

- అందరినీ ఆకర్షించిన ఎగ్జిబిషన్..

సైన్స్ డే సందర్భంగా బౌతిక శాస్త్ర విభాగం నిర్వహించిన ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ఉత్సాహంతో బయో ప్లాస్టిక్, ఓజోన్ సంరక్షణ, పర్యావరణ సంరక్షణకు అవసరమైన మోడల్స్ ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ లో ఉత్తమమైన వాటికి నగదు బహుమతులు అందించారు ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్. డాక్టర్.నైన వినోదిని, డాక్టర్. పర్వతాలు, డాక్టర్.వాసుదేవ రెడ్డి, డాక్టర్.చిన్నకష్ణ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'సైన్సు - సమాజం - శాస్త్రీయ దృక్పథం' పై సెమినార్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్సు - సమాజం - శాస్త్రీయ దక్పథం అనే అంశంపై సెమినార్‌ను మంగళవారం బోరబండలో బాలుర గురుకుల పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపల్ పి వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా.సోమ మర్లలి మాట్లాడుతూ.. శాస్త్ర ప్రగతే దేశప్రగతికి కీలకమని, దేశంలో శాస్త్రరంగాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంచుకోవాలన్నారు. ఈ దిశగా జేవీవీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సైన్స్ ను దేశ ప్రగతికి మాత్రమే వాడుకోవాలని, కాని నేడు వ్యాపార వర్గాల లాభాల కోసం సైన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో బీటీ ప్రయోగం సైన్స్ దుర్వినియోగానికి తాజా ఉదాహరణ అని స్పష్టం చేసారు. నేడు ప్రపంచవ్యాపితంగా శాస్త్రవేత్తల హెచ్చరికలను నిర్లక్ష్యం చేస్తున్నందున, పర్యావరణ మార్పులు ఆందోళనకర రీతులలో పెరుగుతున్నాయని చెప్పారు. గ్రీన్ హౌస్ వాయువుల విడుదల కూడా విచక్షణారహితంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రపంచంలో అనేక పట్టణాల నీట మునుగుతున్నాయని గుర్తుచేసారు. వీటన్నిటిని అధిగమించాలంటే విద్యార్థుల, ప్రజా చైతన్యమే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఎంతో విపులంగా సమాధానమిచ్చారు. సీనియర్ నాయకులు మోహన్ మాట్లాడుతూ సష్టి క్రమాన్ని, జీవ పరిణామాన్నితల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చదివి, పిల్లలకు వివరిస్తూ సైన్స్ ను ముందుకు తీసుకెళ్ళాలని ప్రశ్నించే స్వభావము ఏర్పరుచుకోవాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి రాజా, జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర రావు గారు, సీనియర్ నాయకులు మోహన్ గారు ,ఎస్ జితిన్, బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి.వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు జి .దానియేలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయి సుధీర్ డిగ్రీ అండ్ పి.జి కళాశాల, ఈ.సి.ఐ.ఎల్ లో మానవ అక్రమ రవాణా గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కమ్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి అధ్యక్షత వహించి మానవ అక్రమ రవాణా, మహిళా చట్టాలు గురించి విద్యార్థులకు అవగాహనా కలిగించారు. న్యాయ సేవాధికార సంస్థల చట్టాల గురించి, ఉచిత న్యాయ సహాయం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి జిల్లా కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ కోట రామ చంద్ర రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపాల్ పద్మ, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు. సుమారుగా 120 మంది విద్యారులు పాల్గొన్నారు.



మొదటి రాష్ట్రపతికి డిప్యూటీ మేయర్ నివాళ్లు



నవతెలంగాణ-ఓయూ

దేశ మొట్టమొదటి రాష్ట్ర పతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా మంగళవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పులమాల వేసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి నివాళులు అర్పించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలిచేవారు అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కృష్ణవేణి ఉన్నత పాఠశాల (రహింపుర)పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రప్రదర్శన(సైన్స్ ఫెయిర్) నిర్వహించారు. విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యంశాలకు అనుగుణంగా వాటికి సంబంధించిన ప్రదర్శనలను నమూనాల రూపంలో ప్రదర్శించారు సైన్స్ ఫెయిర్ ద్వారా చెప్పారు. ఈ ప్రదర్శనలో పాఠశాలలోని విద్యార్థులు పాల్గొని విద్యుత్ ఉత్పాదకత, బ్యాటరీ సహాయంతో పవర్ సప్లై అయ్యే విధానం , నీటి పరిశుభ్రత (ప్యూరిఫైయర్), ఎన్నెన్నో అంశాలను నమూనాలతో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం జి.బెన్నీ ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవిస్తూ ప్రోత్సహించాలి



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- టీ చాంపియన్ షిప్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలను గౌరవిస్తూ ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఛాయ్ పెట్టండి - లక్షలు గెలవండంటూ హై బిజ్ టీవీ ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో మార్చి 26న జరిగే 2వ ఎడిషన్ టీ చాంపియన్ షిప్‌నకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఇది అద్భుత కార్యక్రమమని కొనియాడారు. హైదరాబాద్‌కు టూరిస్టులను ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు. ఛాయ్ మనందరి జీవితంలో ఒక భాగంగా పెనవేసుకుపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటు, టీ ఛాంపియన్ షిప్ - 2023లో పాల్గొనే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని హై బిజ్ టీవీ ఎండీ ఎం. రాజ్‌గోపాల్ వెల్లడించారు. అతివలు ఎక్కువ సంఖ్యలో ఈ కాంపిటీషన్ లో పాల్గొనేలా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మహిళల్లో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హై బిజ్ టీవీ సీఈవో డాక్టర్ జె. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

హై బిజ్ టీవీ టీ ఛాంపియన్ షిప్ - 2023ని టీ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆమోదించింది. మార్చి 26న జరిగే ఈ టీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే వారు మార్చి 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ అవకాశం కేవలం మహిళలకు మాత్రమే. https://hybiz.tv/teachampionship 2023 లింక్ ద్వారా తమ వివరాలు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అందరికన్నా రుచిగా టీ తయారు చేసి ఫస్ట్ ప్లేస్ లో నిలిచిన మహిళకు లక్ష రూపాయల బహుమతి దక్కుతుంది. సెకండ్ ప్రైజ్ కింద రూ. 50 వేలు, థర్డ్ ప్రైజ్ కింద రూ. 25 వేలు అందజేస్తారు. ఐదుగురు రన్నరప్స్ రూ. 10 వేల చొప్పున క్యాష్ రివార్డు పొందుతారు.

నాయీ బ్రాహ్మణుల ఉపాధికి అడ్డుపడే వారిని నియంత్రించండి

నవతెలంగాణ-దుండిగల్



నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ఇతర కులస్థులు క్షౌర షాపులను ఏర్పాటు చేసి వారి కుల వృత్తికి, వారికి ఆర్థికంగా నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో వారిని నియంత్రించాలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కైలాష్, ఎల్లయ్య, రామకృష్ణ, చంద్రశేఖర్, వేణుగోపాల్, రామకృష్ణ, యాదగిరి, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నవతెలంగాణ-శామీర్‌పేట



వైద్య విద్యార్థిని ధారావత్ ప్రీతి మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ శామీర్‌పేట బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం శామీర్‌పేటలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌ను ప్రభుత్వం నియంత్రించలేక పోతుందన్నారు. ర్యాగింగ్‌తో మృతి చెందిన ప్రీతి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలనీ, కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీని సస్పెండ్ చేయాలనీ, ప్రీతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమిచ్చి అన్ని విధాలా ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా నేషనల్ సైన్స్ డే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగస్త్య అంతర్జాతీయ సంస్థ, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సంయుక్తంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో సైన్స్ నమూనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నజీమోద్దీన్, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, విజయలక్ష్మి, ఉమా వసుంధర, సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ స్కూల్‌లలో మంగళవారం " నేషనల్ సైన్స్ డే " ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. 8, 9వ తరగతి విద్యార్థులు సుమారు 150 నమూనాలను తయారు చేసి విజ్ఞానిక శాస్త్రాన్ని వాటి నైపుణ్యాలను చిన్నారులు ప్రదర్శించారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యాపక బందాన్ని విద్యార్థులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటిరెడ్డి. అకాడమిక్ డైరెక్టర్ సుర రవిచంద్ర రెడ్డి అభినందించారు.

జగద్గిరిగుట్ట : విద్యార్థులు చిన్ననాటి నుంచే మెదడుకు పదును పెడితే భిభవిష్యత్తులో మేధావులు అవుతారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరి నగర్ లోని అశోక్ మెమోరియల్ చాణిక్య హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాధికారి ఆంజనేయులు, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్,



మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, కుత్బుల్లాపూర్ మండల ట్రస్మా అధ్యక్షురాలు, పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ అల్వాల వనజ అశోక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ఆకతులను తిలకించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ట్రస్మా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, సభ్యులు ఛాయాదేవి, ఈశ్వర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పవన్, షబానా ఆఫ్రోజ్, బాలరాజు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు



ప్రొఫెసర్, డైరెక్టర్ ఆఫ్ ఏనాల్యుయేషన్ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రాన్యువల్స్ ఇండియా లిమిటెడ్ ఉపాధ్యక్షులు, చైర్మన్ లైఫ్ సైన్స్ ఫార్మాఫోరం, డాక్టర్ ప్రశాంత్ కుమార్ సైంటిస్ట్, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, మేడ్చల్ జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లయ్య చారి, జెవివి జిల్లా నాయకులు, అనంత కుమార్, సమతా విభాగ కన్వీనర్ రాఖీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ : నూతన్‌కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కవితజీవన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం



సందర్భంగా అగస్త్య అంతర్జాతీయ సంస్థ సహకారంతో పాఠశాలలో సైన్స్ నమూనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, వార్డు సభ్యుడు యూనిస్ పాషా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు యునిస్ పాషా, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు విజయ్, రమాదేవి, పద్మ రావు గ్రామ పెద్దలు జీవన్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో మంగళవారం నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల



సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలతో కళాశాలలోని విద్యార్థులు, కళాశాల చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు దుండిగల్ పాఠశాల గౌడవెల్లి పాఠశాల గుండ్ల పోచంపల్లి పాఠశాల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల సాంకేతిక ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ప్రెసిడెంట్ డాక్టర్ జి అమర్నాథ్, స్టూడెంట్ క్లబ్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నల్లగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : బావి భారత మేధావులు నేటి విద్యార్థులేనని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి ఆంజనేయులు అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సంజయ్ పురి కాలనీలోని వైష్ణవి టెక్నో స్కూల్లో నిర్వహించిన వైద్యానికి ప్రదర్శన (2023)ను ఆయనతోపాటు మేడ్చల్ జిల్లా మేనేజ్మెంట్ అసోసియేషన్ సలహాదారులు పి. శివయ్య కుత్బుల్లాపూర్ అధ్యక్షులు రావుల వరప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్, నర్సింహులుగౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు గౌడ్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సరస్వతి నరేందర్ రాజు, వర్కాల నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట : అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తుంకుంట మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ బి.రాజ్ కుమార్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు వసంత కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి శివలింగం, ఉపాధ్యాయులు వెంకటేశం, మేరీ, తిరుమలేశు, నాగ శారద, అన్నపూర్ణ, అమీనా, రజినీ, శ్రీదేవి, శైలజ, వరలక్ష్మి, శ్వేత పాల్గొన్నారు.



క్యాపిటల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ కు చెందిన క్యాపిటల్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అదరహో అనిపించారు. యూనివర్సిటీ స్థాయిలో 10/10, గ్రేడ్ పాయింట్లతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి విజయ బావుటా ఎగరవేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ టి.హేమలత ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరనీ, అందుకు ఈ ఫలితాలే నిదర్శనం అన్నారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు తక్కువ ఫీజులతో ఈ ప్రాంతంలోనే తమ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. బీకాం కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన మెరుగు సాయికుమార్ ,మానస భాటి, జె.రితిక, బీఎస్సీ కోర్సులో ఎం.పూజిత, సిహెచ్. నందన, ఆయేషా ఫిర్దోస్, వి.సంధ్య కుమారి, సయ్యద్ అస్లామ్,లు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను మెమెంటో లతోపాటు పుష్పగుచ్ఛాలు అందజేసి ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

ప్రాంగణ నియామక పత్రాలు అందజేత

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్, డైరెక్టర్, టి.హేమలత ప్రాంగణ నియామక పత్రాల ద్వారా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు పత్రాలను అందజేశారు. క్యాపిటల్ విద్యార్థులు టాప్ (ఎం.ఎన్. సి)కంపెనీలో రూ.3 లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిభతో కూడిన అధ్యాపక బృందం, ప్రాక్టికల్ సెమినార్లు, ఇండస్ట్రియల్ విజిట్లు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించడం వల్లనే ఉత్తమ ఫలితాలతో ప్రాంగణ నియామక పత్రాలు సాధించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించండి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ ఫేస్ - 2లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, కరెంట్, స్ట్రీట్ లైట్స్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో కాలనీవాసులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగేష్, ఆంజనేయులు, నవీన్, సునీల్, శ్రీకాంత్, సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దోమల బెడదపై ఎంటమాలజీతో సమావేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మూసాపేట కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల మూసాపేటలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఎంటమాలజీ ఏఈ నగేష్, సిబ్బందితో దోమల బెడద పై సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్‌లో దోమల సమస్య విపరీతంగా ఉందన్నారు. దోమలు విజృంభిస్తున్నాయనీ, వాటి వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. దోమల నివారణకు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించిన కార్పొరేటర్, దోమల నివారణకు మీరు చేస్తున్న ఫాగింగ్‌తో దోమలు చనిపోవట్లేదని తెలిపారు. దోమలు బెడదకు గల కారణాలేంటని ప్రశ్నించారు. చెరువులలో ఉన్న గుర్రపుడెక్క తొలగింపుపై ఆరా తీశారు. ప్రతి కాలనీ, బస్తీలో దోమల విజృంభణ పై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. దోమల నిర్మూలనకు వెంటనే చర్యలు చేపట్టి దోమల బెడదకు ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ఓజాస్ అస్తెటిక్స్ పెడెమాపై ఈ-బుక్ విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఓజాస్ అస్తెటిక్స్ లిపెడెమా తన మెడికల్ కండిషన్‌పై ఈ-బుక్‌ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఇది దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా మాదాపూర్‌లోని జూబ్లీ రిడ్జ్ హోటల్‌లో మంగళవారం ంన్యూవియన్ వైద్య పరికరాన్ని విడుదల చేసింది. రెన్యూవియన్ చర్మాన్ని బిగుతుగా మార్చడానికి శస్త్రచికిత్స చేసే ప్రక్రియ. ఈ ప్రక్రియ ఇన్వాసివ్ సర్జరీ, పొడిగించిన పనికిరాని సమయం లేదా పెద్ద శస్త్రచికిత్స మచ్చలు అవసరం లేకుండా వదులుగా ఉండే చర్మాన్ని బిగుతుగా, రిఫ్రెష్ చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఈ సేవను ప్రారంభించడం కోసం ఓజాస అస్తెటిక్స్ యుఎస్ఏలోని రెనివియన్‌తో జతకట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా వినయ్ కుమార్ పువ్వల, సింహాద్రి షిప్పింగ్ లాగ్, ప్రైవేట్ లిమిటెడ్, అనీషా బుసా, మిస్ ఇండియా 2023 ఎఫ్ఐఐ (ఫ్యాషన్ ఇన్‌సైడ్ ఇండియా) డాక్టర్ నాగేష్ వాడ్రేవు, డైరెక్టర్ అండ్ ప్లాస్టిక్ సర్జన్ ఓజాస్ ఈస్తటిక్స్ వ్యవస్థాపకుడు, సహ వ్యవస్థాపకుడు డాక్టర్ సీతాలక్ష్మి వాడ్రేవు, బారీ గోర్డాన్ రిగ్బీ డైరెక్టర్ సేల్స్ రెన్యూవియన్ యుఎస్ఏ సురేష్ ఫౌండర్ అండ్ చైర్మన్ జిత్రి లేజర్స్, ఇండియా, అతను ప్రారంభ ప్రసంగం చేసి సభకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ పువ్వల మాట్లాడుతూ ఈ రెన్యూవియన్ పరికరం వ్యాధికి, సౌందర్య సాధనాలకు మధ్య సన్నటి రేఖలా ఉంటుందన్నారు. అందుబాటు ధరలో ఉంటుందన్నారు. రోగులలో చర్మం, గోర్లు, వెంట్రుకల సంబంధిత సమస్యలను నయం చేసేందుకు వివిధ సాంకేతికత, వినూత్న పద్ధతులను రెన్యూవియన్ కలిగి ఉందన్నారు. ఉత్తర భారతదేశంలోని రోగుల సంఖ్యకు చికిత్స చేయడానికి ఇది ఒక వినూత్న పద్ధతి అనీ, చికిత్స కోసం కెనడా, గల్ఫ్ ఇతర దేశాల నుంచి కొంతమంది రోగులు వస్తున్నారని తెలిపారు. బారీ గోర్డాన్ రిగ్బీ అండ్ డైరెక్టర్ ఆఫ్ సేల్స్ రెన్యూవియన్ పై వివరించారు. "మిడిమిడి ఆవిష్కరణల యుగంలో, రెన్యూవియన్ సాధ్యమైన వాటిని మెరుగుపరచడానికి, శక్తివంతం చేయడానికి, పునర్నిర్మించడానికి ఉపరితలం కిందకు వెళుతుంది. రెన్యూవియన్ అనేది రోగులకు శారీరకంగా ఫలితాలతో మానసికంగా ప్రయోజనం చేకూర్చేందుకు సహాయపడే బ్రాండ్ - వారు ఊహించలేని విశ్వాసాన్ని సృష్టిస్తుంది. 'రెన్యూవియన్ అత్యంత శక్తివంతమైన కణజాల సంకోచం పరికరం అందుబాటులో ఉందని డాక్టర్ శ్రీనగేష్ వాడ్రేవు చెప్పారు. ఈ ప్రక్రియ అంతర్గతంగా పని చేస్తుందని, అయితే సాధారణ పరికరాలు కేవలం చర్మం ఉపరితలంపై పని చేస్తాయని ఆయన చెప్పారు.

విద్వేష ప్రసంగాలు చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మేడ్చల్



దేశంలో విద్వేష ప్రసంగాలతో మతాల మధ్య గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ మహిళా అధ్యక్షురాలు షిబా, సౌత్ ఇండియా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షుడు ఆర్ఎస్ జె థామస్, రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రొండా మల్లారెడ్డి అన్నారు. రొండా మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో మత ధర్మాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బైరి నరేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్వేష ప్రసంగాలు చేయాలని బైరి నరేష్ కు సూచనలు, సలహాలు ఇస్తున్న వ్యక్తుల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికో డాక్టర్ ప్రీతి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విద్యాసంస్థలలో ర్యాగింగ్‌లు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీతి మరణానికి కారకులైన నిందితులని కఠినంగా శిక్షించలని ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్వాల్ దయానంద్, సిద్దిపేట్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు పెంటమ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ఎల్లవేళల కృషి

నవతెలంగాణ-దుండిగల్



ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రగతి యాత్రలో భాగంగా సప్తగిరి ఎంక్లేవ్ స్టేట్ బ్యాంక్ కాలనీలో పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పరిధికి చెందిన సప్తగిరి ఎంక్లేవ్ స్టేట్ బ్యాంక్ కాలనీలో 'ప్రగతి యాత్రలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ మేరకు పాదయాత్ర చేస్తూ అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. మంచినీటి పైప్ లైన్లు, నూతనంగా భూగర్భ డ్రైనేజీ, పార్క్ అభివృద్ధి, సీసీ రోడ్ల ఏర్పాటుతో పాటు పలువురు, కోతులు, కుక్కల బెడద సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని త్వరలో పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు మురళి, రామకృష్ణ రెడ్డి, ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ కాలనీ, హైదర్ నగర్ చెరువు వద్ద పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేశారు. అనంతరం అలీ తలాబ్ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులను ఇరిగేషన్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్మశానవాటికలలో జరుగుతున్న అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్డు నంబర్ ఆరు వద్ద డ్రైనేజ్ లైన్ మార్పు కోసం కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో డివిజన్‌లో అత్యావసరం ఉన్న చోట, ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యం అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రశాంతి, సూపర్వైజర్ నరేంద్ర, వాటర్ లైన్ మెయిన్ ఈశ్వర్, జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఎఫ్ఐ శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ విశ్వం, హైదర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొన్న స్థలం కబ్జా ఎట్లా అవుతుంది

నవతెలంగాణ-మేడ్చల్



కూలీ నాలి చేసుకొని కష్టపడి సంపాదించుకున్న పైసలతో కొనుక్కున్న స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెలి 3వ వార్డులోని కొందరు నాయకులు మున్సిపాలిటీ కార్యాలయంలో అసత్యపు ఫిర్యాదులు చేస్తున్నారని బాధితురాలు వై.ప్రేమీల మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. అత్వెలిలో 2021లో ఇంటి నంబర్ 231 ప్రసాద్ అనే వ్యక్తి వద్ద గ్రామ కంఠం స్థలం 40గజాలు కొనుగోలు చేసి ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుంటే కొందరు కావాలని అసత్యపు ఫిర్యాదులు చేస్తున్నారు. కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు చేయడం పట్ల ఆవేదన వెళ్లగక్కారు. ఈ స్థలం తప్ప తమకు ఎలాంటి ఆధారం లేదనీ, కూలి నాలి చేసుకుని కొనుకున్న స్థలంపై అసత్యపు ఫిర్యాదులు ఎలా చేస్తారని ఆమె ప్రశ్నించారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XXVII ADDL.CHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 189 of 2021

Between :
Somesh Chanbus Swamy .....Petitioner
And
Mohd Ziauddin &others ... Respondents

To.
2. M/S OLA Fleet Technologies Pvt Ltd
Rep by A. Keshaw Sinha S/o not known to Petitioner, Aged About: Major, Occ: owner Of Shift Car Br.No.TS-10-UB-0663
R/o.H.No9-2-233 ti 239/1&2
Rezimental Bazar, Secudrabad,
Telangana-500025

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation and the same is posted for your appearance on 7-03-2023.

You are advised to appear on 7-03-2023 at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)
E.BALA KRISHNA,
V. SHANTHI
M.PRASHANTH
Advocates
H. No.5-12-186-/8,Mangapura, H.B. Colony,Moula Ali, Hyderabad – 500040
Counsel for Petitioner

IN THE COURT OF THE XXth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 2773 of 2022

Between:-
Yousuf Ali Khan .....Plaintiff
And
Kallurkar Santosh Kumar .....Defendant

To
Kallurkar Santosh Kumar s/o. K. Bojanna
R/o. Ground Floor of House bearing No.6-3-902/7/2, Raj Bhavan Road, Somajiguda, Hyderabad.
Sir,
Take notice that the above named plaintiff has filed the above said suit against you for possession, recovery of arrears of rents and damages and that the matter is stands posted to 10-03-2023 for your appearance at 10.30 am and on your failure the court will decide the matter in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sushil Kumar Jaiswal
Advocate
3-5-1082/1, Narayanguda, Hyd-29.
Cell: 9246882202.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL R.R.DISTRICT, AT IBRAHIMPATNAM
O.S. No. 72 of 2023

Between:-
Smt V Naga krishnaveni & Another ......Plaintiffs
AND
Sudheer Vallabhaneni & Another .....Defendants

NOTICE

To
Whomsoever it may concern
Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above said suit against you for declaration to declare them as legal heirs of Late Katragadda Soubhagya Lakshmi w/o V Veere Raghavendhra rao, before the above Hon'ble Court and the said suit is posted on 09-03-2023 at 10.30 A.M. for any objections from whomsoever it may concern.

Therefore, you are hereby requested to appear in the above said suit proceedings either in person or through an advocate on 09-03-2023 at 10.30 A.M. before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law

// BY ORDER OF HON'BLE COURT //
V. KIRAN KUMAR GOUD
P. SRIKANTH
ADVOCATES
Plot no. 673, Malla Reddy Nagar, Phase-II, Gajularamaram, Hyderabad - 500055.
Cell: 9949101886.

IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-cum-V METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, UPPAL AT: LB.NAGAR
O.S.NO 1709 OF 2022

BETWEEN
1.PINISETTY LEELA KUMARI,
W/o Late Pinisetty Satyanarayana,
Aged about 74 years, Occ: Housewife.
Near Kiran Function Hall, West Venkatapuram,R/o H.No.1 20-340, Venkata Sai Nagar Colony,
Secunderabad- 500 010
2.PINISETTY RAVI KUMAR,S/o Late Pinisetty Satyanarayana,Aged about 52 years, Occ: Private Service,R/o H.No.1-20-340, Venkata Sai Nagar Colony, Near Kiran Function Hall, West Venkatapuram,Secunderabad - 500 010.
.....PLAINTIFFS

1.THE TAHSILDAR,
Ghatkesar Mandal,Medchal-Malkajgiri District.
2.ALL CONCERNED
....DEFENDANTS

D-2 ALL CONCERNED
AND

The Plaintiffs had filed the above sult for declaration to declare them are the legal heirs of deceased Pinisetty Satyanarayana who died on 11.09.2010 and Consequently declare the Plaintiffs as successor of Suit Schedule Property I.e., Plot No.1258, admeasuring 200 sq.yds or 167.28 sq.mts in Sy No.743,situated at Korremula Village, Ghatkesar Mandal, the then Ranga Reddy District and now Medchal-Malkajgiri District and bounded on NORTH: 30 Feet,Wide Road, SOUTH: Plot No.1265, EAST: 25 Feet Wide Road, WEST: Plot,No.1259. The Hon'ble Court was pleased to order for publication of this 06.03.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble notice for your appearance in the above suit and the matter is posted to Court either personally or through your authorized counsel or otherwise the s of Law. matter will be adjudicated in due process Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
MOHAMMED ZUBAIR AKRAM
ADVOCATE
#2-3-717, First Floor Beside Masjid, Lalbagh, Amberpet, Hyderabad - 500 013. Phone: 9949862999

PUBLIC NOTICE

The general public hereby informed that **SYED AHMED 8/0. SYED WAJID,** aged about 33 years, Occ: Business, R/a.H.No.17-31-235, Chandra Nagar, Yakutpura, Hyderabad has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad., by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections Right, claim, utle, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **SYED AHMED S/O. SYED WAJID,** and no claim or no objection of any kind thereafter will be entertained

SCHEDULE OF THE PROPERTY A

All that the House bearing Municipal No. 17-31-235, admeasuring 56.00 Sq.Yds., Situated at Chandra Nagar, Yakutpura, Hyderabad., and bounded by:
NORTH Sub-Road,SOUTH Neighbours House.EAST:Neighbours House
WEST:Neighbours House

SCHEDULE-B

First Legal Opinion in respect of all that the House bearing Muniaipal No. 17-3-B/234), Comprising of Ground Floor and First Floor, admeasuring 66.60 Sq.Yds., Situated at Chandra Nagar, Yakutpura, Hyderabad., and bounded by:NORTH: Road 20 ft Wide,SOUTH :Neighbours.
EAST:House No.17-3B-235
WEST :House No. 17-3B-233

A VENKATESHWAR RAO B.A.L.L.B
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72
Cell. 9391093566, 8519985749

బుమ్రా అవుట్

- ఐపీఎల్ 16కూ దూరమైన పేసర్
- త్వరలోనే వెన్నునొప్పికి శస్త్రచికిత్స



ముంబయి : టీమ్ ఇండియా పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా మరో ఆరు నెలలు ఆటకు దూరం కానున్నాడు!. వెన్నుకు స్ట్రెస్ ఫ్రాక్చర్‌తో పలుమార్లు జాతీయ జట్టుకు దూరంగా ఉండిపోయిన జస్‌ప్రీత్ బుమ్రా.. త్వరలోనే వెన్నునొప్పి గాయానికి సర్జరీ చేయించుకోనున్నాడు. ఈ మేరకు బీసీసీఐ, జాతీయ క్రికెట్ అకాడమీ వర్గాలు వెల్లడించాయి. గాయం తీవ్రత నేపథ్యంలో బీసీసీఐ వైద్య బృందం బుమ్రాకు సర్జరీ ఆప్షన్ ఇవ్వగా.. అందుకు బుమ్రా అంగీకరించినట్టు సమాచారం. బుమ్రా శస్త్రచికిత్సకు వెళ్తే కనీసం ఆరు నెలలు ఆటకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 16 సీజన్‌లో అతడు ఆడే అవకాశాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి.

ఐసీసీ టీ20 ప్రపంచకప్, అంతకముందు దక్షిణాఫ్రికాతో స్వదేశంలో టీ20 సిరీస్‌కు దూరమైన బుమ్రా.. జూన్ 7న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనున్న ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు సైతం అందుబాటులో ఉండే అవకాశం కనిపించటం లేదు. జాతీయ క్రికెట్ అకాడమీ బృందం బుమ్రా అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాయి. బీసీసీఐ సైతం బుమ్రాకు వీలైనంత త్వరగా సర్జరీ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో స్వదేశంలో ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో బుమ్రాను ఆ లోగా పూర్తి ఫిట్‌నెస్‌తో సిద్ధంగా ఉంచేందుకు బోర్డు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. పలుమార్లు గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చినా.. మళ్లీ గాయం తిరగబెట్టడంతో బుమ్రా ఎన్‌సీఏకు వెళ్లిపోయాడు. ఇటీవల ఎన్‌సీఏలో బుమ్రాకు మ్యాచ్ సిములేషన్స్ నిర్వహించగా అతడు తీవ్రంగా అలసిపోయినట్టు తెలిసింది. దీంతో బుమ్రా గాయానికి శస్త్రచికిత్స సరైన మార్గమని వైద్య బృందం సూచించింది. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ తరఫున జస్‌ప్రీత్ బుమ్రా, జోఫ్రా ఆర్చర్ జోడీ పేస్ దాడిని చూసేందుకు ఎదురుచూసిన అభిమానులకు నిరాశ తప్పలేదు.

డెఫ్ క్రికెట్ జాతీయ టోర్నీ షురూ



హైదరాబాద్ : ఇండియన్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ (ఐడీసీఏ) నాలుగో వన్డే నేషనల్ జోనల్ క్రికెట్ చాంపియన్‌షిప్ హైదరాబాద్ మంగళవారం మొదలైంది. ఫిర్జాదిగూడలోని బాబురావు సాగర్ క్రికెట్ గ్రౌండ్‌లో మార్చి 3 వరకు పోటీలు నిర్వహిస్తున్నారు. డెఫ్ క్రికెట్ జాతీయ జోన్ టోర్నీలో ఐదు జోన్ల జట్లు పోటీపడుతున్నాయి. నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్ ఇండియా జట్లు టైటిల్ కోసం పోటీపడుతున్నాయి. తెలంగాణ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తోంది.

లక్ష్యం 3-0

- మరో విజయంపై భారత్ గురి
- ఆస్ట్రేలియాతో మూడో టెస్టు నేటి నుంచి

ఉదయం 9.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై ఆస్ట్రేలియాలు ఆశలు ఆవిరయ్యాయి. చివరి రెండు టెస్టుల్లో నెగ్గినా.. కంగారూలకు టెస్టు సిరీస్ ట్రోఫీ దక్కదు. కానీ, చివరి రెండు టెస్టుల్లో ఓడితే ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో చోటు గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇదే సమయంలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. కానీ చివరి రెండు టెస్టుల్లో ఫలితం ప్రతికూలంగా వస్తే.. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో చోటు కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా చివరి రెండు టెస్టుల్లోనూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతుండగా.. ఆస్ట్రేలియా సైతం అదే తరహాలో సమరానికి సై అంటుంది. భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టు ఇండోర్‌లో నేటి నుంచి ఆరంభం.



నవతెలంగాణ-ఇండోర్

భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టుకు సిద్ధమయ్యాయి. తొలి రెండు టెస్టులను మూడు రోజుల్లోనే ముగించిన టీమ్ ఇండియా 2-0తో సిరీస్‌పై తిరుగులేని పట్టు సాధించింది. స్పిన్ మంత్రతో కంగారూలకు చెక్ పెడుతున్న రోహిత్‌సేన.. నేడు ఇండోర్‌లో సైతం టర్నింగ్ పిచ్‌తోనే సిరీస్‌లో 3-0 ఆధిక్యంపై కన్నేసింది. మరోవైపు నాగ్‌పూర్, న్యూఢిల్లీలో తేలిపోయిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్, ఓపెనర్ డెవిడ్ వార్నర్, పేసర్ జోశ్ హాజెల్‌వుడ్ సేవలు కోల్పోయింది. మాజీ సారథి స్టీవ్ స్మిత్ సారథ్య పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో ఇండోర్‌లో ఆస్ట్రేలియా పుంజుకునేందుకు ప్రయత్నిస్తుందా? భారత్ ముచ్చటగా మూడో టెస్టును మూడు రోజుల్లోనే ముగిస్తుందా? ఆసక్తికరం.

శుభ్‌మన్‌కు చోటిస్తారా?

టీమ్ ఇండియా ఓపెనర్, మాజీ వైస్ కెప్టెన్ కెఎల్ రాహుల్‌పై వేటు పడే అవకాశం కనిపిస్తోంది. చివరి రెండు టెస్టులకు జట్టులో నిలిచినా.. తుది జట్టులో మాత్రం అవకాశం దక్కకపోవచ్చు. రెండు టెస్టుల్లో 38 పరుగులే చేసిన కెఎల్ రాహుల్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఇండోర్ టెస్టులో రాహుల్‌ను తప్పించి.. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వవచ్చు. ప్రాక్టీస్ సెషన్లో శుభ్‌మన్ గిల్ ఎక్కువ సేపు నెట్స్‌లో ఉండగా.. మంగళవారం చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా గిల్‌కు బంతులు విసిరాడు. దీంతో శుభ్‌మన్‌కు తుది జట్టులో చోటు ఖాయమనే భావన ఉంది. కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటున్నాడు. నం.3 చతేశ్వర్ పుజార, నం.4 విరాట్ కోహ్లి అంచనాలను అందుకోవాల్సి ఉంది. కోట్ల టెస్టులో విరాట్ కోహ్లి భారీ ఇన్నింగ్స్ దిశగా సాగుతున్నట్టే కనిపించాడు. ఇండోర్‌లోనైనా విరాట్ కోహ్లి మెప్పిస్తాడేమో చూడాలి. స్పిన్‌ను అద్భుతంగా ఆడే శ్రేయస్ అయ్యర్ రెండో టెస్టులో నిరాశపరిచాడు. క్రీజులో సౌకర్యవంతంగా కనిపించినా.. రెండు సార్లు వికెట్ చేజార్చుకున్నాడు. ఇండోర్‌లో అయ్యర్ మంచి ఇన్నింగ్స్ ఆడేందుకు ఎదురు చూస్తున్నాడు. ఇక సిరీస్‌లో భారత్‌ను అటు బంతితో, ఇటు బ్యాట్‌తో ఆదుకున్నది స్పిన్ ఆల్‌రౌండర్లే. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌లు, మాయాజాలంతో చెలరేగుతున్నారు. ఆస్ట్రేలియాకు మరోసారి ఈ ఇద్దరితో పాటు రవిచంద్రన్ అశ్విన్ సవాల్‌గా మారనున్నాడు. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి పేసర్లుగా జట్టులో కొనసాగనున్నారు.



ఆసీస్ పుంజుకునేనా?

ఇప్పటికే సిరీస్‌పై ఆశలు ఆవిరి చేసుకున్న కంగారూలు... ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్ బెర్త్ అయినా నేరుగా దక్కించుకోవాలని భావిస్తోంది. భారత్‌తో చివరి రెండు టెస్టుల్లో ఓడి, న్యూజిలాండ్‌పై శ్రీలంక 2-0తో నెగ్గితే ఆస్ట్రేలియా కథ ముగిసినట్టే. అందుకే, ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు చివరి రెండు టెస్టుల్లో ఒకటైనా నెగ్గేందుకు ఆసీస్ ఉవ్విళ్లూరుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, పేసర్ హాజెల్‌వుడ్, ఓపెనర్ డెవిడ్ వార్నర్ సేవలు దూరమయ్యాయి. 100 శాతం ఫిట్‌గా లేని మిచెల్ స్టార్క్ నేడు ఆసీస్ పేస్ దాడికి నాయకత్వం వహించనున్నాడు. అతడికి కామెరూన్ గ్రీన్, స్కాట్ బొలాండ్‌లు సహకరించే అవకాశం కనిపిస్తోంది. తుది జట్టు ఎంపికలోనూ ఆసీస్ కొన్ని తప్పిదాలు చేసింది. ఫామ్‌లో ఉన్న ట్రావిశ్ హెడ్‌ను తొలి టెస్టులో పక్కనపెట్టింది. టాప్ ఆర్డర్‌లో ట్రావిశ్ హెడ్, ఉస్మాన్ ఖవాజకు తోడు స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్, పీటర్ హ్యాండ్స్‌కాంబ్‌లు నేడు బ్యాట్‌తో ఆసీస్‌కు కీలకం కానున్నారు. ఈ ఐదుగురు బ్యాటర్లలో ఏ ముగ్గురు మెరిసినా..ఆసీస్ మెరుగైన స్కోరు సాధించేందుకు ఆస్కారం ఉంటుంది. కామెరూన్ గ్రీన్ సైతం తుది జట్టులోకి రానుండటంతో చివర్లో వేగంగా పరుగులు పిండుకునేందుకు అవకాశం ఏర్పడింది. స్పిన్నర్లు నాథన్ లయాన్, టాడ్ మర్ఫీలు తొలి రెండు టెస్టుల్లో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలిగారు. దీంతో స్మిత్ మరోసారి ఈ జోడీపైనే విశ్వాసం నిలుపనున్నాడు.

ఉపఖండ పిచ్‌లపై బౌలర్లను ఎదుర్కొనేందుకు ఫుట్‌వర్క్ ప్రధానం. జామ్తా పిచ్‌పై ఆస్ట్రేలియా బ్యాటర్లు ఎక్కువగా బ్యాక్‌ఫుట్‌తో ఆడేందుకు ప్రయత్నించారు. ఫలితంగా ఫ్రంట్‌ఫుట్ వద్ద ఎల్బీడబ్ల్యూగా నిష్క్రమించారు. స్పిన్‌ను దీటుగా ఎదుర్కొనేందుకు స్వీప్ షాట్ ఆడటం ఉత్తమం. అందుకు కోట్ల పిచ్‌పై ఆస్ట్రేలియా బ్యాటర్లు స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లను విరివిగా వాడారు. ఫలితంగా ఏకంగా 9 మంది ఆటగాళ్లు స్వీప్, రివర్స్ స్వీప్ షాట్ ఆడుతూ వికెట్ చేజార్చుకున్నారు.



స్వీప్ షాట్, బ్యాక్‌ఫుట్ టెక్నిక్ పొరపాట్లను సరిదిద్దుకుని నేడు ఆస్ట్రేలియా పుంజుకునేందుకు సిద్ధమవుతుంది.

పిచ్, పరిస్థితులు

ఇండోర్‌లో జరిగిన రెండు టెస్టుల్లో (న్యూజిలాండ్ 2016, బంగ్లాదేశ్ 2019) తొలి రెండు రోజుల్లో సీమర్లకు పిచ్ నుంచి సహకారం లభించింది. బుధవారం ఉదయం పిచ్ నుంచి అటువంటి అనుకూలత ఆశించే పరిస్థితులు కనిపించటం లేదు. ర్యాంక్ టర్నర్ కాకపోయినా.. తొలి రోజు నుంచి టర్న్‌కు అనుకూలించే పిచ్‌నే ఇక్కడ సిద్ధం చేశారు. పిచ్ మధ్యలో పచ్చిక ఉండగా.. వికెట్‌కు ఇరు వైపులా పచ్చిక పూర్తిగా తొలగించారు. టెస్టు మ్యాచ్‌కు పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు ఉండనుండగా.. ఉదయం, సాయంత్రం సెషన్లు ఆహ్లాదకరంగా ఉండనున్నాయి.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, చతేశ్వర్ పుజార, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా : ట్రావిశ్ హెడ్, ఉస్మాన్ ఖవాజ, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), పీటర్ హ్యాండ్స్‌కాంబ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, టాడ్ మర్ఫీ, నాథన్ లయాన్, మాథ్యూ కునేమాన్/స్కాట్ బొలాండ్/లాన్స్ మోరీస్.



అహ్మదాబాద్‌లో పచ్చిక పిచ్?

- డబ్ల్యూటీసీ ఫైనల్స్ రిహార్సల్‌కు చాన్స్

ఇండోర్ : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు రిహార్సల్ చేసేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా చివరి రెండు టెస్టుల్లో ఓ టెస్టులో విజయం సాధించినా.. డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్ చోటు ఖాయం చేసుకుంటుంది. ఒకవేళ ఇండోర్ టెస్టులో భారత్ విజయం సాధిస్తే.. ఫలితం ప్రభావం చూపని అహ్మదాబాద్ టెస్టులో పచ్చిక పిచ్‌ను సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ సైతం అందుకు సానుకూల సంకేతాలు ఇచ్చాడు. గతంలో దక్షిణాఫ్రికా పర్యటనకు ముందు స్వదేశంలో శ్రీలంకతో టెస్టులో ఈడెన్ గార్డెన్స్‌లో పచ్చిక పిచ్‌ను సిద్ధం చేయగా.. పేసర్లు రెచ్చిపోయారు.

'అహ్మదాబాద్‌లో పచ్చిక పిచ్ అవకాశం ఉంది. దీని గురించి జట్టులో చర్చ జరిగింది. జట్టు పచ్చిక పిచ్‌పై ఫైనల్స్‌కు సిద్ధం కావాలని కోరుకుంటున్నాం. పచ్చిక పిచ్‌పై శార్దుల్ ఠాకూర్ కీలకం. అతడు ఇప్పుడు ఏ మేరకు సిద్ధంగా ఉన్నాడనేది తెలియదు. కానీ ఇండోర్‌లో అనుకున్న ఫలితం వస్తే.. కచ్చితంగా అహ్మదాబాద్‌లో అటువంటి ప్రయోగానికి వెనుకాడం. ప్రస్తుతానికి భారత జట్టు ఫోకస్ పూర్తి ఇండోర్ టెస్టుపైనే ఉంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంకా చాలా సమయం ఉంది. దాని గురించి ఆలోచన ఇప్పుడే లేదు' అని రోహిత్ శర్మ అన్నాడు.

కివీస్ ఖతర్నాక్ గెలుపు

- 1 పరుగు తేడాతో ఇంగ్లాండ్‌పై పైచేయి



వెల్లింగ్టన్ : కివీలు ఖతర్నాక్ విజయం సాధించారు. 226 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో ఫాలోఆన్ ఆడిన న్యూజిలాండ్.. 258 పరుగులను కాపాడుకుంది. ఛేదనలో ఇంగ్లాండ్ 256 పరుగులే చేయటంతో న్యూజిలాండ్ 1 పరుగు తేడాతో మెరుపు విజయం నమోదు చేసింది. నీల్ వాగ్నర్ (4/62) నాలుగు వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్ ఆశలు ఆవిరి చేశాడు. క్రాలీ (24), డకెట్ (33), స్టోక్స్ (33), ఫోక్స్ (35)లు జో రూట్ (95, 113 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) సహకరించటంతో ఇంగ్లాండ్ గెలుపు దిశగా సాగింది. కానీ వాగ్నర్ కీలక వికెట్లతో ఆతిథ్య జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. రెండో టెస్టులో విజయంతో టెస్టు సిరీస్ ట్రోఫీని 1-1తో ఇరు జట్లు పంచుకున్నాయి. ఇంగ్లాండ్ 435/8, 256 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ 209, 483 పరుగులు చేసింది.

నవచిత్రం

పవర్‌స్టార్ మెచ్చిన విరూపాక్ష టీజర్

సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై ఈ సినిమా రూపొందుతోంది. కార్తీక్ దండు దర్శకుడిగా బాపినీడు.బి సమర్పణలో నిర్మాత బీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

సంయుక్తా మీనన్ హీరోయిన్. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 21న పాన్ ఇండియా మూవీగా రిలీజ్‌కి సన్నద్ధమవుతుంది. డైరెక్టర్ సుకుమార్ ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను నేడు (మార్చి 1)న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా ఈ టీజర్‌ను వీక్షించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా, ఎంగేజింగ్‌గా ఉందని ఎంటైర్‌యూనిట్‌ను ఆయన అప్రిషియేట్ చేస్తూ, సినిమా చాలా పెద్ద విజయం సాధించాలన్నారు.

ఈ సందర్భంగా నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ, 'మా బ్యానర్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'అత్తారింటికి దారేది' హీరో మన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మా 'విరూపాక్ష' ట్రైలర్‌ను చూశారు. ఆయనకెంతో నచ్చింది. విజువల్స్ బీజీఎం అన్నీ బావున్నాయని తేజ్‌తో సహా టీమ్ మొత్తాన్ని అప్రిషియేట్ చేశారు. ఈ టీజర్‌ని మొట్టమొదటగా ఆయనకి చూపించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలు మాకెంతో ఎనర్జీని ఇచ్చాయి. ఇప్పటి వరకు తేజ్ చేసిన సినిమాలకు పూర్తి భిన్నమైన మూవీ ఇది. సరికొత్తగా ఉంటుంది. ఏప్రిల్ 21న పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. ఈ చిత్రానికి సమర్పణ: బాపినీడు, నిర్మాత: బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, దర్శకత్వం: కార్తీక్ దండు, సినిమాటోగ్రాఫర్ : శ్యామ్‌దత్ సైనుద్దీన్, మ్యూజిక్ డైరెక్టర్: బి.అజనీష్ లోక్‌నాథ్, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సతీష్ బి.కె.ఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అశోక్ బండ్రెడ్డి.



బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సాయిధరమ్ తేజ్, పవన్‌కళ్యాణ్



శివ కందుకూరి, రాశి సింగ్

ప్రేక్షకులు ఊహించలేని సన్నివేశాలు

శివ కందుకూరి, రాశి సింగ్ హీరో, హీరోయిన్లుగా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'భూతద్దం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాను స్నేహల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి 'డప్పుకొట్టి చెప్పుకొనా' అనే సాంగ్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. అందరికి అర్థమయ్యే పదాలతో భాస్కర భట్ల రచించిన ఈ పాటను, అనురాగ్ కులకర్ణి అంతే అద్భుతంగా ఆలపించారు. 'అందాల ఓ వెన్నెల నువ్వు నా కళ్ళ ముందుండగా ఏనాడూ ఏ చీకటి ఇక రాదంట నా వైపుగా డప్పుకొట్టి చెప్పుకొనా ఊరంతా నేను డప్పుకొట్టి చెప్పుకొనా'.. అంటూ సాగే ఈ పాట విడుదలైన మరుక్షణం నుంచే అందర్నీ విశేషంగా అలరిస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ, 'మేం ఊహించినట్టే 'డప్పుకొట్టి' పాటకు మంచి స్పందన లభిస్తోంది. అలాగే ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకి ఎడ్జ్ ఆఫ్ ద సీట్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో ఏ సన్నివేశాన్ని ప్రేక్షకులు ముందుగా ఊహించడం చాలా కష్టం. ఈనెల 31న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం' అని తెలిపారు.

100% నవ్వించే సినిమా

దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు'. కె.అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై కోనేరు కల్పన నిర్మిస్తున్న ఈ చిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఈనెల 3న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. ఇదే వేదికపై నిర్మాత సి.కల్యాణ్ తనయుడు పుట్టినరోజు సందర్భంగా కేట్ కట్ చేశారు.

ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,'ట్రైలర్ చూసి ఇక్కడున్న వారు కొట్టిన చప్పట్లతో సినిమా విజయంపై మరింత విశ్వాసం పెరిగింది. ఈ చిత్రంలో విశేషాలు ఉన్నాయి. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తటానికే ప్రతి క్యారెక్టర్‌ని రాసుకున్నాను. తెరమీద పాత్రలు మిమ్మల్ని నవ్విస్తుంటే.. మీరు నవ్వుతూ ఉంటే చూడాలని నేను ఈనెల 3వ తేదీ కోసం ఎదురు చూస్తున్నాను' అని తెలిపారు.

'ఇప్పుడు రిలీజైన ట్రైలర్‌లో ఫ్యామిలీ బంధాలను తెలుపుతూనే, వినోదాన్ని మిక్స్ చేసిన విధానం చాలా ఆకట్టుకుంది' అని నిర్మాత సి.కల్యాణ్ చెప్పారు.

సమర్పకుడు, నిర్మాత కె.అచ్చిరెడ్డి మాట్లాడుతూ,'తన చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకుల్లో కృష్ణారెడ్డి సంపాదించిన గుడ్‌విల్‌ను మరింత పెంచే సినిమా ఇది' అని అన్నారు. 'ఈ సినిమాలో నటించడం నా అదృష్టంగా భావిస్తాను. ఎన్నో ఒత్తిడులతో థియేటర్‌కి ప్రేక్షకులను మా సినిమా కచ్చితంగా రిలీఫ్ ఇస్తుంది అని కచ్చితంగా చెప్పగలను' అని హీరో సోహైల్ అన్నారు.



సోహెల్, మృణాళిని

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మాట ఇచ్చా.. ట్యాబ్‌లు పంపిణీ చేశాం
- విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలి: ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని, ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో కేజీ టూ పీజీ క్యాంపస్‌ను ప్రారంభించామన్నారు. రాబోయే రోజుల్లో 26వేల ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్ది ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తామని చెప్పారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 2వేల మంది ఇంటర్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పరీక్షలు దగ్గర పడుతున్నందున రాబోయే మూడు నెలలు బాగా చదువుకొని ఐఐటీ, నీట్ ఎంట్రెన్స్‌ల్లో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గానికి కూడా 3వేల ట్యాబ్‌లు అందిస్తామన్నారు. రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి ర్యాంకులు సాధిస్తే తమకు సంతోషం కలుగుతుందన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని ఆకాష్ బై జూస్ సాఫ్ట్‌వేర్ ట్యాబ్‌లు అందజేస్తున్నామన్నారు. ఈ ట్యాబ్‌ల ద్వారా పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్‌ను కూడా అందజేస్తున్నట్టు తెలిపారు. రూ.10వేల విలువగల ట్యాబ్, రూ.76వేల విలువగల మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాల భవనం రూ.7కోట్లతో అద్భుతంగా నిర్మాణం అవుతోందని, 2, 3నెలలో ప్రారంభిస్తామన్నారు. జూనియర్ కాళశాల గ్రౌండ్ అనుకున్నట్టు లేదని, ఈ గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా తీర్చిద్దిదుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, డీఐజీ రమేష్ నాయుడు, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.





కేరళకు రండి...

పర్యాటకులకు ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రకృతి అందాల సుందర ప్రాంతం కేరళలో ఆతిథ్యం స్వీకరించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తమ రాష్ట్రానికి రావాలని ఆ రాష్ట్ర పర్యాటక శాఖ విజ్ఞప్తి చేసింది. కేరళలోని అకుపచ్చని అందాలు, సెలయేర్లు, సుందర సుమనోహర ప్రకృతి దృశ్యాలు, అద్భుతమైన వసతి, బోటింగ్, హిల్ స్టేషన్లు సహా భూతల స్వర్గం ఇక్కడ నెలవైఉందని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ షూటింగ్స్ పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయనీ, యువతీ యువకులు తమ జ్ఞాపకాలను తమ రాష్రంతో పంచుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆహ్వానిస్తున్నారు. సముద్రం, ఆకాశాన్నంటే కొబ్బరి చెట్లు, ప్రశాంతమైన బ్యాక్ వాటర్ అలలు, సహజమైన స్వచ్ఛమైన గాలి, విశాలమైన తేయాకు తోటలు, ఆధ్యాత్మిక శోభకూ నెలవైన కేరళలో పర్యాటకరంగ అభివృద్ధిని తాము కాంక్షిస్తున్నామని తెలిపారు. మంగళవారంనాడిక్కడి ఓ హెూటల్‌లో కేరళ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బిజినెస్ టు బిజినెస్ (బీ టూ బీ) కార్యక్రమం జరిగింది. ఆ రాష్ట్ర సమాచారశాఖ విభాగాధిపతి సజేష్ కేరళ విశిష్టత, విహార స్థలాలు, ఆధ్యాత్మిక, ఆరోగ్య కేంద్రాల గురించి వివరించారు. ప్రకృతి ప్రేమికులకు తమ రాష్ట్రం సాదరంగా ఆహ్వానిస్తుందని అన్నారు. అనేక రికార్డులు కేరళ సొంతమనీ, అక్కడి గ్రామీణ సౌందర్యం, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను తాము ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోవిడ్ తర్వాత కేరళకు పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పర్యాటకులు కోరుకున్నట్టు వసతి, రవాణా, భోజనం సహా అన్ని సౌకర్యాలతో రకరకాల పర్యాటక ప్యాకేజీలను అందిస్తున్నామన్నారు. ఏటా దేశవ్యాప్తంగా ఈ తరహా బీ టూ బీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, త్వరలో బెంగుళూరులో కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. కేరళ రాష్ట్రం గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రంగా, నూతన జంటల హనీమూన్‌ను అనువైన ప్రాంతంగా ఉంటుందని చెప్పారు. అంతకుముందు ప్రదర్శించిన కేరళ సంప్రదాయ నృత్యాలు, యుద్ధ కళలు ఆహూతులను ఆకర్షించాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.